
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
శనివారం, 19 ఆగస్టు 2017 | 16



నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

- మరిన్ని చిత్రాలు 16లో



దుబాయి పోలీసుల చెరలో చిత్తూరు మహిళ

ఏజంట్ల వంచనకు బలి




దుబాయి ఆస్పత్రిలో మంచి ఉద్యోగం, ఐదంకెల జీతం, చక్కని వసతి అంటూ ఏజంట్లు చిత్తూరు ప్రాంతానికి చెందిన ఆ అమాయకురాలికి ఆశ చూపి లక్ష రూపాయలు వసూలు చేసి నెల రోజులు మాత్రం చెల్లుబాటయ్యే టూరిస్టు వీసాపై ఆమెను ఎడారి దేశానికి సాగనంపారు. దుబాయిలోని మరో ఏజంటు ఆమెకు ఉద్యోగం ఇప్పించకుండా నెల రోజులు అట్టే పెట్టుకుని ఆఖరికి ఓ స్కూలులో ఉద్యోగం ఇప్పించాడు. ఓ రోజు రోడ్డు దాటుతున్న ఆమెను పోలీసులు పట్టుకుని వీసా, ఐడి అడిగారు. ఆమె తెల్ల ముఖం వేసేసరికి విచారణ జరిపి ఆమెది టూరిస్టు వీసా అని తేల్చి కాల పరిమితికి మించి అక్కడ ఉన్నందుకు అరెస్టు చేశారు. ఏజంట్ల మోసానికి బలైన ఆ మహిళను తిరిగి చిత్తూరు చేర్చేందుకు దుబాయి ఏపీఎన్ఆర్టీ కో-ఆర్డినేటర్ తదితరులు చర్యలు ప్రారంభించారు.

- వివరాలు 6లో..

తిరుపతి- రేణిగుంట రోడ్డుకు ఎల్ఈడీ వెలుగులు

తిరుపతి-రేణిగుంట మార్గం ఎల్ఈడీ లైట్లతో జాజ్వలమానంగా వెలిగిపోతోంది. శుక్రవారం రాత్రి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ మార్గంలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ప్రారంభోత్సవం చేసి వెలుగులకు తెరతీశారు. తిరుపతి నగర పాలక సంస్థ రూ.1.26 కోట్ల వ్యయంతో 88 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి వాటికి ఎల్ఈడీ దీపాలను ఏర్పాటు చేసింది. అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గం దేదీప్యమానం కావడంతో రాత్రి వేళ జనం సురక్షితంగా ప్రయాణించడానికి వీలవుతుంది. అనంతరం ముఖ్యమంత్రి పద్మావతి అతిథిగృహంలో జాతీయ రహదారుల విస్తరణపై అధికారులతో సమీక్షించారు.



వివరాలు 15లో..



4 పాఠశాలలకు జాతీయ అవార్డులు

- వచ్చేనెల 1న ఢిల్లీలో ప్రధాని చేతుల మీదుగా పంపిణీ

14

మహిళలకు ఆర్థిక ఆసరా

- లక్ష్యాన్ని మించి డ్వాక్రా రుణాల పంపిణీ


6

వీఆర్ (వేకన్సీ రిజర్వ్) అనే మాట ఇప్పటిదాకా పోలీసు శాఖలో విన్నాం. ఇప్పుడది విద్యాశాఖలోనూ చోటు చేసుకుంది. రేషనలైజేషన్‌లో తమ పోస్టులు రద్దు కావడంతో ప్రత్యామ్నాయం దొరక్క గాలిలో ఉండాల్సిన పరిస్థితి ఐదుగురు భాషాపండితులకు ఉత్పన్నమయింది. గురువారం చిత్తూరులో 437 మంది భాషా పండితులకు కౌన్సెలింగ్ జరిగింది. 432 మందికి బదిలీ కౌన్సెలింగ్ జరిగాక ఖాళీలు లేకపోవడంతో ఐదుగురిని పెండింగులో ఉంచారు. వీరు డీఈవో పూల్‌లో ఉండాలని నిర్ణయించి కౌన్సెలింగ్ ముగించారు. ఇప్పుడున్న భాషా పండితులు ఎవరైనా రిటైర్ అయితేనో లేక మరణిస్తేనో తప్ప వీరికి పోస్టింగులు లభించే అవకాశం లేదు. హతవిధీ !

పంతుళ్లకూ వీఆర్

పోస్టులు లేక గాలిలో ఐదుగురు భాషాపండితులు

వివరాలు 2లో..



ఇదేం నిర్వాకం

వీఆర్‌కు ఐదుగురు భాషా పండితులు ● పోస్టులు ఖాళీ అయ్యేదాకా పాట్లు

ప్రస్తుతం వర్క్ అడ్జెస్ట్‌మెంట్ కింద విధులు ● 21 నుంచి ఆన్‌లైన్‌లో బదిలీ ఉత్తర్వులు

చిత్తూరు సిటీ: వేకెన్సీ రిజర్వు(వీఆర్) అన్న పదం పోలీసు శాఖకే పరిమితం అని అనుకుంటున్నాం. అయితే అధికారుల నిర్వాకంతో విద్యాశాఖలోనూ ఈ పదం విన్పించనుంది. ఇందుకు ఖాళీలు లేకపోవడంతో ఐదుగురు భాషా పండితులు వీఆర్(డీఈవో పూల్) బాటన పట్టడమే నిదర్శనం. రేషనలైజేషన్‌తో రద్దయిన పోస్టుల కారణంగా ప్రత్యామ్నాయం లేకపోవడంతో వచ్చిన సమస్య ఇది. ఈనెల 17న రాత్రి చిత్తూరు పీసీఆర్ హైస్కూల్‌లో 437 మంది భాషా పండితులకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. అయితే ఈ ప్రకియ శుక్రవారం ఉదయం వరకు కొనసాగింది. సీరియల్ నెం.432 పూర్తవగానే, ఖాళీలు లేవన్న సమాధానం విద్యాశాఖ అధికారుల నుంచి విన్పించింది. దీంతో చివరి ఐదుగురి పరిస్థితి అయోమయంగా మారడంతో, వీరందరూ డీఈవో పూల్‌లో ఉండాలని ఆదేశాలొచ్చాయి. వీరిలో బైరెడ్డిపల్లె మండలం దాసార్లపల్లె ఎంపీయూపీ పాఠశాల భాషా పండితులు టి.మోహన, కుప్పం మండలం అడవిబూదుగూరు జడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేసే మునీశ్వరి, కుప్పం మండలం కంగుంది జడ్పీహెచ్‌ఎస్‌లో పనిచేసే మాణిక్యం, పుంగనూరు మండలం మాగాండ్లపల్లె ఎంపీయూపీ స్కూల్‌లో పనిచేసే వంశీప్రియ, గుడుపల్లె మండలం శెట్టిపల్లె జడ్పీహెచ్‌ఎస్ భాషా పండితుడు సేనావతి ఉన్నారు. ఐదుగురు రెగ్యులర్ పోస్టింగ్ కోసం ఎదురుచూస్తుండగా, అప్పటి వరకు వర్క్ అడ్జెస్ట్‌మెంట్ కింద జిల్లాలో ఎక్కడ ఖాళీపడితే అక్కడ పనిచేయాల్సి ఉంది. ఖాళీగా ఉన్న ఆయా ఎస్జీటీల స్థానంలో జీతాన్ని డ్రా చేయాల్సి ఉంటుంది. అయితే రెగ్యులర్ పోస్టింగ్ రావాలంటే ఎవరైనా భాషా పండితులు రిటైర్మెంట్ కావాలి లేదా మరణించడం తదితర కారణాలతో ఖాళీ అవ్వాల్సిందే.

తప్పుల తడకగా బదిలీల కౌన్సెలింగ్

జిల్లాలో చేపట్టిన టీచర్ల బదిలీల కౌన్సెలింగ్ తప్పుల తడకగా జరిగింది. సాధారణంగా రేషనలైజేషన్‌తో రద్దయ్యే పోస్టులు ఖాళీ చూపెట్టకుండా విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ టెక్నికల్ టీం ఎప్పటికప్పుడు బ్లాక్ చేయాల్సి ఉంది. అయితే ఆ మేరకు వేకెన్సీ చూపక పోవడంతో ఆయా స్థానాలను పలువురు టీచర్లు కోరుకున్నారు. ఉదాహరణకు పూతలపట్టు మండలం ఆకనంబట్టు జడ్పీహెచ్‌ఎస్‌లో సోషల్‌స్టడీస్ స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రూపశేఖర్‌రెడ్డి ఆరునెలల్లో రిటైర్ కానున్నారు. సాధారణంగా రెండేళ్ళకులోపు పదవీ విరమణ చెందే టీచర్లను బదిలీలకు దూరంగా ఉంచుతారు. రేషనలైజేషన్‌లో ఈ పోస్టు రద్దని చెప్పడంతో ఆయన ఇదే మండలం పోలవరం హైస్కూలుకు బదిలీపై వెళ్లారు. దాన్ని బ్లాక్ చేయక పోవడంతో, పలమనేరుకు చెందిన యుగంధర్‌రెడ్డికి ఆ పోస్టు అరైజింగ్ వేకెన్సీగా చూపెట్టడంతో ఆయన కోరుకున్నారు. చిత్తూరు రూరల్ మండలం సిద్ధంపల్లె జడ్పీహెచ్‌ఎస్‌లో ఓ ఇంగ్లీషు పోస్టు రద్దయింది. దీంతో అక్కడున్న జయప్రకాష్ రెడ్డి బూరగమందకు బదిలీ చేశారు. దీనిని ఖాళీ చూపడంతో బైరెడ్డిపల్లె మండలం తీర్థం జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన యుగంధరాచారి ఈ స్థానం ఎంపిక చేసుకున్నారు. ఇలా టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ అస్తవ్యస్తంగా జరగడంపై విమర్శలు వస్తున్నాయి.

21 నుంచి ఆన్‌లైన్‌లో బదిలీ ఉత్తర్వులు

ఈనెల 1వతేదీ నుంచి నిర్వహించిన టీచర్ల బదిలీ కౌన్సెలింగ్‌కు సంబంధించిన ఉత్తర్వులను ఈనెల 21 నుంచి ఆన్‌లైన్‌లో ఉంచనున్నారు. బదిలీ అయిన టీచర్లు ఈ ఉత్తర్వుల కోసం విద్యాశాఖ కార్యాలయానికి రాకుండా దగ్గర్లోని మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాల నుంచి తీసుకునే వెసలుబాటును కల్పిస్తున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ప్రకటించిన తేదీల్లోగా కొత్త పాఠశాలల్లో జాయిన్ కావాల్సి ఉంది. ఈనెల 21వతేదీ నుంచి నాలుగైదు రోజులపాటు అన్ని పాఠశాలల టీచర్లకు టెలీకాన్ఫరెన్స్, 25 నుంచి మూడురోజుల పాటు వినాయక చవితి వేడుకలు, శని, ఆదివారం సెలవులు రానున్నాయి. దీంతో సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి కొత్త పాఠశాలల్లో టీచర్లు జాయిన్ అయ్యేలా అధికారులు నిర్ణయం తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి.

నల్లధన నిర్మూలన కోసమే నగదు రహిత లావాదేవీలు

పుత్తూరు: దేశంలో నల్లధనం నిర్మూలించడం కోసమే కేంద్ర ప్రభుత్వం నగదు రహిత లావాదేవీ ప్రవేశపెట్టిందని ఎస్వీయూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ దేవరాజులు చెప్పారు శుక్రవారం పుత్తూరు డిగ్రీ కళాశాలలో ఐసీఎస్ఎస్ఆర్, కామర్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 'ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఆఫ్ డిజిటల్ పేమెంట్ సిస్టం ఇన్ ఇండియా' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నల్లధనం పెరిగిపోయి అవినీతి రాజ్యమేలుతోందన్నారు. ఎన్నికల్లో గెలుపోటములను డబ్బు ప్రభావితం చేస్తోందన్నారు. స్వచ్ఛపాలన కోసమే కేంద్రప్రభుత్వం రూ.500, 100 నోట్లను రద్దు చేసిందన్నారు. ఇదే సమయంలో నగదు రహిత లావాదేవీలకు ప్రజలు అలవాటు పడాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ విజయకుమార్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపుల విధానాన్ని మరింత ప్రోత్సహించాలని, అన్ని రంగాలకు విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ మాధవకుమార్ మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపు విధానంలో లోటు పాట్లను సవరించడంతో పాటు సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని కోరారు. ఏపీ ప్రస్తుతం అవరోధాలను అధిగమించి రాబోయే ఐదేళ్ళలో డిజిటల్ చెల్లింపుల్లో అగ్రగామిగా అవతరించబోతోందన్నారు. ప్రభుత్వాలు మారినా నగదు రహిత విధానాల్ని మార్చడానికి సాధ్యపడదన్నారు. అనంతరం దేశంలోని వివిధ రాష్ట్రాల వర్సిటీలు, కళాశాలల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు పత్రసమర్పణ చేశారు. డిగ్రీ కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ శ్రీరాములు, కామర్స్ విభాగాధిపతి రాజశేఖర్, అధ్యాపకులు అరుణ్‌కుమార్, వేణుగోపాల్, భాస్కర్, సురేష్, సుబ్రహ్మణ్యంనాయుడు, రవివర్మ సదస్సు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



మాట్లాడుతున్న ఎస్వీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ దేవరాజులు

నోట్ల రద్దుతో ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారింది: చింతామోహన్

గంగాధరనెల్లూరు: ప్రధాని నరేంద్రమోదీ తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయంతో ప్రజల ఆర్థిక పరిస్థితి దిగజారిందని మాజీ ఎంపీ చింతామోహన్ విమర్శించారు. ఎన్నికల హామీలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయంటూ శుక్రవారం స్థానిక ఎంపీడీవో ఆవరణలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ.. నాలుగో తరగతి చదివిన ప్రధాని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికీ నవ్వుతెప్పించేలా ఉన్నాయని ఎద్దేవా చేశారు. జీఎస్టీ అమలుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందనీ, ఈ విషయమై బీజేపీకి తగిన శాస్తి తప్పదని ధ్వజమెత్తారు. కోడిగుడ్డు కొనాలన్నా, వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేయాలన్నా జీఎస్టీ భారంతో ప్రజల నడ్డి విరుగుతోందని వాపోయారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని అపోలో సంస్థకు సీఎం చంద్రబాబు లీజుకిచ్చి డబ్బులు దోచుకున్నారని ఆరోపించారు. వైజాగ్‌లో తుఫాను వచ్చిందన్న సాకుతో ఓ మంత్రి కోసం రెవిన్యూ రికార్డులు తారుమారు చేశారని పేర్కొన్నారు. జిల్లాలోని శ్రీరంగరాజుపురం, రామచంద్రాపురం, పాలసముద్రం మండలాల్లో రెవిన్యూ రికార్డులు తారుమారుతో టీడీపీ నేతల చేతుల్లో రూ.600 కోట్ల విలువైన భూములున్నాయని చెప్పారు. వీటిపై సిట్ విచారణ జరిపి, దోషులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ డిమాండ్ చేశారు. కాగా, నిరసన కార్యక్రమానికి పట్టుమని పది మంది కూడా లేకపోవడం విశేషం. స్థానిక దళితవాడ యువకులు 15 మంది వినాయక చవితి చందా వాసూలుకు రాగా వారిని కూర్చోబెట్టారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ నరసింహులు, నాయకులు చంద్రబాబు, ప్రభాకర్, నాగరాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.


ధర్నాలో మాట్లాడుతున్న చింతామోహన్

ఆనందగిరి సుబ్రహ్మణ్యుడి సేవలో నటుడు సుమన్



పాకాల: పాకాల మండలం ఊట్లవారిపల్లె ఆనందగిరిలో వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామిని శుక్రవారం సాయంత్రం సినీనటుడు సుమన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ సిబ్బంది ఘనస్వాగతం పలికి స్వామి దర్శన ఏర్పాట్లను చేశారు. అర్చకులు హెచ్.ఎన్.కృష్ణమూర్తిశర్మ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సుమన్‌కు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో బత్తల నాగరాజనాయుడు, కోరా ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

23న డీటీల పదోన్నతిపై డీపీసీ సమావేశం

చిత్తూరు కలెక్టరేట్: డిప్యూటీ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా పదోన్నతి కల్పించడంపై ఈనెల 23న అమరావతిలో డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ(డీపీసీ) సమావేశం కానుంది. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సీసీఎల్ఎ) అనిల్‌చంద్ర పునేతా అధ్యక్షతన సమావేశం జరగనుంది. కాగా, జోన్-4 పరిధిలోని జిల్లాల్లో 20కిపైగా తహసీల్దార్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ఏడాది మార్చిలో పలువురు డీటీలకు తహసీల్దార్లుగా పదోన్నతులు కల్పించారు. జూన్ ఆఖరున ఐదుగురు తహసీల్దార్లు పదోన్నతులు పొందారు. వీరందరికీ పోస్టింగులు ఇస్తే జిల్లాలో పది తహసీల్దార్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. సెప్టెంబరు 1నుంచి నూతన ప్యానల్ ప్రారంభం కానుంది. ఇందుకు అనుగుణంగా రోస్టర్ మేరకు సీసీఎల్ఎ జోనల్ సీనియారిటీ జాబితాను సిద్ధం చేసింది. అన్ని అవాంతరాలు తొలగితే జిల్లాలో పది మంది డీటీలు తహసీల్దార్లుగా పదోన్నతి పొందే అవకాశాలున్నాయి.

నగలకోసం మహిళ హత్య కేసులో ఇద్దరికి జీవితఖైదు

(ఆంధ్రజ్యోతి, హైదరాబాద్): నమ్మించి ఇంటికి తీసుకెళ్లిన మహిళను హత్యచేసి బంగారు నగలు దోచుకెళ్లిన కేసులో మదనపల్లి సెషన్స్ కోర్టు విధించిన జీవితఖైదును హైకోర్టు డివిజన్ బెంచ్ సమర్థించింది. కింది కోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు మంజుల, మంజునాథ్ దాఖలు చేసిన అప్పీలు పిటిషన్‌ను కొట్టివేసింది. లబ్ధి పొందేందుకే తాము హత్యచేశామని స్థానిక వీఆర్వో ముందు నిందితులు ఇచ్చిన వాంగ్మూలాన్ని 'ఎక్స్‌ట్రా జ్యుడీషియల్ కన్‌ఫెషన్' కింద సాక్ష్యంగా పరిగణించవచ్చని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, జస్టిస్ షమీమ్ అఖ్తర్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది. తమ సోదరి నాగమ్మ పాలు పోయడానికి పాలకేంద్రానికి వెళ్లి వస్తుండగా... మేలుపట్ల గ్రామంలో ఉంటున్న మంజుల, మంజునాథ అనే ఇద్దరు తమ ఇంటికి తీసుకెళ్లి హత్యచేసి ఆభరణాలు దోచుకెళ్లారు. ఈ మేరకు నాగమ్మ సోదరుడు చంద్రశేఖర్ పుంగనూరు పోలీసు స్టేషన్‌లో 2009 జూన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు.

ఆదర్శనీయుడు అంబేద్కర్

ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు కె.రాములు

సదరన్ డిస్కం ప్రధాన కార్యాలయ ఆవరణలో బాబా సాహెబ్ విగ్రహావిష్కరణ


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న రాములు

తిరుపతి (ఆటోనగర్): ఆదర్శనీయుడు బాబా సాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.రాములు అన్నారు. తిరుపతిలోని సదరన్ డిస్కం ప్రధాన కార్యాలయ ఆవరణలో ఏపీఎస్ఈబీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లక్ష్య ఛేదనలో అంబేద్కర్‌ను నేటితరం ఆదర్శనీయంగా తీసుకోవచ్చన్నారు. విగ్రహం ఏర్పాటుకు ఉద్యోగులు సంకల్పించడం, అందుకు అధికారులు సహకరించడం అభినందనీయమన్నారు. సదరన్ డిస్కం పాలక మండలిలో దళితులకు అవకాశం కల్పించాలని కోరారు. డిస్కం సీఎండీ హెచ్‌వై దొర మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పాలకమండలిలో దళితులకు స్థానం కల్పించే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ కార్యక్రమంలో డిస్కం డైరెక్టర్ పి.పుల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పరసారత్నం, అధికారులు ఏసునాథు, సంగీతరావు, సంతోషరావు, హెచ్.హరనాథరావు, వనజ, డీఎస్ వరకుమార్, అసోసియేషన్ నాయకులు శ్రావణ్‌కుమార్, ఏవీకిరణ్, ఎం.వసంతరావు, ధర్మజ్ఞాని, ఎస్.మూర్తి, డీజేరాము, ఎ.జనార్దనరావు, కృష్ణానాయక్, జయరామ్, ఐ.సుబ్రహ్మణ్యం, ప్రశాంత్, మహిళా నాయకురాళ్లు సుజాత, లిల్లీరాణి, లక్ష్మిలతోపాటు ఎనిమిది జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

తిరుమల క్యూలైన్‌లో భక్తుడి పర్సు చోరీ

సీసీ కెమెరాలు పుటేజ్ పరిశీలిస్తున్న అధికారులు

తిరుమల: శ్రీవారి దర్శనార్థం ఆలయంలోకి వెళ్లిన ఓ భక్తుడి పర్సు చోరీకి గురైంది. హైదరాబాద్‌కు చెందిన నరసింహారెడ్డి దంపతులు కల్యాణోత్సవ సేవలో పాల్గొనడానికి శుక్రవారం ఉదయం 10 గంటలకు ఆలయంలోకి వెళ్లారు. కల్యాణోత్సవంలో పాల్గొన్నాక శ్రీవారిని దర్శించుకుని తిరిగి వస్తున్నప్పుడు యోగనరసింహస్వామి ఆలయం వద్ద తన జేబులో ఎవరో చేయిపెట్టి పర్సు దొంగిలించినట్టు గుర్తించారు. అప్రమత్తమై పక్కనే ఉన్న ఓ వ్యక్తిని పట్టుకుని విజిలెన్స్ అధికారులకు అప్పగించారు. ఆ వ్యక్తిని సోదా చేయగా.. ఎలాంటి నగదు, పర్సు లభించకపోవటంతో అధికారులు అతడిని వదిలిపెట్టారు. ప్రస్తుతం సీసీ కెమెరాల పుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. తన పర్సులో రూ.20వేల నగదు, గుర్తింపు కార్డులు ఉన్నట్టు భక్తుడు వాపోయాడు.

విజిలెన్స్ అదుపులో దళారీ

● రూ.21వేలు, సెల్‌ఫోన్ స్వాధీనం ● సీసీ కెమెరాల ద్వారా గుర్తింపు

తిరుమల: శ్రీవారి సుప్రభాత సేవా టికెట్లు ఇప్పిస్తానని భక్తుల నుంచి రూ.20వేలను దోచేసిన దళారీని విజిలెన్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్దనుంచి రూ.21వేలు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ వీజీవో సదాలక్ష్మి కథనం మేరకు.. కరీంనగర్ జిల్లా పెద్దపల్లికి చెందిన హేమంత్‌కుమార్ గౌతమ్ శ్రీవారి దర్శనార్థం తిరుమల వచ్చారు. వీఐపీ దర్శన టికెట్ల కోసం తమ వద్ద ఉన్న సిఫారసు లేఖలతో జేఈవో కార్యాలయం చేరుకున్నారు. శుక్ర, శని, ఆదివారాలు కావటంతో బ్రేక్ టికెట్లు మంజూరు చేయడం సాధ్యం కాదని అక్కడ సిబ్బంది చెప్పారు. ఆ సమయంలో అక్కడే ఉండిన తిరుపతికి చెందిన మధుశేఖర్‌ను కలిసి తమకు దర్శన టికెట్లు కావాలని అడగ్గా.. సీఆర్వో వద్దకు రమ్మని వెళ్లిపోయాడు. భక్తులు అక్కడకు వెళ్లగా తాను పోలీసు అధికారినని ఓ నకిలీ గుర్తింపు కార్డు చూపి.. నాలుగు సుప్రభాత సేవా టికెట్లు ఇప్పిస్తానని నమ్మించాడు. వారి నుంచి రూ.20వేల నగదు తీసుకుని.. ఇక్కడే వేచి ఉండాలని చెప్పి జారుకున్నాడు. ఎంతసేపటికీ మధుశేఖర్ రాకపోవటంతో మోసపోయామని అర్థం చేసుకున్న భక్తులు విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా పుటేజ్ ద్వారా మూడో సెక్టార్ ఏవీఎస్వో రామచంద్రయ్య నిఘా పెట్టారు. ఇదే తరహాలో భక్తులను మోసం చేయడానికి మధుశేఖర్ శుక్రవారం కూడా జేఈవో కార్యాలయం వద్దకు వచ్చాడు. గుర్తించిన విజిలెన్స్ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకుని.. రూ.21వేలను, ఓ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్ప గించారు. ఇలాంటి దళారులను నమ్మి మోసపోవద్దని భక్తులకు సదాలక్ష్మి సూచించారు.



విజిలెన్స్ అదుపులో మధుశేఖర్



నిందితుల అరెస్టు చూపిస్తున్న డీఎస్పీ సుబ్బారావు

హత్య కేసులో ముగ్గురి అరెస్టు

చిత్తూరు టౌన్: నగరంలో ఇటీవల జరిగిన హత్య కేసులో శుక్రవారం టూటౌన్ పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. డీఎస్పీ సుబ్బారావు వివరాల మేరకు.. తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన అఫ్రోజ్(36) బతుకుదెరువు కోసం చిత్తూరుకు వచ్చారు. ఆషాడవీధిలో గదిని అద్దెకు తీసుకుని స్థానిక వర్క్‌షాపులో పనిచేస్తున్నాడు. కాగా, ఇంటి పక్కనే ఉన్న విజయ్‌తో స్నేహం చేసి కలసిమెలసి తిరిగేవాడు. ఈ నేపథ్యంలో కుటుంబ తగాదాలతో విజయ్ తన భార్య శిరీషాను కొట్టడం గుర్తించి ఇదే వీధికి చెందిన రాజా సర్దిచెప్పి, ఆమెను తన ఇంటికి తీసుకెళ్ళాడు. దీంతో రాజా అంతు చూస్తానంటూ అఫ్రోజ్ హెచ్చరించాడు. దీనిపై కక్ష పెంచుకున్న రాజా తన మిత్రులు శరవణ, బాలాజీతో కలసి ఈనెల 9న ఆషాడ వీధిలో ఉన్న అఫ్రోజ్‌ను కత్తితో పొడవగా, అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సమావేశంలో సీఐ వెంకటప్ప, ఎస్‌ఐ ఉమామహేశ్వర పాల్గొన్నారు.



హత్యకేసులో ఇద్దరి అరెస్ట్

చౌడేపల్లె: సోమల మండలంలో జరిగిన హత్య కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు పలమనేరు డీఎస్పీ శంకర్ తెలిపారు. శుక్రవారం చౌడేపల్లె సీఐ కార్యాయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సోమల మండలం నెల్లిమంద పంచాయతీ ఎగువగొల్లపల్లెకు చెందిన వెంకటసిద్దులు(69) తన కుమార్తె సిద్దమ్మకు కలికిరి మండలం గుట్టపాళ్యానికి చెందిన రెడ్డెప్ప కుమారుడు సుధాకర్‌తో వివాహం జరిపించాడు. ఈ నేపథ్యంలో కొన్ని సంవత్సరాల క్రితం తన తండ్రి రెడ్డెప్పను, మామ వెంకటసిద్దులు చేతబడితో చంపినట్లు సుధాకర్ అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయమై సోమల మండలం నంజంపేటకు చెందిన మునిరత్నం కుమారుడు రెడ్డెప్పతో సుధాకర్ చర్చించాడు. వెంకటసిద్దులును చంపడానికి నిశ్చయించుకున్నారు. ఈ నెల 6వ తేదీన రాత్రి పొలం వద్దకు వెళుతుండగా అల్లుడు సుధాకర్, రెడ్డెప్ప కర్రలతో వెంకటసిద్దులు తలపై మోదారు. స్పృహ తప్పి కిందపడిపోవడంతో వేటకొడవలితో నరికి హత్య చేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన సోమల పోలీసులు సుధాకర్, రెడ్డెప్పను శుక్రవారం అరెస్ట్ చేసి, హత్యకు ఉపయోగించిన కొడవలి, కర్రలను స్వాధీన పరుచుకుని రిమాండ్ నిమిత్తం పుంగనూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ రవీంద్ర, ఎస్‌ఐలు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



నిందితులను అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ శంకర్

బాధితులకు న్యాయం చేయండి: డీఎస్పీ


రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ సుబ్బారావు

ఐరాల: మండలంలో నేరాల శాతం అదుపులో ఉంది డీఎస్పీ సుబ్బారావు అన్నారు. శుక్రవారం ఆయన ఐరాల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించిన ఆయన నేరాల సంఖ్య తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు సిబ్బంది కృషి చేయాలని డీఎస్పీ పెట్టాలని సూచించారు. రాత్రిళ్లు నిఘా పెంచాలనీ, తరచూ గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్నారు.

పాకాల హైస్కూల్ శతాబ్ది ఉత్సవాలకు పూర్వ విద్యార్థి రూ.లక్ష విరాళం


డాక్టర్ విజయవర్మ

పాకాల: పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు చెన్నైకి చెందిన డాక్టర్ విజయ వర్మ శుక్రవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. పాకాలకు చెందిన ఆయన 1963లో ఇదే పాఠశాలలో ఎస్ఎస్ఎల్సీ చదివారు. ఆపై ఉన్నత చదువులు చదివి చెన్నైలో స్థిరపడ్డారు. తాను చదివిన పాఠశాల వందేళ్ల పండుగ ఘనంగా నిర్వహిస్తున్నట్లు విజయవర్మ మిత్రుల ద్వారా తెలుసుకున్నారు. దీంతో ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి తన వంతు విరాళంగా రూ.లక్ష అందించినట్లు తెలిపారు. శతాబ్ది ఉత్సవ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు డి.మునస్వామి, కార్యదర్శి పి.రాజేంద్రనాయుడు, గౌరవాధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ట్రెజరర్ దరియాచంద్, సభ్యులు డాక్టర్ వర్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి పాఠశాల పూర్వవిద్యార్థులు సహకరించాలని కోరారు. గవర్నమెంట్ హైస్కూల్ సెంటినరీ సెలబ్రేషన్స్, కెనరాబ్యాంక్, పాకాల, అకౌంట్ నెం.5520101003600, ఐఎఫ్ఎస్సీ కోడ్ సీఎన్‌బీఆర్ 0005520కు విరాళాలు పంపాలని కోరారు.

అతివేగం ప్రాణాలకు ప్రమాదం



జీడీనెల్లూరులో ర్యాలీని ప్రారంభిస్తున్న సీఐ


డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసులు

గంగాధరనెల్లూరు: అతివేగంతో వాహనాలు నడిపితే ప్రాణాలకు ప్రమాదమని చిత్తూరు రూరల్ సీఐ చంద్రశేఖర్ చెప్పారు. రోడ్డు భద్రతపై శుక్రవారం మండలకేంద్రంలో ఎట్టేరి శ్రీభానోదయ హైస్కూల్, డైట్ తదితర కళాశాలల విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. దీనిని సీఐ ప్రారంభించి మాట్లాడుతూ.. ప్రమాదాల నివారణే ధ్యేయంగా వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. నిర్లక్ష్యం కారణంగానే జిల్లాలో ఎక్కడో ఒకచోట జరిగే ప్రమాదాల్లో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని వాపోయారు. వాహనాలను నడిపే ప్రతివ్యక్తి తమ కుటుంబసభ్యుల సంక్షేమం గుర్తించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో భానోదయ స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు, హెచ్ఎంలు లావణ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టులో: ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధారణతో ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్ఐ మురళీమోహన్ అన్నారు. మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాల, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి శుక్రవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోర్‌వీలర్స్ నడిపే డ్రైవర్లు సీటుబెల్టు ధరించాలనీ, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. నిర్లక్ష్యం వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమయ్యే డ్రైవర్లు, వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, ఏఎస్ఐ వేణు, హెచ్ఎం రవీంద్రనాథ్ చౌదరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలసముద్రంలో: వాహనదారులు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని చిత్తూరు ఈస్ట్ సీఐ చంద్రశేఖర్ సూచించారు. మండలంలోని బలిజకండ్రిగలో ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. లైసెన్సులు లేకుండా పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యుడి ఆలయానికి రూ.12 లక్షల ఆదాయం


భక్తుల కానుకలను లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

పాకాల: మండలంలోని ఊట్లవారిపల్లె ఆనందగిరిలో వెలసిన శ్రీవళ్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యుడి ఆలయానికి రూ.12 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ ఆర్.ఆనందచౌదరి, ఈవో సీతారామిరెడ్డి తెలిపారు. ఈనెల 12 నుంచి 16తేదీ వరకు స్వామి ఆడికృత్తిక బ్రహోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. దీంతో ఆలయ హుండీ ద్వారా రూ.6,72,978, తలనీలాల సేకరణ ద్వారా రూ.1,13,500, తలనీలాల టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.73,480, చదివింపుల ద్వారా రూ.42,325, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.22,500, కావడి టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.90వేలు, దర్శన టికెట్ల విక్రయం ద్వారా రూ.2.02 లక్షలు, పార్కింగ్ రుసుం రూ.41వేలు, తాత్కాళిక అంగళ్ల ఏర్పాటు, కొబ్బరిచిప్పల విక్రయం ద్వారా రూ.4,700 ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

కుష్ఠును నిర్మూలిద్దాం: రాజన్న

యాదమరి: కుష్ఠు వ్యాధిని నిర్మూలిద్దామని మాదిరెడ్డిపల్లె పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ రాజన్న పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మాదిరెడ్డిపల్లె ఆరోగ్యకేంద్రంలో కుష్ఠు వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. కుష్ఠును నిర్లక్ష్యం చేస్తే వైకల్యం బారినపడతారని పేర్కొన్నారు. ప్రతి ఆస్పత్రిలో ఉచిత మందుల పంపిణీ జరుగుతున్నట్లు గుర్తుచేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాసనపల్లెలో సామూహిక శ్రీమంతాలు

గుడిపాల: గర్భవతులకు సుఖ ప్రసవం జరిగేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవాని కోరారు. మండలంలోని రాసనపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భవతి సకాలంలో పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. తరచూ ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

నేడు రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

పెనుమూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పార్వతమ్మ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వీటిని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు పెనుమూరు స్టేట్‌బ్యాంకు, సప్తగిరి గ్రామీణబ్యాంకు, పోలవరం ఆంధ్రాబ్యాంకు, కార్పొరేషన్ బ్యాంకుల పరిధిలోని లబ్ధిదారులకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి బ్యాంక్ ఆఫ్ ఇండియా, సప్తగిరి గ్రామీణబ్యాంకు, బండపల్లె పరిధిలోని లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. లబ్ధిదారులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని ఆమె కోరారు.

మృతుల ఓట్లను తొలగించండి

పాలసముద్రం: మండలవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఉన్న మృతుల పేర్లను తొలగించాలని తహసీల్దార్ సువర్ణమ్మ పేర్కొన్నారు. శనివారం రెవిన్యూ కార్యాలయంలో ఆమె బీఎల్వోలు, వీఆర్వోలతో మాట్లాడుతూ మండలం నుంచి వలస వెళ్లిన ఓటర్లనూ జాబితా నుంచి వారిని తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐలు ప్రభు, దేవి పాల్గొన్నారు.

విభిన్నంగా ఆకట్టుకుంటూ..!

ఐరాల(కాణిపాకం): కాణిపాక ఆలయ సమీపంలోని నక్షత్రవనంలో పలురకాల పండ్ల చెట్లున్నాయి. ఇందులో ఉన్న ఓ బొప్పాయి చెట్టుకు పక్షి ఆకారంలో ఉన్న కాయ ఉండడం భక్తులకు ఆకట్టుకుంటోంది. ఆలయ విమాన గోపురానికి నేరుగా ఈ చెట్టు ఉంది. దీంతో ఈ ప్రాంతానికి వచ్చిన భక్తులందరూ విభిన్న ఆకారంలో ఉన్న కాయను ఆసక్తిగా చూస్తున్నారు.


పక్షి ఆకారంలో ఉన్న కాయ

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఇసుక సరఫరా: ఏడీ



గుడిపాల: ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే ఇసుక సరఫరా చేయాల్సి ఉందని మైనింగ్ శాఖ ఏడీ వెంకటకృష్ణ అన్నారు. ఇసుక విక్రయాలపై శుక్రవారం గుడిపాలలో బ్యానర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ఉల్లంఘించి అధిక ధరలకు ఇసుక విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో భూగర్భజలవనరుల శాఖ ఆర్ఐ పోల్‌రెడ్డి, సిబ్బంది బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

టీబీ రోగులకు ఉచిత మందుల పంపిణీ

గుడిపాల: క్షయవ్యాధి నివారణకు అందరూ సహకరించాలి జిల్లా టీబీ నివారణాధికారి రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, అంగన్‌వాడీ సిబ్బందితో మాట్లాడుతూ.. టీబీ రోగులను చులకనగా చూడరాదని సూచించారు. రోగులకు అవసరమైన మందులను ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి లావణ్య, ఎల్టీ హరిప్రసాద్, వైద్య సిబ్బంది వెంకటరమణరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

పాకాల: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో బాబ్జీ ఆదేశించారు. శుక్రవారం ఆయన మండలంలోని చెన్నుగారిపల్లె ప్రాథమిక పాఠశాలను సందర్శించి, విద్యార్థుల సామర్థ్యాలపై ఆరా తీశారు. పిల్లలకు అర్థమయ్యేలా సులభ పద్ధతుల్లో బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభారాణి, శ్రీనివాసులురెడ్డి, సీఆర్పీ ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	లై
దేవి	టాయ్‌లెట్
గురునాథ	ఫిదా
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	నక్షత్రం
వెంకటేశ్వర	పొదువాగ ఎన్ మనసు తంగం
ఆనంద్	రాక్షసి

ధ్యానంతోనే ఆనందమయ జీవనం సాధ్యం: నాగరాజు

పాకాల: చిన్ననాటి నుంచే విద్యార్థులు ధ్యానం అలవరచుకోవాలని ధ్యాన విద్యార్థి ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ నాగరాజు కోరారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులకు ధ్యానంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధ్యానంతో మానసిక ఆరోగ్యం పెంపొందుతుందీ, ఆనందంగా జీవించడం సాధ్యమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొండలరాయుడు, అధ్యాపకులు పాల్గొన్నారు.


ధ్యాన శిక్షణకు హాజరైన విద్యార్థులు

నేడు 'సంకల్పసిద్ధి' గ్రామసభలు

యాదమరి: మండలవ్యాప్తంగా శనివారం నుంచి సంకల్పసిద్ధి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. స్థానిక గ్రామసభల్లో ప్రజలు తమ సమస్యలను అధికారులకు విన్నవించాలని కోరారు. ఈ మేరకు.. యాదమరి ఎంఎస్ ఆఫీసులో జరిగే సభలో ఎంపీడీవో పారిజాతం, మోర్దానపల్లెలో తహసీల్దార్ రెడ్డెప్ప, చిన్నంపల్లెలో కార్యదర్శి సుకుమారెడ్డి, తెల్లరాళ్లపల్లెలో పురుషోత్తంరెడ్డి, కాశిరాళ్లలో కార్యదర్శి కిరణ్, 12-కమ్మపల్లెలో పీఎస్‌రాజా, కొట్టాలంలో యవని, దాసరాపల్లెలో పీఎస్‌రేఖ, కీణాటంపల్లెలో గిరిజ, కోణాపల్లెలో సీసీ కోమల, మాదిరెడ్డిపల్లెలో సీసీ మల్లీశ్వరి, ఓటేరుపల్లెలో వెంకటేశులు, కృష్ణంపల్లెలో సీసీ లక్ష్మీపతి, మాధవరంలో మార్కొండయ్య సభలో పాల్గొంటారు.



కలశం ఊరేగింపు

ఘనంగా బాబా ఆలయ వార్షికోత్సవం

చిత్తూరు కల్చరల్: నగర కట్టమంచి షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు స్వామికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వేదపండితులు హోమం జరిపి భక్తులకు అన్నదానం జరిపారు. తరలి వచ్చిన భక్తులకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో శ్రీసాయి ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ రామ్మూర్తిరెడ్డి, కార్పొరేటర్ నవీన్‌కుమార్, నాయకులు కుమార్ రెడ్డి, కృష్ణమూర్తి, రెడ్డెప్పరెడ్డి, జ్యోతిరెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

వర్షం వస్తే.... జాగారమే!

వికలాంగుల కాలనీలో సౌకర్యాలు నిల్ ● డ్రైనేజీలు లేక జనం పాట్లు

చిత్తూరు రూరల్: ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం. ఇందు కోసం ఎన్ని కోట్లయినా ఖర్చు పెడతామంటూ పాలకులు ఊదరగొడుతుంటారు. అయితే ఇరువారం వికలాంగుల కాలనీని సందర్శిస్తే అవన్నీ ఉత్తుత్తివే అని తెలుస్తుంది. ఇక్కడ క్వార్టర్స్ నిర్మించినా వసతుల కొరత తప్పడం లేదు. దీంతో చిన్నపాటి వర్షం వచ్చినా ఇళ్ళలోకి మురుగునీరు చేరి స్థానికులు పాట్లు పడుతున్నారు.

నగరానికి కూతవేటు దూరంలోని ఇరువారం వద్ద ప్రభుత్వం వికలాంగులు, కుష్ఠువ్యాధిగ్రస్తుల కోసం ఏళ్లకిందట 70 ఇళ్లు నిర్మించింది. అప్పట్లో చాలామంది స్థిర నివాసాలు కూడా ఏర్పరుచుకున్నారు. అయితే మరుగుదొడ్లు, డ్రైనేజీలు నిర్మించకపోవడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో వీధుల్లో మురుగునీటి నిల్వలు చేరి



కాలనీలో డ్రైనేజీల దుస్థితి ఇదీ

దోమలు అధికమయ్యాయి. వర్షం వస్తే చాలు నీళ్లన్నీ ఇళ్ళలోకి రావడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ చూసినా ముళ్ళకంపలు ఏపుగా పెరగడంతో విషపురుగుల సంచారం పెరిగింది. దోమల నివారణకు ఫాగింగ్ చేస్తున్నామని అధికారులు అంటున్నా, అదంటే తమకు తెలియదని స్థానికులు అంటున్నారు. వర్షాలకు నీటి కొళాయిల వద్ద బురదనీటి నిల్వలు ఉండడంతో కలుషిత నీటినే తాగాల్సి వస్తోందని వాపోతున్నారు. ఎన్నికల సమయంలో కాళ్ళావేళ్లా పడి ఓట్లేయించుకున్న నాయకులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇకనైనా తమ గోడు పట్టించుకోకుంటే కలెక్టరేట్ ముందు ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.



అధ్వానంగా తాగునీటి కొళాయిలు

టీడీపీని బలోపేతం చేయాలి

జిల్లా పార్టీ అధ్యక్షుడు పులివర్తి నాని



చిత్తూరు అర్బన్: మండలంలో టీడీపీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో సదుం మండల టీడీపీ నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐక్యతతో పార్టీ శ్రేణులు వైసీపీని ఎదుర్కోవాలని సూచించారు. పేదల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతినెలా గ్రామ, మండల స్థాయి కమిటీల సమావేశాలు నిర్వహించాలని కోరారు. నియోజకవర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలను తీర్మానించి జిల్లా పార్టీ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణరాజు, మండల టీడీపీ నేతలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా టీడీపీ సమన్వయ కార్యదర్శి సురేంద్రకుమార్, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణరాజు, టీడీపీ నేతలు రెడ్డిప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, వెంకటరమణారెడ్డి, సునీల్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

22న మున్సిపల్ కార్మికుల చలో విజయవాడ



పోస్టర్లను విడుదల చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

చిత్తూరు రూరల్: మున్సిపల్ కార్మికులు ఈనెల 22న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నగర కార్పొరేషన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఎం.వాసు, గౌరవాధ్యక్షుడు ఎస్.నాగరాజన్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగర గాంధీ విగ్రహం వద్ద చలో విజయవాడ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పారిశుధ్య కాంట్రాక్టు కార్మికులకు నష్టం కలిగించేలా జారీ చేసిన జీవో నెం.279ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు వీసీ గోపీనాథ్, ఎం.విజయ్‌కుమార్, ఎన్.ఉమాపతి, పి.గజేంద్రబాబు, వి.ఎన్.వినాయక, బాలాజీరావు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌ఎంయూ ఆవిర్భావ దినం

చిత్తూరు లీగల్: నేషనల్ మజ్దూర్ యూనియన్ 50వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం నగర టూడిపోలో ఆ సంఘ నేతలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్‌ఎంయూ వ్యవస్థాపకుడు, దివంగత నేత రామ్మోహన్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎX ఎంయూ రీజనల్ కార్యదర్శి రమణరావు, రాష్ట్ర కార్యదర్శి డీఎస్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లయ్య, నాయకులు శ్రీకర్‌రెడ్డి, జె.భాస్కర్, చిట్టి, అనురాధ, మంజుల, కరుణాకరన్, పరంధామయ్య, గోపి, వినోద్, చిరంజీవి పాల్గొన్నారు.

రేపు ఉచిత సంఖ్యాశాస్త్ర శిబిరం

చిత్తూరు రూరల్: హైదరాబాద్‌కు చెందిన ఎంజీకే న్యూమరాలజీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత సంఖ్యాశాస్త్ర శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ కన్వీనర్ ఎస్.జగన్నాథ్ తెలిపారు. స్థానిక పీసీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే కార్యక్రమంలో ప్రపంచ రికార్డు సృష్టించిన ప్రముఖ సంఖ్యా శాస్త్రవేత్త గోపీకృష్ణ పాల్గొంటారని చెప్పారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే సత్యప్రభ, జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి, మేయర్ హేమలత విచ్చేస్తారని చెప్పారు.

రేపు పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దామలచెరువు: దామలచెరువు జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారు. 1991-92 టెX్త బ్యాచX విద్యార్థులు ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థులు దివాకర్, రాంబాబు తదితరులు తెలిపారు.

పకడ్బందీగా ఓపెన్‌స్కూల్ పరీక్షలు: జడ్పీటీసీ

పెనుమూరు: మండలవ్యాప్తంగా జరిగే ఓపెన్‌స్కూల్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జడ్పీటీసీ రుద్రయ్య నాయుడు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన సాక్షర భారత్ కో-ఆర్డినేటర్లకు ఓపెX స్కూల్ పరీక్షల ప్రశ్నపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామాలు వంద శాతం అక్షరాస్యత సాధించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పార్వతమ్మ, మండల కో-ఆర్డినేటరు మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.



విక్రమాదిత్య, అంకిత దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే సత్యప్రభ

సమస్యలపై స్పందించండి: మేయర్



వినతిపత్రం స్వీకరిస్తున్న మేయర్ హేమలత, పక్కనే కమిషనర్

చిత్తూరు రూరల్: గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమంలో సమస్యలపై అందే అర్జీలను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ మేయర్ కటారి హేమలత ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సంస్థ కౌన్సిల్‌హాలులో గ్రీవెన్స్‌సెల్ జరిగింది. ఈ సందర్భంగా పలువురు బాధితులు వినతిపత్రాలను అందించారు. వీటిలో ఇళ్లు, కొళాయి కనెక్షన్ మంజూరు, మురుగు కాల్వల నిర్వహణ తదితర సమస్యలున్నాయి. అధికారులు అర్జీలను పరిశీలించి వారంలోపు బాధితులకు న్యాయం చేయాలని మేయర్ సూచించారు. ఇకపై ప్రతి శుక్రవారం గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తామనీ, నగర ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం, టీపీవో నాగేంద్ర, డీఈ విజయకుమార్‌రెడ్డి, మేనేజర్ తులసీరాం పాల్గొన్నారు.

నేడు సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

చిత్తూరు కల్చరల్/చిత్తూరు రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషX సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం మండల పరిషX కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసన్ తెలిపారు. మండలంలోని తుమ్మింద, నాయినిచెరువు, పెద్దిశెట్టిపల్లె, తొప్పాతిపల్లె, అనంతాపురం, ఆనగల్లు, ముత్తుకూరు, కుర్చివేడు, పాలూరు, పచ్చనపల్లె, తాళంబేడు, చింతలగుంట పంచాయతీల పరిధిలోని అభ్యర్థులకు శనివారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, బీఎన్‌ఆర్‌పేట, దిగువమాసాపల్లె, చెర్లోపల్లె, పెరుమాళ్ళకండిగ, గువ్వకళ్లు అభ్యర్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని చెప్పారు.

23, 24న నాగయ్య కళాక్షేత్రంలో..

నగరపాలక సంస్థ పరిధిలో సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 23, 24వతేదీల్లో నాగయ్య కళాక్షేత్రంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. 23న ఉదయం 10 గంటలకు ఎస్సీలు, మధ్యాహ్నం రెండు గంటలకు ఎస్టీ, బీసీ, కాపులకు, 24న ఉదయం 10 గంటలకు మైనార్టీ, క్రిస్టియన్ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

మూడోరోజుకు గ్రామీణ డాక్‌సేవక్‌ల సమ్మె



చిత్తూరు తపాలా కార్యాలయం వద్ద డాక్ సేవక్‌ల ఆందోళన

చిత్తూరు కలెక్టరేట్: సివిల్ సర్వెంట్స్ హోదా కల్పించాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా తపాలా శాఖ గ్రామీణ డాక్‌సేవక్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారంతో మూడో రోజుకు చేరింది. జిల్లాలో 384 బ్రాంచX పోస్టాఫీసుల్లో 2184 మంది డాక్‌సేవక్‌లు పనిచేస్తున్నారు. ఉద్యోగులు సమ్మె బాటన పట్టడంతో తపాలా సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధానంగా ఉపాధి పనులు చేస్తున్న కూలీల వేతన చెల్లింపులు ఆగిపోయాయి. ఉత్తరాల బట్వాడా, నగదు లావాదేవీలు, డిపాజిట్ల సేకరణ నిలిచి పోయింది. కాగా, నగర ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని పలు సంఘా నాయకులు సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నారాయణస్వామి, జి.రామమూర్తి మాట్లాడుతూ.. కమలేష్‌చంద్ర కమిటీ ఇచ్చిన సిఫార్సులను కేంద్రం ఆమోదించేంత వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

హైవేల విస్తరణలో సర్వే పనులు

వేగవంతం చేయండి

అధికారులకు కలెక్టర్ ఆదేశం



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న

చిత్తూరు కలెక్టరేట్: జిల్లాలోని నేషనల్ హైవేల విస్తరణకు సంబంధించి సర్వే పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మీటింగ్‌హాలులో ఆయన పలుశాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు-బెంగళూరు ఫోర్‌లేన్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని సూచించారు. చిత్తూరు-నాయుడుపేట సిక్స్‌లేన్, మదనపల్లె-తిరుపతి ఫోర్‌లేన్ సర్వే పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. భూసేకరణ పనులు వేగవంతం చేయాలనీ, హైవేలలో మలుపులు లేకుండా చూడాలని సూచించారు. వేగానికి అనుగుణంగా రహదారుల డిజైన్‌లో మార్పులు చేయాలని కోరారు. హైవేలపై వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తత అవసరమని చెప్పారు. సమావేశంలో జేసీ పీఎస్ గిరీషా, హైవే ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు నాయుడు, ఆర్డీవో కోదండరామిరెడ్డి, సర్వేశాఖ ఏడీ జలీల్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ మూర్తి



ముక్కంటి దర్శనానికి విచ్చేసిన మూర్తి

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుడిని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు డబ్ల్యూవీఆర్ మూర్తి కుటుంబ సభ్యులతో కలసి శుక్రవారం దర్శించు కున్నారు. ఆలయ మర్యాదలో అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసి, స్వామి అమ్మ వార్లను ఆయన దర్శిం చుకున్నారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ సిబ్బంది సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ ఉద్యోగాలకు ఎంపికైన

అభ్యర్థుల జాబితా విడుదల

నేటి నుంచి ఆన్ లైన్ లో: సీఈవో

చిత్తూరు కలెక్టరేట్: జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయం విదితమే. ఇందులో ప్రతిభ చూపిన అభ్యర్థుల ఎంపిక జాబితా శనివారం నుంచి ఆన్ లైన్ లో ఉంచుతున్నట్లు ఆ బ్యాంకు సీఈవో శంకర్‌బాబు శుక్రవారం తెలిపారు. డీసీసీబీలో 24 అసిస్టెంట్ మేనేజర్, 53 సబ్ అసిస్టెంట్ పోస్టుల భర్తీకి రాత పరీక్ష నిర్వహించారు. దీనికి సంబంధించి గతనెల 24 నుంచి 28వతేది వరకు 308 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు జరిపారు. ఇందులో ప్రతిభ చూపిన అభ్యర్థుల జాబితాను రోస్టర్ మేరకు ఐబీపీఎస్ ఖరారు చేసింది. కాగా, ఎంపికైన అభ్యర్థుల జాబితా శనివారం నుంచి www.dccbchittoorap.org వెబ్‌సైట్‌లో ఉంచుతున్నట్లు సీఈవో చెప్పారు. త్వరలో అపాయింట్‌మెంట్ ఆర్డర్లు పంపిస్తామనీ, పదిహేను రోజుల్లోగా అభ్యర్థులు ఉద్యోగాల్లో చేరాల్సి ఉందన్నారు. దీంతోపాటు రెండేళ్లపాటు విధిగా బ్యాంకులో పనిచేస్తామనీ, రూ.2 లక్షల విలువైన ఒప్పందపత్రం ఇవ్వాల్సి ఉందన్నారు. నెలరోజుల శిక్షణ తర్వాత అభ్యర్థులందరికీ పోస్టింగులు ఇస్తామని ఆయన చెప్పారు.

మహిళలకు ఆర్థిక ఆసరా

- లక్ష్యాన్ని మించి డ్వాక్రా రుణాల పంపిణీ
- ఐదేళ్లుగా రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమస్థానం
- స్త్రీనిధి రుణ పంపిణీలోనూ ముందంజే

చిత్తూరు కలెక్టరేట్: మహిళలు ఆర్థికంగా ఎదిగే లక్ష్యంగా ప్రభుత్వం డ్వాక్రా సంఘాలకు రుణాల పంపిణీ చేస్తోంది. పొదుపు సొమ్ముతో మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళుతూ గౌరవంగా బతుకుతున్నారు. మరోవైపు ఎన్నికల హామీ మేరకు సీఎం చంద్రబాబు రుణ మాఫీని అమలు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 65,437 స్వయం సహాయక సంఘాల పరిధిలో 6,45,798 మంది సభ్యులున్నారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా రెండేళ్లుగా డ్వాక్రా మహిళలకు లక్ష్యాన్ని మించి బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ జరుగుతోంది. ఈ మేరకు గడచిన ఐదేళ్లుగా జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలుస్తోంది.

రుణ పంపిణీ వివరాలను పరిశీలిస్తే...

2004-05లో డ్వాక్రా సంఘాలకు రూ.117.72 కోట్ల రుణం పంపిణీ చేయగా, 2016-17లో రూ.1429.28 కోట్లను అందజేశారు. 2015-16లో 47,690 సంఘాలకు రూ.1239.70 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం ఉండగా, దీనిని అధిగమించి 46,317 సంఘాలకు రూ.1325.01 కోట్లు ఇచ్చారు. 2016-17లో 52,294 సంఘాలకు రూ.1311.46 కోట్ల లక్ష్యాన్ని మించి 47,425 సంఘాలకు రూ.1429.28 కోట్ల పంపిణీ జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2017-18)లో 65,437 సంఘాలకు రూ.1509.03 కోట్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 18,756 సంఘాలకు రూ.403.18 కోట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు గడచిన ఐదేళ్లుగా బ్యాంకు లింకేజీ రుణ పంపిణీలో జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలుస్తోంది.

98 శాతం రుణాల రికవరీ...



జిల్లాలో పదికి మించి బ్యాంకు లింకేజీ రుణాలు పొందిన గ్రూపులుచాలా ఉన్నాయి. కాగా, రుణ వాయిదాల చెల్లింపులు సక్రమంగా ఉండడంతో సమస్యలు రావడం లేదు. రికవరీ 98 శాతం మించి ఉండడంతోనే రాష్ట్రస్థాయిలో జిల్లా ముందజలో ఉంటోంది.

- బి.రవిప్రకాష్‌రెడ్డి, డీఆర్డీఏ పీడీ, చిత్తూరు

స్త్రీనిధి రుణ పంపిణీలోనూ అదే ఉత్సాహం

ఇదే ఉత్సాహం జిల్లా స్త్రీనిధి రుణ పంపిణీలో అధికార యంత్రాంగం చూపుతోంది. 2015-16లో రూ.125 కోట్ల లక్ష్యం కాగా, 73,376 మంది మహిళలకు రూ.172 కోట్లు పంపిణీ చేసింది. 2016-17లో రూ.180 కోట్ల లక్ష్యం కాగా, 88,934 మందికి రూ.203.63 కోట్ల పంపిణీ జరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.262 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 29,549 మందికి రూ.68.85 కోట్ల పంపిణీతో 25.13 శాతం వృద్ధి నమోదైంది. గ్రూపుల సీనియారిటీ, పొదుపు, రికార్డుల నిర్వహణ, రుణ చెల్లింపుల తీరు పరిగణలోకి తీసుకొనే రుణాల పంపిణీ జరిగింది.

మంత్రి నారాయణ హామీ హుష్‌కాకేనా...?

ఏడాదిగా కార్యరూపం దాల్చని వైనం ● ఏటా రూ.100 కోట్లకు పైగా పుంగనూరులో చింతపండు వ్యాపారం





చింతపండు ఒబ్బిడి చేస్తున్న మహిళలు - చింతపండు పరిశీలిస్తున్న మంత్రి నారాయణ (ఫైల్‌ఫొటో)

పుంగనూరు: రాష్ట్రంలోనే చింతపండుకు ప్రసిద్ధిగాంచిన పుంగనూరులో మహిళా కూలీలకు అదనపు ఆర్థిక లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ ఇచ్చిన హామీ ఏడాదైనా అమలుకు నోచుకోలేదు. పుంగనూరులో ఏడాదికి రూ.100 కోట్లకు పైగా చింతపండు వ్యాపారం సాగుతుంది. రాష్ట్రంలో గుంటూరు తర్వాత అత్యధికంగా 9కోల్డ్ స్టోరేజ్‌లు ఇక్కడే ఉన్నాయి. పుంగనూరు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వఉంచిన చింతపండును దేశంలోనే వివిధ ప్రాంతాలతోబాటు విదేశాలకు సైతం ఎగుమతి చేస్తున్నారు. ఇక్కడి చింతపండుకు ప్రత్యేక బ్రాండ్ ఉంది. పుంగనూరు పట్టణం, పరిసర మండలాల్లో చింతపండుపై ఆధారపడి సుమారు 30వేల మంది మహిళలు జీవిస్తున్నారు. చింతపండును ఒబ్బిడి చేయడం, గింజలు వేరు చేయడం, చపాతి తయారీ, బిస్కెట్లు తరహాలో ప్యాకింగ్ చేయడం ద్వారా ఒక మహిళ రోజుకు రూ.200 నుంచి రూ.350 వరకు సంపాదిస్తున్నారు. మహిళలు అధికశాతం చింతపండుపైనే ఆధారపడి జీవిస్తున్న విషయాన్ని 2016 ఆగస్టే 31న పుంగనూరుకు వచ్చిన మంత్రి నారాయణకు వివరించారు. మెప్మా ద్వారా చింతపండు వ్యాపారాన్ని అభివృద్ధి చేసి మహిళలకు 100 రోజులు పనికల్పించడమే కాకుండా ప్రభుత్వం కొంత రుణాన్ని పెట్టుబడి అప్పుగా అందజేసి వచ్చే లాభాలను మహిళా సంఘాలు పొందేలా ఓ ప్రాజెక్ట్ మంజూరు చేస్తానని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రాజెక్ట్ మంజూరుకు అనుమతి పొందుతానని పేర్కొన్నారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు అపిట్కో ఎండీ, ఉన్నతాధికారులు పుంగనూరు చింతపండు వ్యాపారాలు, మార్కెటింగ్, రవాణా తదితర అంశాలను అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. మహిళలు ఒకే చోట చింతపండు ఒబ్బిడి పనులు చేసేలా ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ ఏర్పాటు, డిమాండ్ ఉన్న ప్రాంతాలకు రవాణా చేయడం, ప్రభుత్వ సంస్థలు, టీటీడీ, తదితర సూపర్ మార్కెట్లకు పంపి లాభాలు గడించ వచ్చునని సూచించారు. కోటి రూపాయలతో ప్రాజెక్ట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం 80 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం రుణంగా ఇచ్చి మూడేళ్ల తర్వాత 12 శాతం వడ్డీతో రికవరీ చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారు. మహిళా సంఘాలకు ఏడాది పొడవునా కూలీ పనులు కల్పించడమే కాకుండా వచ్చే ఆదాయాన్ని పూర్తిగా చింతపండు ప్రాజెక్ట్ పటిష్టం కావడానికి మహిళలకే ఇచ్చేలా సూచించారు. పుంగనూరు మున్సిపల్ కమిషనర్ కేఎల్.వర్మ స్థానిక మెప్మా అధికారుల ద్వారా ప్రభుత్వానికి సమాచారమివ్వడంతో పట్టణ వెలుగు ప్రాజెక్ట్ డైరెక్టర్, కో ఆపరేటివ్ అధికారులు ఈ విషయంలో పలుమార్లు చర్చలు జరిపి ప్రభుత్వానికి ప్రతిపాదనలిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న చింతపండు ప్రాజెక్ట్‌కు త్వరగా క్లియరెన్స్ లభిస్తే పుంగనూరు చింతపండు పనులు చేసే మహిళలకు సిరులపంట పండనుంది.

మేయర్ దంపతుల హత్య కేసు 31కి వాయిదా

చిత్తూరు లీగల్: మేయర్ దంపతుల హత్యకేసును 9వకోర్టు జడ్జి కపర్థి ఈనెల 31కి వాయిదా వేశారు. ఆ రోజు కేసులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారందరూ తప్పక హాజరు కావాలని శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఏడాదిన్నర కిందట మేయర్ కటారి అనురాధ, మోహన్ దంపతులు హత్యకు గురైన విషయం విదితమే. ఈ ఘటనపై వన్‌టౌన్ పోలీసులు చింటూతో పాటు మరో 22 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు వాయిదా శుక్రవారం 9వ కోర్టుకు వచ్చింది. ఈ కేసులో ఏ13గా ఉన్న ఆర్వేటిబాబు, ఏ22గా ఉన్న కె.రమేష్ గైర్హాజరు కాగా, మిగిలిన వారు హాజరయ్యారు. దీంతో ఈ కేసును ఈనెల 31కి జడ్జి వేయిదా వేశారు. ఆ రోజు కేసులో నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న 23మంది హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు.

డిచ్ఛార్జి పిటిషన్ డిస్మిస్‌పై పిటిషన్ ..

మేయర్ దంపతుల హత్యకేసులో దాఖలైన డిచ్ఛార్జి పటిషన్ ను కింది కోర్టు డిస్మిస్ చేయడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. వివరాలివీ. మేయర్ దంపతుల హత్య ఘటనపై వన్ టౌన్ పోలీసులు చింటూతో పాటు మరో 22 మందిని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. వీరిలో 18 మందికి హైకోర్టు షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. మిగిలిన వారు చిత్తూరు సబ్‌జైలులో ఉన్నారు. ఈ నేపథ్యంలో పుంగనూరుకు చెందిన న్యాయవాది ఆనంద్‌ను ఏ17గా, శ్రీనివాస ఆచారిని ఏ21 కింద పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. అయితే ఈ కేసుకు తమకు సంబంధం లేదనీ, కేసు నుంచి తొలగించాలంటూ వీరిద్దరు 9వకోర్టులో వేర్వేరుగా డిచ్ఛార్జి పిటిషన్లను దాఖలు చేశారు. వీటిని కిందికోర్టు పరిగణనలోకి తీసుకోవాలంటూ హైకోర్టులో దాఖలైన పటిషన్లపై సోమవారం వాదనలు జరగనున్నాయి.



హాజరైన అధికారులు, మహిళా కానిస్టేబుళ్లు (ఇన్‌సెట్) మాట్లాడుతున్న ఎస్పీ రాజశేఖర్‌బాబు

కొత్త జీవితాన్ని ప్రారంభించండి

ట్రైనీ కానిస్టేబుళ్లకు ఎస్పీ రాజశేఖర్ బాబు పిలుపు

చిత్తూరు టౌన్: పోలీసు కానిస్టేబుల్‌గా ఎంపికవడం దేవుడిచ్చిన వరమనీ, ఇకపై ప్రతిఒక్కరూ కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఎస్పీ రాజశేఖర్ బాబు పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన భర్తీలో అనంతపురం, కడప, కర్నూలు, నెల్లూరు, గుంటూరు జిల్లాలకు చెందిన 250 మంది మహిళా కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. వీరందరికీ జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో శుక్రవారం నుంచి 9 నెలల శిక్షణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. గతంలో కానిస్టేబుళ్లుగా పనిచేసేందుకు మహిళలు పెద్దగా ఆసక్తి చూపేవారు కాదన్నారు. ప్రస్తుతం పురుషులకు ధీటుగా సేవ చేయడానికి మహిళలు ముందుకు వస్తున్నారన్నారు. కానిస్టేబుళ్లు ప్రజలతో మమేకమై ఫిర్యాదుదారులకు న్యాయం చేసేందుకు చొరవ చూపాలన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకుని, నైతిక విలువలను పెంపొందించుకోవాలని కోరారు. శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్, ఏఎస్పీ రాధిక మాట్లాడుతూ.. ఇప్పటి వరకు ఐదు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చామనీ, తొలిసారిగా మహిళా కానిస్టేబుళ్లకు శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏఆర్ ఏఎస్పీ రాధాకృష్ణ, డీఎస్పీలు సుబ్బారావు, రామకృష్ణ, గిరిధర్, దేవదాస్, రమణయ్య, వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, సీఐలు ఆదినారాయణ, చంద్రశేఖర్, విజయకుమార్, వెంకటప్ప పాల్గొన్నారు.

పలు మండలాల్లో వర్షాలు

చిత్తూరు కలెక్టరేట్: ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో గడచిన 24 గంటల్లో జిల్లావ్యాప్తంగా పలు మండలాల్లో వర్షాలు కురిసాయి. అత్యధికంగా గుడిపాల మండలంలో 32.4 మి.మీ., అత్యల్పంగా రొంపిచెర్ల మండలంలో ఒక మి.మీ., తంబళ్ళపల్లెలో 4.2, బి.కొత్తకోటలో 5.2, కురబలకోటలో 8.8, పెద్దమండ్యంలో 7.2, ములకలచెరువులో 3.2, పీటీఎంలో 11.4, పీలేరులో 2.4, వాల్మీకిపురంలో 10.2, గుర్రంకొండలో 4.4, కలికిరిలో 15, కలకడలో 3.8, కేవీపల్లెలో 2.6, మదనపల్లెలో 17.2, నిమ్మనపల్లెలో 25, రామసముద్రంలో 5, పుంగనూరులో 16.8, పులిచెర్లలో 5.2, రొంపిచెర్లలో 1, చౌడేపల్లెలో 12.4, సోమలలో 18.2, సదుంలో 9.2, రామచంద్రాపురంలో 2.4, తిరుపతి రూరల్‌లో 2.8, పాకాలలో 14.6, చిన్నగొట్టిగల్లులో 1.6, ఎర్రావారిపాళెంలో 2.6, తిరుపతి అర్బన్‌లో 1.2, రేణిగుంటలో 5.4, ఏర్పేడులో 14.2, శ్రీకాళహస్తిలో 12.2, తొట్టంబేడులో 13, సత్యవేడులో 9.2, నారాయణవనంలో 4.6, కేవీబీపురంలో 5.8, బి.ఎన్.కండ్రిగలో 8.2, వరదయ్యపాళెంలో 10.8, నాగలాపురంలో 4.6, పిచ్చాటూరులో 7.6, నగరిలో 13.2, పుత్తూరులో 3.6, వడమాలపేటలో 2.2, విజయపురంలో 9.8, గంగాధరనెల్లూరులో 17.2, పెనుమూరులో 9.2, కార్వేటినగరంలో 6, వెదురుకుప్పంలో 2.6, పాలసముద్రం 18.6, ఎస్ఆర్‌పురంలో 15, చిత్తూరులో 8.6, గుడిపాలలో 32.4, పూతలపట్టులో 11.4, యాదమరిలో 7, బంగారుపాళ్యంలో 6.2, తవణంపల్లెలో 9.2, ఐరాలలో 9.2, పలమనేరులో 1.2, పెద్దపంజాణిలో 5.2, గంగవరంలో 4.8, బైరెడ్డిపల్లెలో 7.2, వి.కోటలో 5.2, రామకుప్పంలో 8.2, శాంతిపురంలో 11.2 మి.మీ. వర్షపాతం నమోదైంది.

చేనేత పరిశ్రమకు

జీఎస్టీ మినహాయించండి

శ్రీకాళహస్తి: చేనేత పరిశ్రమకు వస్తు సేవా పన్ను(జీఎస్టీ) మినహాయించాలని జిల్లా ఆప్కో డైరెక్టరు మిద్దెల హరి డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమపై జీఎస్టీని విధించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర చేనేత జన సమాఖ్య నేత మాచర్ల మోహన్ నేతృత్వంలో అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ బృందం శుక్రవారం శ్రీకాళహస్తికి విచ్చేసింది. ఈ బృందానికి హరి స్వాగతం పలికారు. అనంతరం చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ చేనేత రంగానికి తీవ్ర నష్టం కలిగించే జీఎస్టీని రద్దు చేయాలని కోరారు కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయంపై పునరాలోచించుకోవాలని కోరారు. చేనేత రంగాన్ని ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జీఎస్టీ రద్దు కోసం కార్మికులంతా ఐక్యం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బండారు పార్థ, వెంకటముని, జగదీశ్వరయ్య, వెంకటయ్య, మునస్వామి, జయరామయ్య, మునెయ్య, మురళి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మిద్దెల హరి

వేగంగా స్కిట్ కళాశాల ముఖద్వారం పనులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తిలో నిర్వహిస్తున్న స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలకు రూ.72 లక్షలతో చేపట్టిన ముఖద్వారం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఇప్పటికే ఈ పనులు 75 శాతానికి పైగా పూర్తయ్యాయి. వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తి చేస్తామని ఆలయ ఈఈ వెంకటనారాయణ తెలిపారు. ముఖద్వారం స్కిట్ కళాశాలకు ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందంటున్నారు. కళాశాల ప్రాంగణంలోని పచ్చదనం పెంచేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.



జంబ్లింగ్ వర్డ్స్

1. LBOD ▸..........................
2. SGNI ▸..........................
3. FTLI ▸..........................
4. CPYO ▸..........................

జంతర్‌మంతర్

1. విలయంద్యా ▸..........................
2. వేశంమాస ▸..........................
3. కాగారారం ▸..........................
4. వాదేయంల ▸..........................

చెప్పగలరా?





ఆదిలో ఉన్నా
కానీ మదిలో లేను
యుగంలో ఉన్నా
కానీ సగంలో లేను
నీవులో ఉన్నా కానీ నీరులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

సూక్తి

తెలియని
విషయం గురించి
మాట్లాడటం అంటే -
నీ అవివేకాన్ని
బయటపెట్టుకోవడమే!

చుక్కలు కలపండి







స్మైల్ ప్లీజ్



ఇంటి పండుగైనా.. బంధువుల ఇంట వేడుకైనా.. నలుగురు కలిసిన ఏ వేళైనా.. ఫొటో క్లిక్‌మంటుంది. అందమైన జ్ఞాపకం కెమెరా కన్నుల్లో మరింత అందంగా ముస్తాబవుతుంది. ఎన్నో భావాలకు, మరెన్నో మధురానుభూతులకు సాక్ష్యంగా నిలిచేది ఫొటో. ప్రకృతి అందాలు, పక్షుల సోయగాలు, సెలయేళ్ల హొయలు, నదీనదాల పరవళ్లు, ఆకాశ అద్భుతాలు, నేలమ్మ ఆనందాలు.. అన్నింటినీ ఇట్టే బంధించేస్తుంది కెమెరా. ఇప్పుడెందుకు ఫొటో ముచ్చట్లు అంటే.. ఈ రోజు 'ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం'!

సెల్ఫీ.. సెన్సేషన్ సృష్టించినా.. గ్రూపీ.. గ్రూపులు కట్టినా.. ఫొటోకు సాటి రావు. మానవ జీవితంలో ఫొటోగ్రఫీకి విడదీయలేని అనుబంధం ఉంది. దానికి శతాబ్దాల చరిత్ర ఉంది. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు, తెలుపులతో ప్రారంభమైన ఫొటోగ్రఫీ కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది.

రెండు గ్రీకు పదాల కలయికే 'ఫొటోగ్రఫీ'. ఫొటో అంటే కాంతి, గ్రఫీ అంటే గీయడం అని అర్థాలు. 'ఫొటోగ్రఫీ' అంటే.. కాంతితో చిత్రాన్ని గీయడం.

ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జె.ఎమ్. డాగ్యూరే, జోసెఫ్ నైస్‌ఫొరెలు 1837లో 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను ప్రపంచానికి పరిచయం చేశారు. 'ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్' డాగ్యూరే రూపొందించిన 'ఫొటోగ్రఫీ ప్రాసెస్'ను అధికారికంగా గుర్తించింది. ఆ తర్వాత 1839, ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం 'ఫొటోగ్రఫీ ప్రాసెస్' పేటెంట్ హక్కులను సొంతం చేసుకుని, ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే ప్రతి ఏటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం జరుపుతున్నారు.

మనదేశంలో 1857 వరకు ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. 1977 ముందు వరకు బ్రిటీష్ వాళ్లు, జమీందారులు, సిపాయిలు మాత్రమే ఫొటోలు తీసుకునేవారు. ఆ తర్వాత ఇది సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. లాలా దీనదయాళ్ భారత్‌లో తొలిసారిగా 'ఫొటోగ్రఫీ'కి శ్రీకారం చుట్టారు.

1860లో నలుపు, తెలుపు రంగుల ఫొటోలు కాస్త రంగుల్లోకి మారిపోయాయి. జేమ్స్ క్లార్క్ మ్యాక్స్‌వెల్ 'కలర్ ఫొటో'లకు ప్రాచుర్యం తెచ్చాడు.

❖ 1988లో మొదటి డిజిటల్ కెమెరా (ఫ్యుజీ డీఎస్-1పీ) అందుబాటులోకి వచ్చింది. ఫొటోను కంప్యూటరైజ్డ్ ఫైల్‌లో నిక్షిప్తం చేసుకునే సౌకర్యం వచ్చింది.

❖ మొదటి డిజిటల్ కెమెరాలో 1.4 మెగా పిక్సల్స్ మాత్రమే ఉండేది. ఆ కెమెరా ధర 10 వేల డాలర్లు.

స్మార్ట్ ఫోన్ రాక ముందు... ఎంతోమంది మెడలో కెమెరా వేసుకుని, లెన్స్ జూమ్ చేస్తూ.. తమకు ఇష్టమైన వాటిని ఫొటోలు తీస్తుండేవారు. అదో గొప్ప కళగా భావించేవారు. రాను రాను జనాలు కెమెరాలు కొనడం మానేశారు. కానీ ఆనాటి తరం కెమెరాల నుంచి ఈ నాటి అత్యాధునిక కెమెరాల వరకు అన్నింటికి చోటు కల్పిస్తూ హర్యానాలోని చక్కర్‌పుర్‌లో 'వింటేజ్ కెమెరా మ్యూజియం' ఇటీవలే ప్రారంభమంది. మనదేశంలోనే ఇది అతి పెద్దది కావడం విశేషం. దాదాపు ఇందులో 700 కెమెరాలు ప్రదర్శనకు ఉంచారు. 100 ఏళ్ల నాటి కెమెరాలను కూడా ఇక్కడ చూడొచ్చు. ఆదిత్యా ఆర్య అనే ఫొటోగ్రాఫర్ వీటిని సేకరించారు.




ప్రపంచంలోనే అతి ఎక్కువ ధర పలికిన కెమెరా 'డాగ్యురే టైప్'. ఇది 168 సంవత్సరాల క్రితం నాటిది. దీని ధర దాదాపు లక్షా ముప్పై రెండు వేల డాలర్లు కావడం విశేషం.

ఔనా!



కాకుల గుంపును 'మర్డర్' అంటారు.

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



ఉరుములకు ఆడవారి కన్నా మగవారే 5 రెట్లు ఎక్కువ ఉలిక్కిపడతారు.

టంగ్ ట్విస్టర్స్



1. How many yaks could a yak pack pack if a yak pack could pack yaks?
2. There's a sandwich on the sand which was sent by a sane witch.
3. There was a little witch which switched from Chichester to Ipswich.

నవ్వుల్ నవ్వుల్




టీచర్ : ఏమ్మా! రాణీ! స్కూలుకు ఇంత ఆలస్యంగా వచ్చావేమిటి?
రాణి : మా నాన్నగారు రోడ్డు చూసుకుంటూ వెళ్లమన్నారు టీచర్! రోడ్డంతా చూస్తూ వచ్చేసరికి ఈ సమయమైంది.
టీచర్ : !!!!!!!!!!

రంగులు వేయండి



music editing | sound reports | voice weather | sports announce

క్రాస్ వర్డ్



జవాబులు

చెప్పగలరా? : ఆయువు
జంబ్లింగ్ వర్డ్స్ : 1. BOLD 2. SIGN 3. LIFT 4. COPY
జంతర్‌మంతర్ : 1.విద్యాలయం 2. సమావేశం 3. కారాగారం 4. దేవాలయం

ఆలయం



సత్యప్రమాణాలకు వేదిక వరసిద్ధుడి ఆలయం

దినదినాభివృద్ధి చెందుతున్న కాణిపాక క్షేత్రం

25నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక కథనం ఐరాల(కాణిపాకం)



అబద్ధం ఇక్కడ నిషిద్ధం

దేశంలో ఎక్కడా లేని విధంగా సత్యప్రమాణాలకు వేదికగా కాణిపాకం పుణ్యక్షేత్రం విరాజిల్లుతోంది. తప్పుచేసిన వారు ఈ ఆలయంలో ప్రమాణం చేయడానికి సాహసించరు. ఇక్కడ కొలువైన వినాయకుడు కోరిన కోర్కెలు తీర్చే వరసిద్ధుడిగా పేరు గాంచాడు. ఐరాల మండలంలోని కాణిపాకం గ్రామంలో ఇరవై ఏళ్ల క్రితం కేవలం ఒక మండపంలోని ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ తిరుమల, శ్రీకాళహస్తి తరువాత జిల్లాలో అంతటి ఆదరణ గల ఆలయంగా ప్రాచుర్యం పొందింది. ఆలయానికి ప్రతి రోజు ఇరవై వేల మందికి తక్కువ కాకుండా ముఖ్యమైన పర్వదినాలలో లక్ష మంది వరకు భక్తులు ఆలయానికి వచ్చేసి స్వామివారిని దర్శించుకుంటారు.

వరసిద్ధుడి ఆలయానికి సుమారు వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉంది. కాణిపాకాన్ని అప్పట్లో విహారపురిగా పిలిచేవారు. గ్రామానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు వ్యవసాయం చేసుకొని జీవనం సాగించేవారట. వీరిలో ఒకరు అంధుడు, మరొకరు చెవిటివాడు, ఇంకొకడు మూగ వాడు. వీరు తమ పొలానికి నీరు పెట్టడానికి బావి నుంచి యాతం వేసి నీరు తోడుతుండగా బావిలోని ఓ శిలకు యాతపు బాణ తగిలి రక్తం స్రవించిందట. ఆ నీరు తగిలి అంధుడికి కళ్లు కనిపించాయి,చెవిటివాడికి వినబడింది, మూగవాడు మాట్లాడగలిగాడు. యాతపు బాణ తగిలింది స్వామి విగ్రహ శిరస్సుకు. అందుకే స్వామి విగ్రహం తలపై ఇప్పటికీ కొప్పులా ఉంటుంది. పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు విగ్రహం మహిమను గుర్తించి పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టి పూజించారు. భక్తులు కొట్టిన కొబ్బరి నీళ్లు కాణి(ఎకరా)పారకం అయింది. ఈ క్షేత్రం ఆవిధంగా కాణిపారకమని కాలక్రమేణా కాణిపాకమని పేరుపడింది.

■ స్వామి విగ్రహం పెరుగుతోంది

స్వయంభుగా వెలసిన స్వామి విగ్రహం అచ్చం శిల్పి చెక్కినట్లు ఉంటుంది. ఈ విగ్రహం ప్రతి ఏడాది కొంత పరిమాణంలో పెరుగుతూ ఉందని భక్తులు చెబుతారు. ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాలలో ఉంచిన స్వామి వెండి కవచాలే దీనికి నిదర్శనం. దోషులతో నిజం చెప్పించడానికి, మద్యపానం వంటి దురలవాట్లు మాన్పించడానికి ఈ క్షేత్రంలో సత్యప్రమాణాలు చేయిస్తారు. స్వామి సన్నిధిలో అబద్ధం ఆడడానికి ఎవరూ సాహసించరని నమ్మకం.

■ స్వర్ణ ధ్వజ స్తంభాలు, కలశాల ఏర్పాటు

కాణిపాకం క్షేత్రంలోని ప్రదాన ఆలయం, అనుబంధ ఆలయమైన మణికంఠేశ్వరస్వామి ఆలయంలో బెంగళూరుకు చెందిన కాశెట్టి వెంకటేశ్వర్లు, కుటుంబ సభ్యులు కోట్లాది రూపాయలు వెచ్చించి స్వర్ణ ధ్వజస్తంభాలను ఏర్పాటు చేశారు. మణికంఠేశ్వర స్వామి ఆలయంలో త్వరలో కుంభాభిషేకం నిర్వహించనున్నారు. అలాగే వరసిద్ధుని ఆలయ విమాన గోపురం,తూర్పు రాజగోపురం, పశ్చిమరాజగోపురం,ఆంజనేయస్వామి ఆలయ విమాన గోపురంపై నెల్లూరుకు చెందిన వీటీఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత వేమిరెడ్డిప్రభాకర రెడ్డి, ప్రశాంతిరెడ్డి 14 స్వర్ణ కలశాలను ప్రతిష్ఠింపజేశారు.



పెరుగుతూ వచ్చిన స్వామి వారి వెండి కవచాలు

■ వేలాది మంది భక్తులకు అన్నదానం

కాణిపాకం క్షేత్రంలో ప్రతి రోజు వేలాది మంది భక్తులకు అన్నదానం నిర్వహిస్తారు. ఇక్కడ నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని మొట్టమొదటిసారిగా బుగ్గమఠానికి చెందిన దేవిమంగమ్మ చారిటీ ట్రస్టు వారు తొలత విరాళం ఇచ్చి అన్నదానాన్ని వరసిద్ధుని ఆలయం వద్ద ఏర్పాటు చేశారు. ప్రతి రోజు మధ్యాహ్నం ఆలయంలో స్వామి దర్శనానికి విచ్చేసే భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నారు.

■ పోటాపోటీగా వాహనాల ఏర్పాటు

బ్రహ్మోత్సవాలలో వాహన సేవకు ఉభయదారులు ఏర్పాటు చేసే వాహనాలు పోటాపోటీగా ఉంటాయి. బ్రహ్మోత్సవాలలో రథోత్సవం, పుష్పపల్లకి సేవ, కామధేను వాహనం, తెప్పోత్సవాలకు ఉభయదారులు లక్షలాది రూపాయలను ఖర్చు చేసి అంగరంగవైభవంగా నిర్వహిస్తారు.



25 నుంచి సెప్టెంబర్ 14 వరకు బ్రహ్మోత్సవాలు

కాణిపాకంలో ఈ నెల 25 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయి సెప్టెంబర్ 14 న ముగియనున్నాయి. 25 వినాయక చవితి ఉత్సవాలు, 26న ధ్వజారోహణం, రాత్రి హంస వాహనం, 27న నెమలి వాహనం, 28న మూషిక వాహనం, 29న శేషవాహనం, 30న వృషభ వాహనం, 31న గజ వాహనం, సెప్టంబర్ 1న రథోత్సవం, 2న తిరుకల్యాణం, అశ్వవాహనం, 3న ధ్వజావరోహణం, వడాయత్తుఉత్సవం, ఏకాంతసేవతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. అనంతరం ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా 4న అధికారనంది వాహనం, 5న రావణబ్రహ్మ వాహనం, 6న యాళి వాహనం, 7న సూర్య ప్రభ వాహనం, 8న చంద్రప్రభ వాహనం, 9న పుష్పపల్లకి వాహన సేవ, 10న విమానోత్సవం, 11న కల్పవృక్ష వాహనం, 12న కామధేను వాహనం, 13న పూలంగి సేవ, 14న తెప్పోత్సవంతో ప్రత్యేక ఉత్సవాలు ముగుస్తాయి. ఈ వేడుకలను ఆలయానికి చెందిన 14 గ్రామాల ఉభయదారులు నిర్వహిస్తారు.

వరసిద్ధుడి బ్రహ్మోత్సవ గోడపత్రికల ఆవిష్కరణ

ఐరాల(కాణిపాకం): కాణిపాక వినాయకస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ శుక్రవారం ఆలయ అణివేటి మండపంలో జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రతి గ్రామం, రాష్ట్రంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో గోడపత్రికల ద్వారా వరసిద్ధుడి బ్రహ్మోత్సవాల నిర్వహణపై ప్రచారం చేస్తామని చెప్పారు. కాగా, ఉత్సవ ఏర్పాట్ల పనులు జోరుగా సారుగుతున్నాయి. ఆలయం వద్ద స్వాగత ఆర్చీలు, చలువ పందిళ్లను కార్మికులు ఏర్పాటు చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతమ్మ, జడ్పీటీసీ లత, సర్పంచ్ మధుసూదన్‌రావు, ఏఈవోలు రవీంద్రబాబు, కేశవరావు, సూపరింటెండెంట్లు స్వాములు, ప్రసాద్, ఉభయదారుల సంఘ అధ్యక్షుడు ఈశ్వర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఈవో తదితరులు



ముక్కంటి ఆలయంలో పార్వేట వేడుకలు

వైభవంగా పార్వేట ఉత్సవం


శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా విజ్ఞానగిరిపై వున్న శ్రీవల్లీ, దేవసేన సమేత కమారస్వామి వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం పార్వేట ఉత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లకువిశేషంగా అలంకరించి, ప్రత్యేక పూజలు అనంతరం ఈ ఉత్స వ మూర్తులను ఊరేగించారు. శ్రీవల్లీ దేవసేన సమేత కు మారస్వామికి అడుగడుగునా భక్తులు కర్పూర హారతు లిచ్చారు. కార్యక్రమంలో ఆలయ తనిఖీదారులు సుదర్శనX , నాగభూషణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?

మెంటల్ ఎబిలిటి

(1 - 5): ఒక కోడ్ భాషలో NATIONALను 86523867 గాను, VOLUME ను 937401 గాను రాశారు. ఈ కోడ్ భాష ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

1. 'LIMIT' కు సరైన కోడ్?
ఎ) 27052 బి) 72025 సి) 52702 డి) ఏదీకాదు
2. 'ATTENTION' కు సరైన కోడ్?
ఎ) 655185238 బి) 618555832
సి) 688532551 డి) ఏదీకాదు
3. 'LOVE' కు సరైన కోడ్?
ఎ) 1379 బి) 3179 సి) 7391 డి) ఏదీకాదు
4. 'UNIT' కు సరైన కోడ్?
ఎ) 4825 బి) 2458 సి) 8542 డి) ఏదీకాదు
5. MOVE కు సరైన కోడ్?
ఎ) 0391 బి) 3190 సి) 1903 డి) ఏదీకాదు
6. 4, 22, 108, 430, 1288, -----------
ఎ) 2579 బి) 2574 సి) 2457 డి) 2547
7. 8, 3, 2, 3, 10, -------
ఎ) 56 బి) 64 సి) 49 డి) 96
8. 10, 9, 20, 57, 232, ---------
ఎ) 1155 బి) 1165 సి) 1175 డి) 1150
9. 85, 40, 69, 54, 72, 14, 56, ---------
ఎ) 40 బి) 48 సి) 86 డి) 30
10. 13, 18, 31, 49, 80, -------
ఎ) 192 బి) 129 సి) 921 డి) 219
11. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 12 బి) 13 సి) 15 డి) 10
12. a - c - cb - ab - cab - ba - ca -
ఎ) bacacbc బి) aabbccc
సి) caabbcc డి) ఏదీకాదు
13. a - c - bc - acda - da - ca - cd
ఎ) dbbdbb బి) bddbbb
సి) bbdbbd డి) ఏదీకాదు
14. UZ, OR, IL, EH, -------
ఎ) AF బి) FA సి) EB డి) BE
15. AAZ, BDX, DIT, HPN, -----------
ఎ) PFY బి) YPF సి) PYF డి) FYP
16. క్యాలెండర్: తేదీలు :: నిఘంటువు: -------
ఎ) అర్థాలు బి) పదాలు సి) వాక్యాలు డి) ఏదీకాదు
17. రెస్టారెంట్ : మెను :: లైబ్రరి : ---------
ఎ) పుస్తకాలు బి) చదువు సి) కేటలాగ్ డి) ఏదీకాదు

(18 - 20) - భిన్నమైనదాన్ని తెలపండి
18. ఎ) తేయాకు బి) పొగాకు సి) చెరకు డి) జొన్న
19. ఎ) 196 బి) 144 సి) 64 డి) 36
20. ఎ) KBPY బి) NRMJ సి) JDQW డి) HTSG
21. ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ అరవింద్ ఇలా అంటున్నాడు. 'అతను నా తండ్రి తల్లికి ఏకైక కూతురి భర్త భార్యకు ఏకైక సోదరుడి భార్య భర్త' అయితే అరవింద్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) మేనమామ
సి) తండ్రి డి) కుమారుడు
22. పార్కుకి వెళుతున్న వ్యక్తిని చూపిస్తూ అమృత్ ఇలా అంటున్నాడు. 'అతను నా తల్లి తండ్రికి ఏకైక అల్లుడి భార్య సోదరుని తల్లికి భర్త' అయితే పార్కుకి వెళుతున్న వ్యక్తికి అమృత్ ఏమవుతాడు?
ఎ) మనవడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

(23 - 25): A, B లు సోదరులు. A, C లు వివాహిత జంట. B తల్లి M. C కుమారుడు K. A, B ల సోదరి Q. Z భార్య Q. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి.




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

23. A కి Z ఏమవుతారు?
ఎ) సోదరుడు బి) కుమారుడు
సి) బావ డి) మేనమామ
24. Q కి K ఏమవుతారు?
ఎ) కుమారుడు బి) అల్లుడు
సి) సోదరుడు డి) మేనల్లుడు
25. M కి C ఏమవుతారు?
ఎ) కుమార్తె బి) కోడలు సి) మేనకోడలు డి) వదిన
26. సూర్యోదయం తరవాత వివేక్ ఒక స్తంభాన్ని చూస్తూ నిలబడ్డాడు. స్తంభం నీడ వివేక్‌కు ఎడమవైపున ఉంది. అయితే వివేక్ ఏ దిశను చూస్తూ నిలబడ్డాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) ఏదీకాదు
27. ఉదయం సూర్యునివైపుగా అచ్యుత్ నడకకు బయలుదేరాడు. కొంత దూరం తరవాత ఎడమవైపునకు తిరిగి నడిచాడు. మరల ఎడమవైపునకు తిరిగి నడుస్తున్నాడు. అయితే అచ్యుత్ చివరగా ఏ దిశలో నడుస్తున్నాడు?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) పడమర డి) తూర్పు
28. వినోద్, వివేక్, విక్రమ్, విశాల్ క్యారమ్స్ ఆడుతున్నారు. వినోద్, విక్రమ్‌లు భాగస్వాములు. విక్రమ్ తూర్పునకు ముఖంతో ఉన్నాడు. విశాల్ దక్షిణానికి ముఖంతో ఉన్నాడనుకొంటే పడమరకు ముఖంతో ఉన్న వ్యక్తి?
ఎ) వినోద్ బి) వివేక్ సి) విశాల్ డి) ఎవరూకాదు
29. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి?


5	9	17
32	63	125
86	171	?

ఎ) 346 బి) 348 సి) 341 డి) 382
30. ప్రశ్నార్థకం గుర్తు ఉన్న స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి




ఎ) 61 బి) 84 సి) 38 డి) 64

(31-35)



పై రేఖాచిత్రాన్ని ఆధారంగా చేసుకొని కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. గాయకులు, క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) K బి) I సి) E డి) B
32. గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) G బి) D సి) F డి) E
33. క్రికెట్ అభిమానులైన గ్రామీణ విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) L బి) H సి) D డి) K
34. గాయకులైన విద్యార్థులను సూచించే అక్షరం?
ఎ) C బి) A సి) K డి) J
35. కేవలం గాయకులను సూచించే అక్షరం?
ఎ) B బి) D సి) I డి) A
36. P అంటే x. Q అంటే ÷. R అంటే - . S అంటే +. అయితే 4P36Q3R752 విలువను తెలపండి?
ఎ) 48 బి) 43 సి) 52 డి) 54
37. A అంటే +. B అంటే x. C అంటే -. D అంటే ÷ అయితే 40D8A3B7C5 విలువను తెలపండి
ఎ) 21 బి) 26 సి) 24 డి) 23
38.



పై డయాగ్రం ఆధారంగా ఎడమవైపున ఉన్న పాచికకు అడుగు ముఖభాగంలో ఉండే అక్షరం?
ఎ) C బి) A సి) E డి) F
39. FRIENDSHIP పదంలో మొదటి అక్షరం ఆరో స్థానంలోకి, ఆరో అక్షరం మొదటి స్థానంలోకి, రెండో అక్షరం ఏడో స్థానంలోకి, ఏడో అక్షరం రెండో స్థానంలోకి, ఇలా పదంలోని అక్షరాలన్నీ మారాయి. మారిన తరవాత ఏర్పడిన నూతన పదంలో కుడి నుంచి అయిదో అక్షరానికి గల మూడో ఎడమ అక్షరం?
ఎ) H బి) N సి) R డి) F
40. ప్రస్తుతం అనుపమ్ వయసు కంటే అతని తండ్రి వయసు నాలుగు రెట్లు. అయిదేళ్ల తరవాత అతని తండ్రి వయసు అనుపమ్ వయసు కంటే మూడు రెట్లు అయితే ప్రస్తుతం అనుపమ్ తండ్రి వయసు?
ఎ) 40 బి) 30 సి) 35 డి) 45
41. లీపు సంవత్సరంలో జనవరి నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదే వారం వచ్చే తదుపరి నెల?
ఎ) మార్చి బి) జూన్ సి) ఏప్రిల్ డి) జూలై
42. పాట్నాకు ప్రతి 80 నిలకు ఒక రైలు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాత రైలు గం.10.15లకు అని చెప్పారు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పారు?
ఎ) గం.9.10ని బి) గం.10.20ని
సి) గం.9.30ని డి) ఏదీకాదు
43. కింది సిరీస్‌లో ముందు సరి సంఖ్య ఉండి తరవాత బేసి సంఖ్య గల సరిసంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏదీకాదు
44. ఈ రోజు ఆగస్టు 15 గురువారం. కిందటి ఏడాది లీపు సంవత్సరం అయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) సోమవారం బి) ఆదివారం
సి) శనివారం డి) ఏదీకాదు

సమాధానాలు

1) బి	7) సి	13) బి	21) సి	29) సి	37) ఎ
2) ఎ	8) ఎ	14) ఎ	22) ఎ	30) ఎ	38) డి
3) సి	9) డి	15) సి	23) సి	31) బి	39) ఎ
4) ఎ	10) బి	16) డి	24) డి	32) డి	40) ఎ
5) ఎ	11) బి	17) సి	25) బి	33) ఎ	41) సి
6) బి	12) ఎ	18) డి	26) ఎ	34) సి	42) ఎ
		19) సి	27) సి	35) డి	43) సి
		20) బి	28) ఎ	36) బి	44) బి

ఉద్యోగాలు

ఐఆర్‌డిఏఐ

హైదరాబాద్‌లోని ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఐఆర్‌డిఏఐ)- **అసిస్టెంట్ మేనేజర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 30
విభాగాలవారీ ఖాళీలు: ఆక్చూరియల్ 4, అకౌంట్స్ 4, లీగల్ 2, జనరల్ 20
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు విభాగాన్ని అనుసరించి ఐఏఐ/ ఎసిఏ/ ఐసిడబ్ల్యుఏఐ/ ఎసిఎంఏ/ ఎసిఎస్/ సిఎఫ్ఏ/ ఎల్ఎల్‌బి పూర్తిచేసి ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్ల మించకూడదు
ఎంపిక: ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్, ఫేజ్ 2 - డిస్క్రిప్టివ్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ద్వారా
ఫేజ్ 1 - ఆన్‌లైన్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్: అక్టోబరు 4న
ఫేజ్ 1 ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, హైదరాబాద్
ఫేజ్ 2 ఎగ్జామ్ సెంటర్లు: హైదరాబాద్, కోల్‌కతా, ముంబై, న్యూఢిల్లీ
దరఖాస్తు ఫీజు: రూ.650(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.100)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
వెబ్‌సైట్: www.irdai.gov.in

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌ల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అభ్యర్థులు పదోతరగతితో పాటు సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అకడమిక్ మెరిట్, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 24
చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited, Kaiga site, Via Karwar, PO Kaiga ,Dt. Uttara Khand - 581400, Karnataka
వెబ్‌సైట్: www.npcil.nic.in

అడ్మిషన్స్

యుసిఇఓయు

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇఓయు)- స్పాన్సర్డ్ కేటగిరీ కింద **ఎంఇ/ ఎంటెక్** ప్రోగ్రామ్‌లో ప్రవేశ ప్రక్రియను నిర్వహిస్తోంది.
ప్రవేశ ప్రక్రియ జరిగే తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.uceou.edu

ఇఫ్లూ

హైదరాబాద్‌లోని ద ఇంగ్లీష్ & ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ వారి స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ **- ఎమ్మే (ఇంగ్లీష్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: డిగ్రీ(ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా) పూర్తిచేసి ఉండాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: అక్టోబరు 31
వెబ్‌సైట్: www.efluniversity.ac.in

చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. **తేలు జంతు రాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?**
ఎ) కార్డేట బి) అనెలిడా
సి) ఆర్థ్రోపొడా డి) మొలస్కా

2. **ఈల్ అనేది ఒక ....**
ఎ) చేప బి) క్షీరదం సి) పక్షి డి) అకశేరుకం

3. **కర్పరాన్ని కలిగి ఉన్న ప్రోటోజోవన్ ఏది?**
ఎ) ఎల్ఫీడియం బి) యూగ్లీనా సి) వర్టిసెల్లా డి) నత్త

4. **కింది వాటిలో నిజమైన సర్పం కానిది ఏది?**
ఎ) గాజు పాము బి) బ్లైండ్ స్నేక్
సి) సముద్ర సర్పం డి) ట్రీ స్నేక్

5. **వ్యాపనం ద్వారా శ్వాసక్రియను జరుపుకొనే జంతువు?**
ఎ) తేలు బి) అమీబా సి) వానపాము డి) బి, సి

6. **కింది వాటిలో కర్పరం లేని మొలస్కా వర్గపు జీవి ఏది?**
ఎ) నత్త బి) డేవిల్ ఫిష్ సి) జలగ డి) ఏదీకాదు

7. **కింది వాటిలో సరైన వాక్యాన్ని గుర్తించండి.**
1. హైడ్రా నిడేరియా వర్గానికి చెందుతుంది
2. హైడ్రాలో నోరు పాయువుగా కూడా పనిచేస్తుంది.
ఎ) 1 బి) 2 సి) 1 & 2 డి) ఏదీకాదు

8. **పురుషుల్లో ఉండే ప్రొస్టేట్ గ్రంథి బరువు సుమారుగా?**
ఎ) 20 గ్రాములు బి) 100 గ్రాములు
సి) 85 గ్రాములు డి) 0.5 గ్రాములు

9. **ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం పుట్టిన శిశువు కనీసం ఎన్ని కిలో గ్రాముల బరువు ఉండాలి?**
ఎ) 2 బి) 4.6 సి) 5.2 డి) 3.3

10. **'బ్లూ బేబీ సిండ్రోమ్' ఉన్న శిశువులో ఏ అవయవంలో లోపాలుంటాయి?**
ఎ) మెదడు బి) గుండె సి) కన్ను డి) ఊపిరితిత్తులు

11. **'డౌన్స్ సిండ్రోమ్' ఉన్న మానవునిలో ఎన్ని క్రోమోజోములు ఉంటాయి?**
ఎ) 46 బి) 45 సి) 23 డి) 47

12. **కింది కొన్ని ఎముకలు, అవి ఉండే భాగాల పేర్లు ఉన్నాయి. వాటిలో సరైన జత కానిది?**
1. టిబియా - కాలు 2. అట్లాస్ - వెన్నెముక
3. కార్పెల్ - చేయి 4. స్టెపిస్ - ముక్కు
ఎ) 1, 4 బి) 3, 4 సి) 2, 3, 4 డి) కేవలం 4

13. **'కానిబాల్స్' అంటే?**
ఎ) రక్తాన్ని పీల్చే జంతువులు
బి) ఫలాలు తినే జంతువులు
సి) మలాన్ని తినే జంతువులు
డి) తమ వంటి జీవులను తినే జంతువులు

14. **కింది వాటిలో జలచర క్షీరదం?**
ఎ) డుడాంగ్ బి) డాల్ఫిన్
సి) తిమింగలం డి) పైవన్నీ

15. **వెంట్రుకల్లో ఉండే ప్రోటీన్?**
ఎ) ఎవిడిన్ బి) కెసిన్
సి) కెరాటిన్ డి) కెరోటిన్

16. **కింది వాటిలో అవశేష అవయవం?**
ఎ) జ్ఞానదంతం బి) రెటీనా
సి) ప్లీహం డి) క్లోమం

17. **'మస్కులర్ డిస్ట్రోఫి' దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) మెదడు బి) గుండె
సి) ఎముకలు డి) కండరాలు

18. **చేప ప్రధాన విసర్జక పదార్థం?**
ఎ) అమ్మోనియ బి) యూరియ
సి) యూరికామ్లం డి) క్రియాటిన్

19. **కుల్యా వ్యవస్థను కలిగి ఉండటం ఏ జంతువు లక్షణం?**
ఎ) వానపాము బి) స్పంజిక
సి) బద్దెపురుగు డి) అమీబా

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. **కింది ఏ జీవిలో ఏక రక్త ప్రసరణ కలదు?**
ఎ) కప్ప
బి) పాము
సి) ఏనుగు డి) చేప



21. **చేప గుండెలో ఉండే కర్ణికల సంఖ్య?**
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4

22. **ఏ జంతువు గుండెలో మిశ్రమ రక్తం ఉంటుంది?**
ఎ) చేప బి) కప్ప సి) మొసలి డి) పైవన్నీ

23. **కింది వాటిలో చేపల లక్షణం కానిది?**
ఎ) ఉష్ణరక్త జీవులు బి) బంధిత రక్త ప్రసరణ
సి) బ్రాంఖియల్ హృదయం డి) బాహ్య ఫలదీకరణ

24. **మలంతో పాటు చీము, రక్తం రావడం ఏ వ్యాధి లక్షణం?**
ఎ) ఫైలేరియ బి) మలేరియ
సి) అమీబిక్ డీసెంట్రీ డి) టైఫాయిడ్

25. **'ఎంటరిక్ ఫీవర్' అని ఏ వ్యాధిని పిలుస్తారు?**
ఎ) టైఫాయిడ్ బి) మలేరియ
సి) ఫైలేరియ డి) క్షయ

26. **ఏ రకానికి చెందిన ట్యూమర్‌ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు?**
ఎ) బినైన్ బి) మాలిగ్నెంట్
సి) బినైన్ , మాలిగ్నెంట్ డి) ఏదీకాదు

27. **అధిక బరువును కలిగి ఉన్న మానవుని బాడీమాస్ ఇండెక్స్ ఎంత?**
ఎ) 18.5 కంటే తక్కు బి) 18.5 నుంచి 24.9
సి) 25 నుంచి 29.9 డి) 15.5 కంటే తక్కువ

28. **కీలు చుట్టూ ఉండే ద్రవాన్ని ఏమంటారు?**
ఎ) పెరిప్లూరల్ బి) పెరికార్డియల్
సి) సైనోవియల్
డి) మస్తిష్క మేరు ద్రవం

29. **చేతి వేలితో ఒక వ్యక్తి కాలుపై నొక్కినప్పుడు గుంతలు ఏర్పడితే అతడు ఏ వ్యాధితో బాధపడుతున్నట్లు?**
ఎ) స్కర్వీ బి) గౌట్ సి) ఫ్లోరోసిస్ డి) ఎడిమా

30. **కింది వాటిలో ఎగిరే చేప ఏది?**
ఎ) టార్పిడో బి) ఎక్సోసీటస్
సి) డాల్ఫిన్ డి) డెవిల్ ఫిష్

31. **పుట్టిన పిల్లల్లో శ్వాసక్రియ రేటు?**
ఎ) 32 బి) 16 సి) 25 డి) 70

32. **మానవుని శరీరంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?**
ఎ) కాలేయం బి) క్లోమం
సి) మూత్రపిండం డి) ప్లీహం

33. **సీతాకోకచిలుక ఆకారంలో ఉండే వినాళ గ్రంథి?**
ఎ) పీయూష బి) అధివృక్క
సి) అవటు డి) పార్శ్వ అవటు(పారా థైరాయిడ్)

34. **టిబియా అనే ఎముక ఏ భాగంలో ఉంటుంది?**
ఎ) చేయి బి) కాలు సి) చెవి డి) ముక్కు

35. **'వెరికోస్' అనేది దేనికి సంబంధించిన వ్యాధి?**
ఎ) ధమనులు బి) ఎర్రరక్త కణాలు
సి) కాలేయం డి) సిరలు

36. **చిన్నపిల్లల శరీరాన్ని వెచ్చగా ఉంచే కొవ్వు ఏది?**
ఎ) బ్రౌన్ ఫ్యాట్ బి) పసుపు ఫ్యాట్
సి) ఎరుపు ఫ్యాట్ డి) బ్లూ ఫ్యాట్

37. **పాలలో ఉండే ప్రోటీన్ ఏది?**
ఎ) లాక్టోజ్ బి) ఎవిడిన్ సి) కెరాటిన్ డి) కెసిన్

38. **కింది వాటిని జతపరచండి.**
1. కణ మేధస్సు ఎ. మైటోకాండ్రియ
2. కణ కొలిమి బి. కేంద్రకం
3. కణ భాండాగారం సి. రిక్తిక
4. కణ వంటశాల డి. హరితరేణువు
ఎ) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి బి) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
సి) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి డి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ

39. **మానవుని రక్త వర్గాలకు సంబంధించి ఎన్ని జన్యు రూపాలు ఉంటాయి?**
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6

40. **'పెప్సిన్' అనేది ఒక ......**
ఎ) హార్మోన్ బి) ఎంజైమ్ సి) విటమిన్ డి) స్టిరాయిడ్

41. **కణం ప్రోటీన్ల కర్మాగారం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) లైసోజోమ్ బి) పెరాక్సిజోమ్
సి) రైబోజోమ్ డి) మైటోకాండ్రియ

42. **ఎగిరే క్షీరదం అని దేన్ని పిలుస్తారు?**
ఎ) డాల్ఫిన్ బి) తిమింగలం
సి) గబ్బిలం డి) డుడాంగ్

43. **పాలలో లభించని పోషక పదార్థం?**
ఎ) కాల్షియం బి) ప్రోటీన్లు సి) ఇనుము డి) పైవన్నీ

44. **హెర్పిస్ అనే వ్యాధిని కలుగజేసింది?**
ఎ) బ్యాక్టీరియా బి) శిలీంధ్రం
సి) ప్రోటోజోవన్ డి) వైరస్

45. **వైడాల్ : టైఫాయిడ్ :: బయాప్సి : ....**
ఎ) రేబీస్ బి) క్యాన్సర్ సి) ఎయిడ్స్ డి) సిఫిలిస్

46. **ఉసిరిలో పుష్కలంగా లభించే విటమిన్?**
ఎ) విటమిన్ -సి
బి) విటమిన్ -ఇ
సి) విటమిన్ -డి
డి) విటమిన్ -ఎ



47. **మూత్రంలో విసర్జితమయ్యే విటమిన్?**
ఎ) విటమిన్ -డి బి) విటమిన్ -సి
సి) విటమిన్ -కె డి) విటమిన్ -ఎ

48. **బటన్, మిల్కి, పాడిస్ట్రా అనేవి?**
ఎ) పుట్టగొడుగు రకాలు బి) వరి రకాలు
సి) మామిడి రకాలు డి) అరటి రకాలు

49. **కింది వాటిలో రక్తనాళాలు లేని జంతువు ఏది?**
ఎ) వానపాము బి) బొద్దింక సి) కప్ప డి) పైవన్నీ

50. **పట్టుపురుగుల పెంపకాన్ని ఏమంటారు?**
ఎ) ఎపికల్చర్ బి) మోరికల్చర్
సి) ఒలేరికల్చర్ డి) సెరికల్చర్

సమాధానాలు

1) సి	9) డి	17) డి	25) ఎ	34) బి	43) సి
2) ఎ	10) బి	18) ఎ	26) ఎ	35) డి	44) డి
3) ఎ	11) డి	19) బి	27) సి	36) ఎ	45) బి
4) ఎ	12) డి	20) డి	28) సి	37) డి	46) ఎ
5) డి	13) డి	21) ఎ	29) డి	38) బి	47) బి
6) బి	14) డి	22) బి	30) బి	39) డి	48) ఎ
7) సి	15) సి	23) ఎ	31) ఎ	40) బి	49) బి
8) ఎ	16) ఎ	24) సి	32) ఎ	41) సి	50) డి
			33) సి	42) సి	

ఉద్యోగాలు

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - **మెరైన్ ఇంజనీర్స్** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **'జిఎంఇ'(గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్) కోర్స్‌**కు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులో 8 నెలల ప్రీ సీ ట్రైనింగ్, 10 నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది.
మొత్తం ఖాళీలు: 40
కోర్సు ఫీజు: రూ.4,50,000
క్యాంపస్: ఎస్‌సిఐ మారిటైం ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, పొవై, ముంబై
కోర్స్ ప్రారంభం: అక్టోబరు 1 నుంచి
అర్హత: ఆగస్టు 31 నాటికి బిఇ/ బిటెక్(మెకానికల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. మహిళలకు రెండేళ్ల సడలింపు వర్తిస్తుంది
ఎంపిక: ఆన్ లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.500)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.shipindia.com

ఇఎస్‌ఐసి

కోల్‌కతాలోని ఇఎస్‌ఐసి పీజీఐఎంఎస్‌ఆర్ & ఎంసి - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 23
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 7, అసోసియేట్ ప్రొఫెసర్ 11, అసిస్టెంట్ ప్రొఫెసర్ 5
విభాగాలు: అనెస్థీషియా, బ్లడ్ బ్యాంక్/హెమటాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ , డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఇఎన్ టి, జనరల్ మెడిసిన్ , మైక్రో బయాలజీ, ఆప్తల్మాలజీ, పీడియాట్రిక్స్, పాథాలజీ, సైకియాట్రి, రేడియాలజీ, టిబి/ చెస్ట్ మెడిసిన్ .
వయసు: ఇంటర్వ్యూ నాటికి 69 ఏళ్లు మించరాదు
ఇంటర్వ్యూలు: సెప్టెంబరు 4 నుంచి 7 వరకు
వేదిక: ESIC - PGIMSR & MC, Joka, Kolkata
వెబ్‌సైట్: www.esic.nic.in

జిటిఆర్ఇ

డిఆర్‌డిఓ ఆధ్వర్యంలోని గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ - **గ్రాడ్యుయేట్/ డిప్లొమా/ ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 152
- **గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 90
అర్హత: బిఇ/ బిటెక్ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.4,984
- **డిప్లొమా అప్రెంటిస్ ట్రైనీస్**
ఖాళీలు: 30
అర్హత: డిప్లొమా / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: నెలకు రూ.3542
- **ఐటిఐ అప్రెంటిస్ ట్రైనీస్** **ఖాళీలు:** 32
అర్హత: రెండేళ్ల ఒకేషనల్ కోర్స్ / తత్సమాన కోర్సు పూర్తిచేసి ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
స్టయిపెండ్: ప్రభుత్వ నిబంధనల మేరకు
ఎంపిక: అకడమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ద్వారా

ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును పోస్టు ద్వారా పంపుకోవాలి.
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 5
చిరునామా: The Director Gas Turbine Research Establishment, CV Raman Nagar, Bangalore - 560093

ఎంఒఐఎల్

నాగపూర్‌లోని మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ (ఎంఒఐఎల్)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: మేనేజర్ (మెడికల్ సర్వీసెస్) 8, ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ) 3, సీనియర్ మేనేజర్(జియాలజీ) 1, మేనేజర్(సెక్యూరిటీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ పీజీ (జియాలజీ/ అప్లయిడ్ జియాలజీ)/ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఇంటర్వ్యూలు: మేనేజర్ పోస్టులకు ఆగస్టు 20న, ఇతర పోస్టులకు సెప్టెంబరు 4న
వేదిక: Moil Bhawan, 1 - A KATOL Road, Nagpur - 440013
వెబ్‌సైట్: www.moil.nic.in

సీజనల్ వ్యాధులపై భద్రాచలంలో అవగాహన

పెద్దపంజాణి : మండలంలోని భద్రాచలంలో శుక్రవారం స్థానిక పీహెచ్X సీ వైద్యాధికారి రవిశంకర్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించారు. మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని, వారానికోసారి డ్రై డేగా పాటించాలని, దోమల బారిన పడకుండా దోమతెరలను వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అమరనాథ్, శ్యాంసుందర్ బాబు, నాగరాజు, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల వైద్యం కోసం దాతల వితరణ



బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లెలో అనారోగ్యంతో ఉన్న టైలర్ ఆనంద్ కుమారులు సాయి హేమంత్X (7), దినేష్ కుమార్ (2) చిన్నారుల వైద్యం కోసం దాతలు ఆపన్నహస్తం అందిస్తున్నారు. ఈ నెల 14న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి స్పందించి చిన్నారులను ఆదుకోవడానికి దాతలు ముందుకొస్తున్నారు. బెంగుళూరులో స్థిరపడిన బైరెడ్డిపల్లెకు చెందిన గోపాల కృష్ణ రూ.5 వేలు, ఆదినారాయణ మూర్తి రూ.5 వేలు ఆర్థిక సాయం ఇవ్వడంతో శుక్రవారం వాసవి ఫౌండేషన్X ప్రతినిధులు కరుణాకర్, ప్రసన్నకుమార్ ఆ చిన్నారుల తల్లిదండ్రులకు అందజేశారు. పలమనేరుకు చెందిన శేగు రాఘవయ్యశెట్టి రూ.వెయ్యి అందించారు.

ఎంపీపీచే ఎంఆర్ టీకాలు ప్రారంభం

పలమనేరు : పట్టణంలోని శారద పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు తట్టు, రూబెల్లా టీకాలు వేసే కార్యక్రమాన్ని మండల అధ్యక్షురాలు గీత ప్రారంభించారు. పాఠశాలలోని 1141 మంది విద్యార్థులకు స్థానిక వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జున రెడ్డి, పర్యవేక్షకులు కళ్యాణి, లక్ష్మీపతి, జయశంకర్, షమీమ్, ఏఎన్X ఎంలు టీకాలు వేశారు. పాఠశాల నిర్వాహకులు కృష్ణారెడ్డి, పుష్పలత, జగదీష్, అంగన్X వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

బాలిక వివాహానికి అడ్డుకట్ట

పలమనేరు : మున్సిపాలిటీ పరిధిలో ఓ బాలిక (16) వివాహం ఆగింది. బాలిక తల్లిదండ్రులు ఆ బాలికకు వివాహం జరిపించేందుకు నిశ్చితార్థం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి, జనవికాస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ప్రమీల, జువెనెల్ సెల్ సిబ్బంది వారి వద్దకు వెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చారు. బాల్య వివాహం నేరమని, బాల్య వివాహం చేయడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. దీంతో వారు మరో రెండేళ్లు వివాహం జరిపించమని లిఖిత పూర్వకంగా రాసిచ్చారు.

నేటి నుంచి సంకల్ప సిద్ధి

పలమనేరు : ఈ నెల 19, 20వ తేదీల్లో నిర్వహించే సంకల్ప సిద్ధి గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీడీవో హర్మత్X విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామ పంచాయతీ తీర్మాణాలను ఈ నెల 21, 22 తేదీల్లో మండల పరిషత్X కార్యాలయానికి కార్యదర్శులు అందజేయాలన్నారు. ఈ సమావేశాల్లో పేద రహిత, చెత్తరహిత, అవినీతి రహిత, ఉగ్రవాద రహిత, కులతత్వ రహిత, మతతత్వ రహిత అంశాలపై చర్చించాల్సి ఉంటుందన్నారు.


హెచ్X ఐవీ, టీబీ వ్యాధులపై అవగాహన

బంగారుపాళ్యం : మండలంలోని ఆండారెడ్డిపల్లెలో హెచ్X ఐవీ, టీబీ వ్యాధులపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీటీసీ కౌన్సిలర్ బాబు మాట్లాడుతూ హెచ్X ఐవీ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యాధి నిర్ధారణ, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చికిత్స, ఖరీదైన మందులను గురించి వివరించారు. రెండు వారాలకు మించి పొడిదగ్గు ఉన్నట్లైతే క్షయ వ్యాధిగా అనుమానించి గల్ల పరీక్ష ద్వారా నిర్ధారణ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీటీసీ ల్యాబ్ టెక్నీషియన్X గాంధీరెడ్డి, సంఘమిత్ర స్వప్న, ఆశ వర్కర్ మునెమ్మ, అంగన్X వాడీ వర్కర్ విజయకుమారి పాల్గొన్నారు.

నీతి పద్యాల పుస్తకాల పంపిణీ

బైరెడ్డిపల్లె : కమ్మనపల్లె ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసినాథం నాయుడు నీతి పద్యాల పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు తెలుగు భాషపై మంచి పట్టు సాధించాలన్నారు. ప్రిన్సిపాల్ వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హంద్రీ-నీవా కాలువకు జలకళ



శాంతిపురం : కుప్పం కెనాల్‌లో జలకళ సంతరించుకుంది. హంద్రీ-నీవా కాలువలో వర్షపు నీరు పొంగి పొర్లుతోంది. ఆ జలకళను చూసేందుకు చుట్టు పక్కల పల్లెల నుంచి ప్రజలు భారీగా తరలి వచ్చారు. నాలుగైదు రోజుల నుంచి కురిసిన వర్షాలకు రెండు మూడు కిలో మీటర్ల పొడవున హంద్రీనీవా కాలువలో నీరు చేరింది. సంతూర్ సమీపంలో కాలువ నిలుపుదల చేశారు. అక్కడ కాలువలో నీరు పొంగి పొర్లుతోంది. దీంతో ప్రజల్లో ఆనందం కన్పించింది.

ప్రైవేటు డెయిరీల మాయాజాలం

పాడి రైతుల గోడు పట్టించుకోని ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు



ఓ ఇంటి వద్ద పాలు సేకరిస్తున్న వ్యాపారులు

పలమనేరు : సహకార రంగంలోని చిత్తూరు డెయిరీ మూతబడడంతో ప్రైవేటు డెయిరీలు పుట్ట గొడుగుల్లా పుట్టుకొచ్చాయి. వీటి మాయాజాలంతో రెండు దశాబ్దాలుగా జిల్లాలో పాడి రైతులు దోపిడీ కి గురవుతున్నా అటు ప్రభుత్వం గాని ఇటు స్థానిక శాసన సభ్యులు గాని పట్టించుకోక పోవడంతో పాడి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పడమటి మండలాల్లో వర్షాభావ పరిస్థితులతో చాలీచాలనీ నీటితో భూగర్భ జలాలు అడుగంటి పోతున్న నేపథ్యంలో రైతులు పాడి ఆవులపై ఆధార పడి జీవనం సాగిస్తున్నారు. అయితే ప్రైవేటు డెయిరీల యాజమాన్యాలు సిండికేట్ అయి ధరల ను నియంత్రిస్తున్నాయి. ఏటా పాడి ఆవుకు రైతులు కొనుగోలు చేసే గానుపిండి, బూసా, మెంతు పొట్టు లాంటి ధరలు విపరీతంగా పెరుగుతున్నా పాల ధర మాత్రం పెంచకుండా డెయిరీలు రైతులను దోచుకుంటున్నాయి. ముఖ్యంగా వేసవి లో పాల దిగు బడి తగ్గినప్పుడు నామమాత్రంగా కూడా ధరలు పెంచని డెయిరీలు వర్షాలు ప్రారంభం కాగానే పాల దిగుబడి పెరగడంతో ఎంతో కొంత చేతికందు తుందన్న ఆశపడిన పాడి రైతుకు నిరాశే మిగులు తోంది. లీటరు పాలకు రూ.3 నుంచి రూ.4 తగ్గించేస్తున్నారు. లీటరు పాలకు రూ.25 నుంచి గరిష్ఠంగా రూ.27 మేరకు, కొందరికి రూ.28 మేరకు చెల్లిస్తున్నారు. అయితే ఇదే డెయిరీలు విక్రయ ధరలు మాత్రం పెంచు కుంటూనే పోతున్నాయి. లీటరు పాలు రూ.40 చొప్పున విక్రయిస్తున్నారు. రైతుల నుంచి సేక రించిన పాలలో కొవ్వు పదార్థాలు వేరు చేస్తారు. ఇలా వేరు చేసిన పాలు నీళ్లను తలపిస్తుంటాయి. అటువంటి పాలకు పౌడర్లు కలిపి టోన్డు మిల్క్ అంటూ ప్రజలకు విక్రయిస్తున్నారు. లీటరు పెరుగు రూ.44 నుంచి రూ.48లకు విక్రయిస్తున్నారు. పలమనేరు నియోజకవర్గ పరిధి లో దాదాపు ఎనిమిది ప్రైవేటు డెయిరీలు ఉన్నాయి. ఇందులో కొన్ని సరిహద్దులో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కూడా పాలను సేకరిస్తున్నాయి. జిల్లా నుంచి పాలను కర్ణాటక రాష్ట్రంలోని ముళబాగల్, కోలార్, బెంగుళూరు, బళ్లారి వంటి పట్టణాలకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. కర్ణాటకలో కొనుగోలు చేసే పాలకు కనిష్ఠంగా లీటరుకు రూ.30 చెల్లించడంతోపాటు పాల విక్రయ ధరను కూడా లీటరు రూ.38కు విక్రయిస్తున్నారు. ఉదాహరణకు పలమనేరు పట్టణంలో విక్రయించే ధర కంటే బెంగుళూరులో పాల ధర లీటరుకు రూ.2 చొప్పున తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. ఈ డెయిరీలన్నీ కూడా మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా రాయితీలు పొందుతున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో రోజుకు కనీసం మూడు లక్షలకుపైగా లీటర్ల పాలు ప్రైవేటు డెయిరీలు సేకరిస్తున్నాయి. కొనుగోలు ధరకు, విక్రయ ధరకు ఉన్న వ్యత్యాసం కనీసం లీటరుకు రూ.13 అంటే రోజుకు సగటున రూ.40 లక్షలు. ఇదికాక రైతుల నుంచి కొన్న పాలతో తయారు చేసే పాల ఉత్పత్తుల ద్వారా డెయిరీలు పొందే ఆదాయం మరో రూ.50 లక్షలు ఉంటుందన్నది అంచనా. ప్రభుత్వం డెయిరీల దోపిడీపై విచారణ చేపట్టేం దుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి అధ్యయనం చేస్తే పాల డెయిరీల దోపిడీ ఏ స్థాయిలో ఉందో గుర్తించవచ్చు.

ఉద్యానవన పంటల సాగు పెంచాలి

పలమనేరు : జిల్లాలో వంద శాతం సూక్ష్మ నీటి పారుదలతో 40 వేల హెక్టార్లలో ఉద్యానవన పంటల సాగు చేయించాలని నిర్ణయించామని ఇందు కోసం ఎంపీఈవోలు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉద్యానవన శాఖ ఏడీ సుబాని కోరారు. శనివారం పలమనేరులో ఎంపీఈవోలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించి ప్రజా ప్రతినిధుల సహకారంతో నీటి వనరుల లభ్యత ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేసి దరఖాస్తు ఫారాలు నింపి ఆన్X లైన్X లో పొందుపరచాలన్నారు. కూరగాయల పంటల సాగు రైతులందరినీ జంట సాళ్ల పద్దతిలో ఎత్తు బెడ్ల పద్దతిని అమలు చేసే విధంగా రైతులను ఒప్పించాలని సూచించారు. ఈ సమావేశంలో పలమనేరు ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి, ఎంపీఈవోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ ఏడీ సుబాని

'చలో విజయవాడ'ను విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న మున్సిపల్ కార్మికులు

పలమనేరు : మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన కోర్కెల సాధన కోసం ఈ నెల 22న చేపడుతున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పలమనేరు డివిజన్X కార్యదర్శి చెన్నకేశవులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పట్టణంలోని బాపూజీ ఉద్యానవనంలో మున్సిపల్ కార్మికుల చలో విజయవాడ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 279 జీవోను రద్దు చేయాలని, స్కిల్డ్, సెమి స్కిల్డ్ వర్కర్లకు జీతాలు చెల్లించాలని, కార్మికులందరినీ పర్మనెంట్ చేయాలని, పర్మనెంట్ కార్మికులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్X అధ్యక్ష, కార్యదర్శులు చిన్నబ్బ, శ్రీనివాసన్X, జాన్X ఆనంద్, పలువురు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ

పలమనేరు : మండలంలోని ముడివారి పల్లె పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం ఎంపీటీసీ సభ్యురాలు శాంతమ్మ ప్రభుత్వం అందజేసిన యూనిఫాం పంపిణీ చేశారు. ఎస్ఎంసీ ఛైర్మన్X మంజుల పాల్గొన్నారు.

గంగవరం : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం ఎంఈవో శాంతకుమారి యూనిఫాం పంపిణీ చేశారు.

బంగారుపాళ్యం : తుంబపాళ్యం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫాం అందించారు. తుంబ సర్పంచు కోదండయాదవ్, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యూపీఎస్ వితరణ

గంగవరం : పత్తికొండ ఉన్నత పాఠశాలకు రూ.25 వేలు విలువ చేసే యూపీఎస్, బ్యాటరీలను చెన్నైకు చెందిన సురేష్ వితరణ చేశారు. హెచ్ఎం శ్రీధర్‌బాబు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

జీతం పెంచమని అడిగితే
ఇవ్వాల్సిన జీతం కట్

పలమనేరు : పట్టణ సమీపంలోని ఓ గార్మెంట్స్‌లో పనిచేస్తున్న తమకు జీతం పెంచాలని కోరితే ఇవ్వాల్సిన 45 రోజుల జీతం నిలిపి వేశారని నిర్వాహకులపై హరి బాబు, మల్లికార్జున, శరవణకుమార్, హరి కృష్ణ తహసీల్దార్ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశారు. విచారించి చర్యలు తీసుకోవాలని లేబర్ అధికారులకు సూచించారు.

స్వచ్ఛ గ్రామాలకు సహకరించండి

వి.కోట : ప్రతి పల్లెను స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని ఎంపీపీ సులోచన అన్నారు. చెత్త నుంచి సంపద తయారీపై రామకుప్పం మండలానికి చెందిన సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులకు అవగాహన కల్పించారు. గ్రామస్థుల సహకారంతో తడి, పొడి చెత్తలను వేరుచేసి వర్మీ కంపోస్టు తయారు చేసి రైతులకు ఉపయోగకరంగా మార్చుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణప్ప, ఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

పంటలకు సేంద్రియ ఎరువులే మేలు

సబ్ కలెక్టర్ వెట్రీశెల్వి



మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ వెట్రిశెల్వి, ట్రైనీ కలెక్టర్ కీర్తి

శాంతిపురం : సేంద్రియ ఎరువులు, కషాయంతో పండించిన పంటలను ఆహారంగా తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సబ్ కలెక్టర్ వెట్రిశెల్వి అన్నారు. శుక్రవారం ట్రైనీ కలెక్టర్ కీర్తితో కలిసి ఆమె శాంతిపురం మండలంలో విస్తృతంగా పర్యటించారు. సంతూర్ సమీపంలో సేంద్రియ ఎరువులతో సాగు చేసిన బీర తోటను పరిశీలించి రైతుతో పంట లాభానష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ పక్కనే ఉన్న హంద్రీనీవా కాలువను పరిశీలించారు. కాలువలో జలకళ సంతరించుకోవడంతో ఆనందాన్ని రైతులతో పంచుకున్నారు. అక్కడే బిందు సేద్యాన్ని చూశారు. అనంతరం సంతూరు, దండికుప్పం, గ్రామాల్లో రైతులకు సేంద్రియ ఎరువులతో పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామస్థులు స్థానిక అధికారుల పనితీరుపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధి హామీ పథకంలో గాయపడిన వారికి ఆర్థిక సహాయం అందజేయలేదని, కూలీలకు గడ్డపారలు అందించలేదని విన్నవించారు. దీనిపై స్పందించిన ఆమె సమస్యలన్నీ పరిష్కరిస్తామని, అయితే ప్రస్తుతం వ్యవసాయ సాగుపై సమావేశం ఏర్పాటు చేశాం కావున ఆ విషయంపై చర్చించుకుందామని చెప్పారు. కానీ ప్రజలు వినకుండా అధికారులపై ఆందోళన వ్యక్తం చేస్తుంటే ఆమె అసహనానికి గురైయ్యారు. దీంతో ఆమె సభ నుంచి వెళ్ళిపోవడానికి ప్రయత్నించారు. ఇంతలో మహిళా రైతులు సభను కొనసాగించాలని వేడుకోవడంతో సభను యథావిధంగా జరిపారు. తర్వాత దండికుప్పం, సంతూరు గ్రామ సభల్లో ఆమె మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులకు అలవాటు పడాలన్నారు. పాడిపరిశ్రమపై ఆధార పడి జీవించే కుటుంబాలకు ప్రభుత్వం ఆవుల కోసం రుణ సదుపాయం కల్పిస్తుందన్నారు. ప్రతి రైతు ఆర్థికంగా ఎదగాలన్నది ప్రభుత్వం సంకల్పమన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, తహసీల్దార్ శ్రీనివాసులు, రెస్కో డైరెక్టర్ విజయకుమార్, రెస్కో మాజీ చైర్మX చక్రపాణి రెడ్డి, ఏపీడీ చెన్న కేశవులు, ఏపీఎం లావణ్య, పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ గంట్లప్ప, సర్పంచX వెంకటరమణ, వైస్ సర్పంచX శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం



కుప్పం : అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరమని కుప్పం అగ్నిమాపకాధికారి రాజు అన్నారు. పట్టణంలోని అగ్నిమాపక శాఖ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ద్రావిడ విశ్వవిద్యాలయం ఎంఎస్‌డబ్ల్యూ విద్యార్థులకు అగ్నిమాపక ప్రమాదాలు- నివారణ అనే అంశంపై అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదాలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒక వేళ అగ్నిప్రమాదాలు సంభవిస్తే పాటించాల్సిన నివారణ పద్ధతులు గురించి వివరించారు. వంట గ్యాస్ వాడకంలో మెలకువలను తెలిపారు. అగ్నిమాపక సిబ్బంది వేణుశెట్టి, రఘుపతి, కేశవ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

డీకేపల్లె చెరువు వద్ద వరుణ జపం



కుప్పం : కుప్పం సమీపంలోని దళవాయికొత్తపల్లె చెరువులో శుక్రవారం వరుణ జపం జరిగింది. ఇటీవల కుప్పం నియోజకవర్గంలో వానలు బాగా పడుతున్నాయి. చెరువులు, వాగులు, వంకలు నిండుతున్నాయి. వరుణ దేవుడు కరుణించినందుకు కృతజ్ఞతగా డీకేపల్లె చెరువులో శుక్రవారం వేద విజ్ఞాన పరిషత్తు, ప్రసన్న దేవీపీఠం ఆధ్వర్యంలో వరుణ జపం నిర్వహించారు. మహిళలు వరుణదేవునికి పొంగళ్లు పెట్టారు. దేవీ స్తుతి, వరుణ స్తుతి, సహస్రనామ పారాయణం చేశారు. ఇలాగే తమను కరుణిస్తూ ఉండమంటూ 'వరుణ వృష్టిం దేహి' అంటూ ప్రార్థించారు. వేద బ్రహ్మ బాల సుబ్రహ్మణ్య శాస్త్రి, ప్రసన్న దేవీపీఠం వ్యవస్థాపకులు బాబీ పర్యవేక్షణలో జరిగిన ఈ వరుణ జపం, పూజల్లో అష్టిస్వామి, రాజేశX శర్మ, మహిళలు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

గుడుపల్లె : ట్రాక్టర్ డ్రైవర్లు ఇష్టానుసారంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తప్పవని సీఐ రాజశేఖర్ హెచ్చరించారు. శుక్రవారం శెట్టిపల్లెలో ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఇసుక ప్రభుత్వ భవనాలకు, కట్టడాలకు మాత్రమే రవాణా చేయాలని సూచించారు. రవాణా చేసేటప్పుడు పర్మిట్‌లు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. డ్రైవర్లు లైసెXన్స కలిగి ఉండాలని, మద్యం తాగి వాహనాలను నడపరాదన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం డ్రైవర్ల చేత ప్రమాణాలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ భాస్కర్, ఏఎస్‌ఐ అశోక్, పరమేశX పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

వి.కోట : ఇళ్ళ నిర్మాణంలో పారదర్శకంగా వ్యవహరించాలని వైస్ ఎంపీపీ గోపి అన్నారు. శుక్రవారం కొంగాటం పంచాయతీలో ఎన్టీఆర్ గృహకల్ప కింద ఇళ్లు మంజూరైన 55 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి సోము, రెస్కో డైరెక్టర్ చంద్రారెడ్డి, సింగిల్ విండో వైస్‌చైర్మన్ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్ పోస్టర్ల ఆవిష్కరణ



రామకుప్పం : పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఏపీ కాంట్రిబ్యూటరీ పింఛX స్కీం ఎంప్లాయిస్ అసోసియేషX సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో మిలీనియమ్ మార్చ్ నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన ప్రచార పోస్టర్లను రామకుప్పంలో శుక్రవారం ఏపీసీపీఎస్‌ఇ జిల్లా సహాధ్యక్షుడు శ్రీధర్‌కుమార్ ఆవిష్కరించారు.

ఆర్థిక స్వావలంబన కోసమే

కార్పొరేషX రుణాలు





మాట్లాడుతున్న జడ్పీటీసీ రాజ్‌కుమార్, శాంతిపురంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

కుప్పం: ప్రతి నిరుపేద కుటుంబమూ ఆర్థిక స్వావలంబన సాధించాలనే లక్ష్యంతోనే టీడీపీ ప్రభుత్వం కార్పొరేషX రుణాలు మంజూరు చేస్తోందని జడ్పీటీసీ రాజ్‌కుమార్ అన్నారు. ఎస్సీ కార్పొరేషX రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఆయా బ్యాంకర్లు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. అంతకుముందు జడ్పీటీసీ మాట్లాడుతూ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీడీవో రామచంద్ర మాట్లాడుతూ కార్పొరేషX రుణాలకు అర్హులైన అభ్యర్థులను బ్యాంకర్లు ఎంపిక చేస్తారని చెప్పారు. ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ముందుగా ప్రకటించినా బ్యాంకర్లు 11.45 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించే ఎంపీడీవో సమావేశపు హాలుకు చేరుకున్నారు. సమావేశంలో చీలేపల్లె వైస్ సర్పంచి మురుగేశX, కొత్తపేట ఎంపీటీసీ కృష్ణX తదితరులు పాల్గొన్నారు.

శాంతిపురం : మండల సచివాలయంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ-297, ఎస్టీ-31, కాపు-159, మైనారిటీ-222 దరఖాస్తులు అందగా వారందరికీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శకుంతల, వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మX నాగరాజు, ఎంపీడీవో సత్యనారాయణ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

నిరుపయోగ బోరు బావులను గుర్తించండి

పెద్దపంజాణి : మండలంలో నిరుపయోగ బోరు బావులను గుర్తించి ప్రమాదాలను నివారించాలని ఎస్‌ఐ రాజశేఖర్ సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వీఆర్‌వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు, అంగనX వాడీ కార్యకర్తలతో సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి ప్రతి ఒక్కరికీ నిరుపయోగ బోరుబావులపై అవగాహన కల్పించారు. నిరుపయోగ బోరు బావుల వలన ఎందరో చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. రైతులకు అవగాహన కల్పించి నిరుపయోగ బోరు బావులను పూడ్చడానికి చర్యలు తీసుకోవాలన్నారు. వాహనదారులకు రహదారి నియమాలు వివరించి ప్రమాదాలను నివారించాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సురేంద్ర, ఎంపీడీవో వెంకటరత్నం, ఎస్‌ఐ రాజశేఖర్ వీఆర్‌వోలకు, కార్యదర్శులకు హెల్మెట్లు అందించారు.

నోటు పుస్తకాల పంపిణీ

శాంతిపురం : మండలంలోని 64-పెద్దూరు పాఠశాలలో శుక్రవారం దాతలు అందించిన నోటు పుస్తకాలు, పెన్నులు, ప్లేట్లు విద్యార్థులకు అందజేశారు. పెద్దూరు గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ తన కుమార్తె రమ్య జ్ఞాపకార్థం పేద విద్యార్థులకు విద్యా సామగ్రి విరాళంగా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంఈవో కృష్ణయ్య పాల్గొన్నారు.

రైతులకు జిప్సం పంపిణీ

శాంతిపురం : మండలంలోని సంతూరు, దండికుప్పం గ్రామాల్లో ఎస్సీ రైతులకు చంద్రన్న రైతు క్షేత్రం పథకం ద్వారా వంద శాతం సబ్సిడీతో శుక్రవారం జిప్సం పంపిణీ చేశారు. ఎంపీపీ పుష్ప, జడ్పీటీసీ శకుంతల మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో అధికారులు ఏవో అప్పోజీ, ఏఈవో మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

4900 మందికి ఎంఆర్ టీకాలు

రామకుప్పం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇప్పటివరకు 4900 మంది చిన్నారులకు ఎమ్మార్ టీకాలు వేసినట్లు వైద్యాధికారి అల్తాఫ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధి రాజుపేటలో పాఠశాల విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టీకాల కార్యక్రమం సెప్టెంబర్ వరకు కొనసాగుతుందన్నారు.

సినిమాగైడ్

శ్రీమహాలక్ష్మి	:	దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్	:	ఫిదా
ఎస్ఆర్ఎం	:	నిన్నుకోరి
మురుగన్	:	మాయామాల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.



మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛనX , మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

4 పాఠశాలలకు జాతీయ అవార్డులు

- స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ అవార్డులు
- పాఠశాలకు రూ.50 వేల నగదు బహుమానం
- వచ్చేనెల 1న ఢిల్లీలో ప్రధాని చేతుల మీదుగా పంపిణీ



కురబలకోట కస్తూరిబా విద్యాలయం

చిత్తూరు సిటీ: జిల్లాలోని నాలుగు పాఠశాలలు జాతీయస్థాయి అవార్డుకు ఎంపికయ్యాయి. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ విద్యాలయ పురస్కార్ పేరిట వీటిని అందజేయనుంది. సెప్టెంబర్ ఒకటిన ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆయా పాఠశాలలకు పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, విద్యాప్రమాణాలు, మౌలిక వసతుల ఏర్పాటు తదితర అంశాలను ప్రామాణికంగా తీసుకుని అవార్డులకు ఎంపిక చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం ఈ ప్రక్రియను చేపట్టింది. ఎంపికైన ప్రతి పాఠశాలకు రూ.50వేల నగదు బహుమతి, ఆయా పాఠశాల హెచ్ఎం లేదా టీచరుతోపాటు ఒక విద్యార్థికి ప్రతిభా అవార్డును అందజేయనున్నారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 21 పాఠశాలలు అవార్డులకు ఎంపికయ్యాయి. కాగా పశ్చిమ గోదావరి మొత్తం జిల్లా జాతీయస్థాయి అవార్డుకు ఎంపికవడం విశేషం.

అవార్డుకు ఎంపికైన పాఠశాలలివే...

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని నెహ్రూనగర్ ఉర్దూ మున్సిపల్ హైస్కూల్, కురబలకోట కస్తూరిబా విద్యాలయం, పుత్తూరు మండలం చిన్నబ్బనాయుడుకండిగ ప్రాథమిక పాఠశాల, సోమల మండలం గంగిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల జాతీయస్థాయి అవార్డుకు ఎంపికయ్యాయి. ఈ మేరకు శుక్రవారం న్యూఢిల్లీ నుంచి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సమాచారం అందింది.

వైద్య రంగంలో నర్సుల పాత్ర కీలకం

- పద్మావతమ్మ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వరలక్ష్మి
- ముగిసిన రాష్ట్ర స్థాయి నర్సుల సదస్సు

తిరుపతి (అన్నారావు సర్కిల్): వైద్యరంగంలో విస్తృత సేవలందిస్తున్న నర్సు వృత్తి ఎంతో కీలకమైందని పద్మావతమ్మ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ వరలక్ష్మి అన్నారు. ఎస్వీ మెడికల్ కళాశాల ఆవరణలోని డాక్టర్ కేవీ కృష్ణమూర్తి కళ్యాణ మండపంలో రెండ్రోజులుగా జరుగుతున్న 27వ రాష్ట్ర స్థాయి నర్సు వృత్తి నిపుణుల సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ నర్సు వృత్తిలో శిక్షణ పొందిన విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలన్నారు. ట్రైనX్డ నర్సెస్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (టీఎన్ఏఐ), స్టేట్ నర్సెస్ అసోసియేషన్ (ఎస్ఎస్ఏ) సంయుక్తంగా నిర్వహించిన ఈ సదస్సులో టీఎన్ఏఐ నేతలు బి.వళ్ళి, డాక్టర్ ఇందిర, ఏపీడీడీ నర్సింగ్ ప్రొఫెసర్ వేదమణి, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీ రమణయ్య, ఏపీ నర్సింగ్ కళాశాలలు, పాఠశాల సంఘం ఉపాధ్యక్షుడు వై.ప్రవీణ్, నర్సింగ్ సంఘాల నేతలు అలిమేలమ్మ, అనసూయ ప్రసంగించారు. నర్సింగ్ వృత్తిలో ఆధునిక సాంకేతికతపై విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 48 నర్సింగ్ కళాశాలలు, పాఠశాలలకు చెందిన రెండువేల మంది నర్సింగ్ వృత్తి శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు హాజరయ్యారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వివరాలను అప్‌డేట్ చేయండి

వైద్య, ఆరోగ్య శాఖ డీడీ శంకర్‌బాబు

చిత్తూరు టౌన్: జిల్లావ్యాప్తంగా ఎంఆర్ వ్యాక్సిన్ నిర్వహణకు సంబంధించి రోజువారీ వివరాల నివేదికను ట్యాబ్‌ల్లో అప్‌డేట్ చేయాలని వైద్య, ఆరోగ్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ శంకర్‌బాబు ఆదేశించారు. శుక్రవారం ఆయన విజయవాడ నుంచి వైద్యశాఖ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీడీ మాట్లాడుతూ వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఎంఆర్ వ్యాక్సిన్‌పై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ తీసుకున్న పిల్లల ఫొటోలను ఏఎన్ఎంలు అప్‌డేట్ చేయాలన్నారు. హెచ్ఎంలు, అంగన్‌వాడీ టీచర్ల ద్వారా వ్యాక్సిన్ పంపిణీ నివేదికను సిద్ధం చేయించాలని సూచించారు. రోజువారీ పిల్లల సంఖ్య తదితర వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ఎంఆర్ వ్యాక్సినేషన్‌పై శనివారం మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి తెలిపారు. పీహెచ్‌సీల వైద్యాధికారుల, ఏఎన్ఎంలు తప్పక హాజరు కావాలని కోరారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా క్షయ నివారణాధికారి డాక్టర్ రమేష్‌బాబు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రామ్‌నారాయణరెడ్డి, ఎస్‌వో రమేష్‌రెడ్డి, డీపీవో రామ్మోహన్, డెమో నిర్మల, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.30,280
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,795
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.42.60

మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	310.00
గరిష్ఠం	395.00
సగటు	365.69


టమోటా ధరలు

మొదటి రకం

కనిష్ఠం	32.00
గరిష్ఠం	44.00

రెండో రకం

కనిష్ఠం	18.00
గరిష్ఠం	30.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	390.00
చెన్నై	: 397.00



కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

రుణాలను మాఫీ చేయకుంటే రైతులే ప్రభుత్వాన్ని కూల్చుతారు

రైతు సంఘం నేతల ధర్నా


చిత్తూరు రూరల్: రైతుల రుణాలను మాఫీ చేయకుంటే అన్నదాతలే ప్రభుత్వాన్ని కూల్చుతారని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.వెంకయ్య, నరసింహులు హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఆ సంఘ నేతలు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. అయితే ఆయన అధికారంలోకి వచ్చాక రుణ మాఫీ చేయకుండా రైతుల ఆత్మహత్యలకు కారణమవుతున్నాడని విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధరల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలంటూ జేసీ పీఎస్ గిరీషాకు వినతిపత్రాన్ని అందజేశారు. ధర్నాలో రైతు సంఘం నాయకులు మనోహర్‌రెడ్డి, ఉమాపతి నాయుడు, సుదర్శన్ నాయుడు, రాజశేఖర్, నాగరాజు, మునిరత్నం తదితరులు పాల్గొన్నారు.

24లోగా అడ్మిషనX ఫీజు చెల్లించండి

తిరుపతి (విద్య): తిరుపతిలోని శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉన్న బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్రంలో డిగ్రీ చేరదలచిన విద్యార్థినులు ఈనెల 24లోపల ఆన్‌లైన్ ద్వారా అడ్మిషన్ ఫీజులు చెల్లించాలని కో- ఆర్డినేటర్ కె.మహదేవమ్మ తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం చేరే విద్యార్థులు ఈ ఫీజు చెల్లించాలన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.01 కోట్లు

తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ. 3.01 కోట్ల ఆదాయం లభించింది. గురువారం వచ్చిన కానుకలను శుక్రవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ పథకాలకు శుక్రవారం పలువురు దాతలు రూ.23.61 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ.18.40 లక్షలు, విద్యాదానానికి రూ.1.21 లక్షలు, బర్డ్‌కు రూ.లక్ష, ప్రాణదానానికి రూ.3లక్షలు చొప్పున అందజేశారు.



సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న సీఎం చంద్రబాబు

విరజిమ్మిన ఎల్ఈడీ వెలుగులు

తిరుపతి- రేణిగుంట రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన సీఎం

తిరుపతి నగరం: తిరుపతి- రేణిగుంట మార్గంలో ఎల్ఈడీ సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను శుక్రవారం రాత్రి సీఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. రేణిగుంట మార్గంలోని టీటీడీ స్వాగత తోరణం వద్ద ఏర్పాటు చేసిన సీసీఎంఎస్ బాక్సును రాత్రి 8.50 గంటలకు ఆన్ చేయడంతో.. ఆ మార్గంలో విద్యుత్తు కాంతులు విరజిమ్మాయి. సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ప్రారంభం, ముగింపు కార్యక్రమాలు నిమిషాల వ్యవధిలోనే జరిగిపోయాయి. రేణిగుంట మార్గంలో ఎల్ఈడీ లైటింగ్ సిస్టమ్‌కు తిరుపతి నగరపాలక సంస్థ రూ.1.26 కోట్లు వెచ్చించింది. ఈ క్రమంలో 88 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి 176 ఎల్ఈడీ లైట్లను బిగించింది. తిరుపతిలో చంద్రబాబు సర్కార్ ఇదివరకే ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేసింది. తిరుపతిలో 12,333 విద్యుత్ స్తంభాలుంటే 2015 ఆగస్టు నాటికే 10,703, ఆ తర్వాత మరో 1630 ఎల్ఈడీ లైట్లు వేసింది. సెంట్రల్ లైటింగ్ స్తంభాలు 274 ఉంటే.. 548 లైట్లను వేసింది. దీంతో తిరుపతి నగర పాలక సంస్థకు వీధి దీపాల విద్యుత్తు బిల్లుల భారం నెలకు రూ.6.71 లక్షల వరకు తగ్గింది. మరోవైపు టీటీడీ కూడా తిరుపతిలో సెంట్రల్ లైటింగ్ కింద 953 స్తంభాలకు 1906 ఎల్ఈడీ లైట్లను, మరో 14 హైమాస్ట్ లైట్లను వేసింది.

సీఎంకు ఘన స్వాగతం

ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సుగుణ, తుడా చైర్మన్ జి.నరసింహయాదవ్, నగరపాలక సంస్థ కమిషనరు హరి కిరణ్ తదితరులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బీఎల్ సంజయ్, దంపూరు భాస్కర్, ఈవీ సతీశ్ కుమార్, కంకణాల రజినీకాంత్ నాయుడు, నీలం బాలాజీ, తిరుపతి నగరపాలక సంస్థ కార్యదర్శి బాలస్వామి, ఎస్ఈ సుధాకర రావు, ఈఈ జానీ, ఏఈ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోనులో బిజీ బిజీ

రేణిగుంట మార్గంలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను సీఎం చంద్రబాబు ప్రారంభిస్తారన్న సమాచారం తెలియడంతో స్థానికులు ఆసక్తిగా ఎదురు చూశారు. వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత రాత్రి 8.50 గంటలకు సీఎం చేరుకున్నారు. వెంటనే ఆయన కారు దిగకుండా సెల్‌ఫోన్‌లో బిజీగా గడిపారు. ఫోనులో మార్గనిర్దేశం చేస్తున్నట్టుందంటూ చంద్రబాబు హావభావాలను గమనించిన జనం చర్చించుకోవడం గమనార్హం.

రాకపోకలకు ఆంక్షలు పెద్దగా లేవు

వీఐపీలు వచ్చారంటే ట్రాఫిక్ మళ్లించేయడం.. లేదంటే చాలాసేపు రాకపోకలు నిలిపేయడం సర్వసాధారణం. సీఎం పర్యటనలో దీనికి భిన్నంగా జరిగింది. సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ప్రారంభించడానికి సీఎం చంద్రబాబు వచ్చే కొన్ని నిమిషాల వరకు రేణిగుంట మార్గంలో వాహనాల రాకపోకలు కొనసాగాయి. రేణిగుంట నుంచి తిరుపతికి వచ్చే మార్గంలో రాకపోకలకు ఇబ్బంది తలెత్తలేదు. తిరుపతి నుంచి రేణిగుంటకు వెళ్లే మార్గాన్ని మాత్రం చివరి నిమిషాల్లో కాసేపు ఆపేశారు. ముఖ్యమంత్రి బయలు దేరిన తర్వాత మాత్రం కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

అట్టహాసంగా ప్రమాణం

ఏపీ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టరుగా సిపాయి సుబ్రహ్మణ్యం



మంత్రి కామినేని శ్రీనివాస్, సిపాయి సుబ్రహ్మణ్యంలకు సన్మానం

తిరుపతి (జీవకోన): ఆంధ్రప్రదేశ్ వైద్యసేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టరుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలోని ఆ సంస్థ ప్రధాన కార్యాలయంలో సిపాయి సుబ్రహ్మణ్యంచేత మంత్రి కామినేని శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఈ సంస్థ ద్వారా ఏడాదికి రూ.300 కోట్ల విలువైన ఔషధాలను రాష్ట్రంలోని ప్రభుత్వ బోధన, జిల్లా, ప్రాథమిక వైద్యశాలలు, ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. వైద్యశాలల భవన నిర్మాణాలు, వైద్య పరికరాల సేకరణ, సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే ఔషధాలు, పరికరాల సరఫరా, సేకరణ విధానాల్లో సమూల మార్పులు చేపట్టి నాణ్యమైనవాటిని తగిన సమయంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. వైద్యఆరోగ్యశాఖకు నిధులు పెంచి.. వాటిని సద్వినియోగం చేసేందుకు సీఎం చంద్రబాబు తగిన మార్గదర్శకాలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ నూతన అధ్యక్షుడు లక్ష్మీపతి, సభ్యుడు నారాయణరావు, ఉపాధ్యక్షుడు ఎండీ గోపీనాథ్, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాజారావు, ఈడీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల పనులు వేగవంతం చేయండి

- శ్రీవారి బ్రహ్మోత్సవాల నాటికి శంకుస్థాపనలు జరగాలి
- అధికారులకు సీఎం ఆదేశం



అధికారులతో సమీక్షిస్తున్న చంద్రబాబు

ఆంధ్రజ్యోతి, తిరుపతి: జాతీయ రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. శుక్రవారం రాత్రి పది గంటలకు తిరుపతి పద్మావతి అతిథి గృహంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరునగరి వేదికపై నుంచి తాను ఇచ్చిన జాతీయ రహదారుల విస్తరణ హామీపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. వైకుంఠమాల రహదారికి సంబంధించిన పనులను ప్రగతిని ఆరా తీశారు. కరకంబాడి, కపిలతీర్థం వద్ద ఫ్లై ఓవర్లు నిర్మించడానికి టీటీడీ అటవీ శాఖ నుంచి అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని నేషనల్ హైవేస్ అధికారులు తెలిపారు. వెంటనే అనుమతులు మంజూరు చేయాలని టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌ను సీఎం ఆదేశించారు. రంగంపేట నుంచి కపిలతీర్థం మీదుగా కరకంబాడివరకు కొండ దిగువభాగంలో కొత్త రోడ్డు నిర్మాణంపై అధికారులతో చంద్రబాబు వివరంగా సమీక్షించారు. ఈ రోడ్డు నిర్మాణం జరిగితే తిరుపతి నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందన్నారు. నిర్మాణానికి అవసరమైన ఫారెస్ట్ క్లియరెన్స్ పనులను నవంబరులోగా పూర్తి చేయాలన్నారు. ఒకవేళ అనుమతులు కష్టమయ్యే పరిస్థితులు ఎదురైతే.. లీలామహల్ సర్కిల్ నుంచి విమానాశ్రయం వరకు ఎనిమిది లేన్ల రోడ్డు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బెంగళూరు-చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే 80 కిలోమీటర్లు పొడవులో 41 గ్రామాలు కలుస్తాయన్నారు. ఇందుకు సంబంధించిన భూ సేకరణ పనులను దాదాపుగా పూర్తి చేశామని కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు.

ఏర్పేడు మార్గంపై చర్చ

ఇటీవల ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన ఏర్పేడు రోడ్డును విస్తరించే విషయమై అధికారులతో సీఎం చర్చించారు. తిరుపతి విమానాశ్రయం నుంచి శ్రీకాళహస్తి వరకు నాలుగు లేన్ల రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అలాగే తిరుపతి-మదనపల్లె నాలుగు లేన్ల రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన భూసేకరణ వంద రోజుల్లో పూర్తి చేయాలన్నారు. నాయుడుపేట- చిత్తూరు ఆరు లేన్ల రోడ్డు, పూతలపట్టు పీలేరు నాలుగు లేన్ల రోడ్డు పనులకు ఎస్టిమేట్లు తయారు చేయాలన్నారు. కుప్పం, వి.కోట, కృష్ణగిరి రహదారి పనులను పురోగతిని సమీక్షించారు. తిరుపతి వైకుంఠమాల, తిరుపతి-మదనపల్లె, విమానాశ్రయం- ఏర్పేడు-శ్రీకాళహస్తి రోడ్ల పనులకు త్వరలో పునాది రాయి వేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే సమయానికి ఈ పనులకు శంకుస్థాపనలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో హంద్రీ- నీవా కాలువ పనులను వేగవంతం చేసి ఉద్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులకు సూచించారు. నీరు- ప్రగతి, చెక్ డ్యామ్ పనులు, కుప్పంలో ఇటీవల తన పర్యటనలో సూచించిన చెక్‌డ్యామ్ పనులను వేగవంతం చేయాలని జలవనరుల శాఖ ఎస్ఈని ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రద్యుమ్న, టీటీడీ ఈవో అనిల్ సింఘాల్, జేసీ గిరీషా, టీటీడీ జేఈవో పోలా భాస్కర్, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరికిరణ్, మదనపల్లె, తిరుపతి సబ్ కలెక్టర్లు నిషాంత్‌కుమార్, సెల్వి, ట్రైనీ కలెక్టర్ కీర్తి, జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు నాయుడు, ఎమ్మెల్యేలు సుగుణ, సత్యప్రభ, ఆదిత్య, ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

జిల్లా త్రోబాల్ జట్ల ఎంపిక

తిరుపతి (క్రీడలు): చిత్తూరు జిల్లా త్రోబాల్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతిలోని ఎస్‌పీజేఎన్ఎం హైస్కూల్‌లో జూనియర్ బాలబాలికల త్రోబాల్ జిల్లా జట్లను ఎంపిక చేశారు. ఈ ఎంపికలో జిల్లాలోని పలు మండలాల నుంచి 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ పి.నవీన్‌కుమార్ రెడ్డి, జైన్ అకాడమీ అధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి కిరణ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మిల సమక్షంలో జిల్లా జట్ల ఎంపిక జరిగింది. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 20 నుంచి విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల త్రోబాల్ పోటీల్లో పాల్గొంటారు. ఈ ఎంపికల్లో పీఈటీలు విజయకుమారి. ప్రసన్నకుమారి, గోపి, రెహ్మాన్, సంజీవ్ పాల్గొన్నారు.

ఎంపికైన క్రీడాకారులు

బాలికల జట్టుకు సుశీల, తులసి, సారంగ, వర్ష, నందిని, పవిత్ర, సుప్రజ, కిరణ్మయి, వర్షిణి, హితోషిణి, నిత్యశ్రీ, పింకీ ఎంపికయ్యారు. అలాగే, బాలుర జట్టుకు రాకేష్, దినేష్, హరీష్, యాగంటి , వంశీనాయక్, నగేష్‌నాయక్, అఖిల్, విజయదుర్గాప్రసాద్, పవన్, బాలాజీ మహేష్, లీలాకుమార్, రూపేష్‌కుమార్, యశ్వంత్, కమల్, వెంకటేష్, ఉదయ్ ఎంపికయ్యారు.



ఎంపికైన జిల్లా త్రోబాల్ జట్టు

స్టిల్ లైఫ్

నేడు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



పరుగెత్తే నగరంలో
పడిలేచే కెరటాల్లా
జీవితం సాగుతుంది.
కష్టం, సుఖం,
సంతోషం, సంబరం..
సమస్త జీవన దృశ్యాలూ
నగరం ఒడిలో
ఒదిగిపోతాయి. కాలం
కదిలిపోతుంది.
కెమెరాలో బందీ అయిన
దృశ్యం మిగిలిపోతుంది.

ఫొటోలు: ఇస్మాయిల్ షేక్









ఫొటో: ఎం.శివయ్య







ఫొటో: శివకుమార్

'గల్లా' ఇంట రిసెప్షన్ వేడుక

తిరుపతి సమీపం కరకంబాడిలోని అమరరాజా ఆడిటోరియంలో శుక్రవారం రాత్రి జరిగిన మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, అమరరాజా సంస్థల ఛైర్మన్ రామచంద్రనాయుడుల మనవడు.. డాక్టర్లు రమాదేవి, వరప్రసాద్‌ల కుమారుడు విక్రమాదిత్య, అంకిత వివాహ రిసెప్షన్ వేడుకలకు నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో ఎంపీ గల్లా జయదేవ్, ఇతర కుటుంబసభ్యులు, ఎమ్మెల్యే సుగుణ, ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తదితరులు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎం చంద్రబాబు





సీఎం చంద్రబాబు, తెలంగాణ విపక్ష నేత జానారెడ్డి, చిత్తూరు ఎంపీ శివప్రసాద్



రిసెప్షన్ కు హాజరైన శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు దంపతులు



నూతన దంపతులకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్

ముక్కంటి ఆలయ రాజగోపురం

చుట్టూ సుందరీకరణ



శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ రాజగోపురం చుట్టూ సుందరీకరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. శ్రీకృష్ణదేవరాయలు నిర్మించిన రాజగోపురం కూలిపోవడంతో... నవయుగ నిర్మాణ సంస్థ వారు సుమారు రూ,50 కోట్లు వెచ్చించి పునర్నిర్మాణం చేసిన సంగతి తెలిసిందే. గోపురం చుట్టూ ఉన్న ఖాళీ స్థలంలో సుందరీకరణ పనులను కూడా నవయుగ సంస్థే చేపట్టింది. ముక్కంటి దర్శనం కోసం వచ్చే భక్తులు ఇక్కడ కొంతసేపు సేద తీరే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు నవయుగ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తెలిపారు. రాజగోపురాన్ని శ్రీకాళహస్తి క్షేత్రానికి ప్రత్యేక ఆకర్షణగా ఉండేటట్లు చేస్తామని వారు అంటున్నారు.



డంపింగ్‌యార్డు పనులు వేగవంతం చేయండి

శ్రీరంగరాజపురం: ప్రతి పంచాయతీలో డంపింగ్‌యార్డు పనులు వేగవంతం చేయాలని జిల్లా మానిటరింగ్ అధికారి రాధమ్మ అన్నారు. శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు క్రాస్‌లో రూ.4 లక్షలతో నిర్మించిన డంపింగ్‌యార్డును పరిశీలించారు. అలాగే ఉడమలకుర్తి, చిల్ల మాకులపల్లి, పుల్లూరు పంచాయతీల్లో డంపింగ్ యార్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్యామోహన్, బ్రహ్మయ్య ఎంపీడీవో ఉమావాణి, ఈవోపీఆర్‌డీ లతీఫ్, ఈసీ అనుషా పాల్గొన్నారు.

ఆధునిక సేద్యానికి అలవాటు పడండి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఆత్మ పీడీ

పుత్తూరు: పాత పద్ధతులను విడనాడి ఆధునిక సాగు అవలంబించాలని ఆత్మ పీడీ విక్రమరెడ్డి, ఏరువాక శాస్త్రవేత్త కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పుత్తూరు మార్కెట్‌యార్డులో జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో బిందు సేద్యాన్ని అవలంబించాలని చెప్పారు. దీనికి రైతులు ముందుకు వస్తే ప్రభుత్వం రాయితీతో రుణాలు అందించడమేగాక యంత్ర పరికరాలు, పైపులైన్లు అందజేస్తామ న్నారు. అదే విధంగా పొలం గట్లపై పండ్ల మొక్కలను నాటాలన్నారు. దీనికి కావలసిన మొక్కలను ఉద్యానవనశాఖ అధికారులు అందిస్తారని తెలిపారు. సమావేశంలో పుత్తూరు ఉద్యానవనశాఖ అధికారి కృష్ణారెడ్డి, పుత్తూరు వ్యవసాయ శాఖ ఏడీ సౌభాగ్యలక్ష్మి, ఏవోలు శ్రీలక్ష్మి, విజయకుమార్, ఉపాధి సిబ్బంది, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

జిప్సంను సద్వినియోగం చేసుకోండి



జిప్సంను అందిస్తున్న అధికారులు

శ్రీరంగరాజపురం: ప్రతి రైతు జిప్సంను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ విస్తీర్ణ అధికారి కుమారి అన్నారు. శుక్రవారం మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో జిప్సం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టాదారు పాసుపుస్తకం కలిగిన రైతుకు వంద కేజీల జిప్సంను ఉచితంగా అందిస్తామన్నారు. 40 టన్నుల జిప్సం అందుబాటులో ఉందన్నారు. వేరుశనగ విత్తడానికి ముందు జిప్సంను వినియోగిస్తే అధిక దిగుబడులు వస్తాయని చెప్పారు. ఎంపీడీవో ఉమావాణి, సర్పంచ్ శ్యామోహన్, ఎంపీటీసీ రవి, ఎంపీఈవోలు శాంతిప్రియ, దేశమ్మ, ధనంజయలు పాల్గొన్నారు.

ఈ చదువు చాలా భారం!



ఎంఆర్‌సీనుంచి పాఠ్యపుస్తకాలు మోసుకెళ్తున్న విద్యార్థులు

వెదురుకుప్పం: ఉపాధ్యాయుల పనితీరు మారడం లేదు. పది మందికి ఆదర్శంగా ఉండాల్సిన వారే పిల్లల పాఠ్య పుస్తకాలు మోయిస్తున్నారు. తరచూ వెదురుకుప్పం మండల వనరుల కేంద్రంనుంచి విద్యార్థులతో పాఠ్యపుస్తకాలు మోయిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం వెదురుకుప్పం ఎమ్మార్సీ నుంచి విద్యార్థులు మోయలేనంత బరు వున్న పాఠ్యపుస్తకాలను పాఠశాలకు మోసుకెళ్లారు.

డైట్‌లో ఛాత్రోపాధ్యాయుల ఫుడ్‌మేళా

కార్వేటినగరం: జిల్లా విద్యాశిక్షణ సంస్థలో శుక్రవారం ద్వితీయ సంవత్సరం ఛాత్రోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్‌మేళాను ప్రిన్సిపాల్ రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టులో భాగంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు బృందాలుగా ఏర్పడి ఆహార పదార్థాలను తయారు చేశారన్నారు. వాటిని విక్రయించగా పెట్టుబడి కన్నా రెండింతలు లాభం వచ్చినట్టు చెప్పారన్నారు. ఆహార పదార్థాలను అధ్యాపకులు, మొదటి సంవత్సరం విద్యార్థులు కొనుగోలు చేశారు. ఉగ్గాణి, రవ్వ లడ్డు, మిరపకాయ బజ్జి, నువ్వులఉంట, గులాబ్‌జాం, కజ్జాలు, కుడుములు, మసాల బొరుగులు, క్యారెట్ హల్వా, అటుకుల రైస్, పోళీలు, చికెన్ పకోడ, టీ, లస్సీలను తయారు చేశారన్నారు. గ్రామస్తులు కూడా పాల్గొన్నారు.



ఫుడ్ మేళాను ప్రారంభిస్తున్న రంగారెడ్డి



అంగన్ వాడీ కేంద్రాల పనితీరు భేష్: పీడీ

పుత్తూరు: రాష్ట్రంలో ఎక్కడా అమలు చేయని విధంగా పుత్తూరు మున్సిపాలిటీలో అంగన్ వాడీ కేంద్రాలు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆదర్శంగా ఉన్నాయని స్త్రీ సంక్షేమశాఖ పీడీ లక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె గేటు పుత్తూరు, మెయిన్ స్కూలు అంగన్ వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణలో పుత్తూరు ప్రాజెక్టు పనితీరు చురుగ్గా ఉందన్నారు. త్వరలో అంగన్ వాడీ కేంద్రాల్లో ఆంగ్లబోధనను ప్రారంభిస్తామని చెప్పారు. అలాగే త్వరలో శాశ్వత భవనాలు నిర్మించి ఇస్తామన్నారు.. కార్యక్రమంలో పుత్తూరు, పిచ్చాటూరు సీపీవోలు పద్మజ, కృష్ణవేణి, పర్యవేక్షకురాలు రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం



వెదురుకుప్పం: దోమలు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అంటురోగాలు, సీజనల్ వ్యాధులు దరి చేరవని పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సీహెచ్‌వో వెంకటరమణ చెప్పారు. మండలంలోని గొడుగుచింతలో విష జ్వరాలు ప్రబలడంతో పచ్చికాపల్లం ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది శుక్రవారం శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరపీడితులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. గ్రామస్తుల నుంచి రక్తాన్ని సేకరించారు. హెచ్ఏ దామోదరరెడ్డి, ఏఎన్ఎం సుధా పాల్గొన్నారు.

క్లోరినేషన్ పనులు

గొడుగుచింతలో శుక్రవారం సర్పంచ్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో పారిశుధ్య, క్లోరినేషన్ పనులు చేపట్టారు. తాగునీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ పనులు చేపట్టినట్టు సర్పంచ్ తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తాగునీటి నమూనాను పరీక్షల నిమిత్తం పంపామన్నారు.

రెవెన్యూ సమస్యలకు ఇక చెక్

పుత్తూరు రూరల్: గ్రామాల్లో రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించడానికి రైతులు, స్థానికులు సహకరించాలని తహసీల్దార్ రంగస్వామి కోరారు. శుక్రవారం మండలంలోని ఉత్తరపుకండ్రిగలో జరిగిన ప్రజల ముంగిట రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు తమ భూ రికార్డులను సరిచూసుకుని తప్పులను సరిదిద్దుకోవాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలు పొందని రైతులు తమ భూమి వివరాలను తెలుపుతూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. రెవెన్యూ రికార్డులను అనుసరించి పట్టాదారు పాసుపుస్తకాల మంజూరుకు సిఫార్సు చేస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్లు మేఘవర్ణం, శంకరయ్య, డిప్యూటీ తహసీల్దార్ వనిత, సర్వేయర్ రవి, వీఆర్‌వో అరుణ పాల్గొన్నారు.

జాతీయ పురస్కారానికి చిన్నబ్బనాయుడు కండ్రిగ పాఠశాల

పుత్తూరు రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని చిన్నబ్బ నాయుడు కండ్రిగ మండల ప్రాథమిక పాఠశాల జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికైనట్టు మండల విద్యాశాఖ అధికారి తిరుమలరాజు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏపీలో ఎంపిక చేసుకున్న 21 పాఠశాలల్లో చిన్నబ్బనాయుడు కండ్రిగ పాఠశాల ఎంపికైంది. దీంతో పాఠశాల అభివృద్ధికి రూ.50 వేల నగదు, మెమెంటోను సెప్టెంబర్ 1న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గురవయ్యకు అందిస్తారని పేర్కొన్నారు. దాతల సహకారంతో పాఠశాల అన్ని హంగులతో రూపుదిద్దుకోవడంతో జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికైనట్టు ఆయన తెలిపారు.

షికారీల సమస్యలను తీరుస్తాం

వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయతీ షికారీల కాలనీలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని డీసీసీబీ డైరెక్టర్, టీడీపీ మండల అధ్యక్షుడు నాగరాజారెడ్డి శుక్రవారం చెప్పారు. తాగునీరు, వీధి దీపాల సమస్యలను ఎంపీ శివప్రసాద్, జడ్పీ ఛైర్‌పర్సన్ గీర్వాణి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు.

రేపు సంతాన సాఫల్య వైద్య శిబిరం

పుత్తూరు: లయన్స్ క్లబ్ నోబుల్, అంకుర ఫెర్టిలిటీ సెంటర్ ఆధ్వర్యంలో సంతానలేమి వైద్య ఉచిత శిబిరం 20 తేదీ ఆదివారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 2 వరకు పుత్తూరు పద్మావతి చిల్డ్రన్స్ ఆస్పత్రిలో జరుగుతుందని లయన్స్ క్లబ్ జిల్లా ప్రతినిధి డా. నరసింహులు తెలిపారు. డాక్టర్లు లత, ప్రభావతి పాల్గొంటారని తెలిపారు.

బడిఈడు పిల్లలను చేర్పించడంలో వరలక్ష్మి కృషి



వడమాలపేట: మండలంలోని రామసముద్రం గ్రామంలోని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో బడిఈడు పిల్లలను చేర్పించడం కోసం ఉపాధ్యాయురాలు వరలక్ష్మి కృషి అభినందనీయమని ఎంఈవో పద్మావతి కొనియాడారు. రామసముద్రం ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వరలక్ష్మి బదిలీపై రేణిగుంట మండలానికి వెళ్లడంతో శుక్రవారం గ్రామస్తులు ఆమెను సన్మానించారు. రామసముద్రం గిరిజన ప్రాథమిక పాఠశాలలో 25 మంది విద్యార్థులు ఉండగా ప్రస్తుతం వరలక్ష్మి చొరవతో 50 మందికిపైగా ఉన్నారని చెప్పారు. దీంతో పాటు వడమాలపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేస్తూ బదిలైన ఏడుగురు ఉపాధ్యాయులను ఆమె ఘనంగా సన్మానించారు.

స్వయం ఉపాధి రుణాలకు ఇంటర్వ్యూలు

వెదురుకుప్పం: స్వయం ఉపాధి రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23న వెదురుకుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో రాజశేఖరరెడ్డి చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ఫైనాన్స్ కార్పొరేషన్ల కింద దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

కార్వేటినగరం: సీ, డీ గ్రేడుల విద్యార్థులను ఏ, బీ గ్రేడుల్లోకి తీసుకురావడానికి పాఠ్యాంశాల్లో మెళకువలను ఇషా ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరు గుతుందని సంస్థ కోఆర్డినేటర్ దామోదరం చెప్పారు. ఈ శిక్షణకు కార్వేటినగరం, వెదురుకుప్పం మండలాల నుంచి 46 మంది హాజరయ్యారు. గణితం, ఇంగ్లీష్‌పై శిక్షణ జరు గుతుందని ఎంఈవో విజయకుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఇషా రిసోర్స్‌పర్సన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ముళ్లపొదల తొలగింపు

నారాయణవనం: మండలంలోని బ్రాహ్మణ తాంగేళ్ గ్రామ పంచాయతీ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లచెట్లు, పొదలను శుక్రవారం తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ లో భాగంగా ఈ పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఎక్స్‌కవేటర్ సహాయంతో రోడ్డు కిరువైపులా ఉన్న ముళ్లచెట్లు, పొదలను తొలగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం స్పందించి తారు రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	జయ జానకి నాయక
విష్ణుమహల్	ఫిదా
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి



స్వచ్ఛ పాఠశాలగా ముదివేడు కేజీబీవీ

కురబలకోట: ముదివేడు పంచాయతీలోని కేజీబీవీ పాఠశాల స్వచ్ఛ పాఠశాలగా జాతీయ స్థాయిలో ఎంపికైనట్లు పాఠశాల స్పెషలాఫీసర్ మునివెంకటమ్మ తెలిపారు. జిల్లాలోని 20కేజీబీవీ పాఠశాలలు ఉండగా ముదివేడు పాఠశాల ఎంపికైందన్నారు. పాఠశాలలో మరుగుదొడ్ల వినియోగం, పరిసరాల పరిశుభ్రత, నీటి వినియోగం, తోటల పెంపకం, విద్యార్థుల నైపుణ్యత, ఫలితాలు, తదితరాలను పరిగణిలోకి తీసుకుని ఎంపిక చేయడం జరిగిందన్నారు. అవార్డుతో పాటు రూ.50 వేల నగదు అందజేస్తారని ఆమె తెలిపారు.

హెల్మెట్ ధరించండి..
సురక్షిత ప్రయాణం చేయండి
వాహనాల తనిఖీలో సీఐ రుషికేశవ



వాహన రికార్డులను పరిశీలిస్తున్న సీఐ

ములకలచెరువు: ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలని సీఐ రుషికేశవ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం వాహనాల తనిఖీని ముమ్మరంగా చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్సు లేని వాహనదారులకు జరిమానా విధించారు. హెల్మెట్లు ధరించని చోదకుల ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్లను తీసుకొచ్చి చూపించిన తరువాత ద్విచక్రవాహనాలను వదిలిపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు సురక్షితంగా ప్రయాణించేందుకే హెల్మెట్ ధరించాలన్న నిబంధన తప్పనిసరి అన్నారు. సర్కిల్ పరిధిలోని పీటీఎం, ములకలచెరువు, తంబళ్లపల్లె, పెద్దమండ్యం, మండలాల్లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 2వేలకు పైగా ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం
మిట్స్ ప్రిన్సిపాల్ యువరాజ్



మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్ యువరాజ్

కురబలకోట: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. శుక్రవారంలో మండల సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలన్నారు. మొక్కలను పరిరక్షించకపోతే మావవాళి మనుగడ ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఒకప్పుడు మొక్కలను ఎక్కువగా పెంచేవారని ప్రస్తుతం అడవులను నాశనం చేస్తున్నారన్నారు. మొక్కలను నాశనం చేయడంతో వాతావరణ కాలుష్యం ఏర్పడడంతో కోట్లాది జీవరాసులు మృత్యువాత పడతాయన్నారు.

వైభవంగా అక్కదేవతల పూజలు



గొల్లపల్లెవారిపల్లె వద్ద పూజలు చేస్తున్న భక్తులు

తంబళ్లపల్లె: మండలంలోని కన్నెమడుగు పంచాయతీ గొల్లపల్లె వారిపల్లె సమీపంలో అటవీ ప్రాంతంలో అక్కదేవతల పచ్చపూజ వైభవంగా జరిగింది.పూజకు భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. రెండేళ్లకోసారి నిర్వహించే ఈ పూజకు గ్రామం నుంచే కాకుండా పక్క గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఉదయం 6గంటల నుంచే అక్కదేవతలకు పచ్చవేసి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. పూజారి పసుపులేటి రామచంద్ర మాట్లాడుతూ 40ఏళ్లుగా పూజలు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం చేశారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా
ఎమ్మెల్యే శంకర్

బి.కొత్తకోట: ఆర్యవైశ్య కులస్తులకు తాను అన్ని విధాలుగా అండగా ఉంటానని తంబళ్లపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు. మండల కేంద్ర సమీపంలో శుక్రవారం ఆర్యవైశ్య కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఆర్యవైశ్యులు తనవెంటే ఉన్నారని ఇది నాల అదృష్టమన్నారు. తాను ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని చెప్పారు. ఆర్యవైశ్యుల అర్హత ఉన్న కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన ప్రపంచ ఆర్యవైశ్యుల మహాసభల అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కులాల సైతం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే చెప్పారు. ఆరుమండలాల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్యుల సంఘం నాయకులు నరసింహులు, బాలాజి, నాగరాజు, జిల్లా కోశాధికారి రావూరి రాజేంద్ర, మండలాధ్యక్షులు గోరంట్ల రమేష్, విక్రమ్, సుదర్శన్ , తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పూజచేస్తున్న ఎమ్మెల్యే శంకర్

యువత ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవాలి

కురబలకోట: యువత తమలో దాగి ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించి ఉపాధి అవకాశాలను మెరుగు పరచుకోవాలని ఎస్వీటీఎం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అంగళ్లు సమీపంలోని ఎస్వీటీఎం ఇంజనీరింగ్ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఆధ్వర్యంలో మొబైల్ యాప్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సాంకేతిక రంగ టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అయితే ప్రస్తుతం ఎన్నో రకాల టెక్నాలజీల అందుబాటులో ఉన్నప్పటికీ కొత్తకొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నాయని వీటికి తగ్గట్టుగా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ఈసందర్భంగా విద్యార్థులకు లైనెక్స్ ఎంబెడెడ్ సిస్టమ్, క్యాట్ తదితర కోర్సులపై విద్యార్థులకు శిక్షణాతరగతులు నిర్వహించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బీడీ వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న విద్యార్థులతో చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి

నేడు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పెద్దమండ్యం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో యుగంధర్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ, కాపు రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని కోరారు. ఇంటర్వ్యూలను కమిటీ సభ్యులు, అధికారులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయుల్లో సేవా గుణం అభినందనీయం



పీఈటీ మురళీధర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, సీఐ

పెద్దతిప్పసముద్రం: ఉపాధ్యాయులలో వృత్తిపరమైన బాధ్యత మాత్రమే కాకుండా సేవా గుణం కలిగి ఉండడం అభినందనీయమని సీఐ రుషికేశవ పేర్కొన్నారు. మండలంలోని కందుకూరు జడ్పీహైస్కూల్ పీఈటీ రూ.50వేలు సొంత నిధులతో నిర్మించిన స్పోర్ప్ గదిని సీఐ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణంగా ఉపాధ్యాయులు ఉద్యోగం చేశామా జీతం తీసుకున్నామా అన్నట్లు కొందరు ఉంటారని ఉద్యోగంతో పాటు సమాజ సేవ, పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్తు గురించి ఆలోచించేవారు ఇంకొందరుంటారని ఆ కోవలోకి కందుకూరు పీఈటీ మురళీధర్ చెందుతారన్నారు. తాను బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో క్రీడా పోటీల్లో కందుకూరు విద్యార్థులు పోటీ పడేలా చేసిన ఘనత అతనికే దక్కుతుందన్నారు. మురళీధర్‌ను ఉపాధ్యాయులందరూ ఆదర్శంగా తీసుకుంటే ఆయా పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. అనంతరం పీఈటీని దుశ్శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ రవికుమార్, హెచ్ఎంలు ఆంజనేయులు, బాలసంజీవు, భాస్కర్, స్థానికులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లకు జరిమానా

వాల్మీకిపురం: వాల్మీకిపురం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. అనంతరం తహసీల్దార్ ప్రమీల ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.25వేలు చొప్పున మూడు ట్రాక్టర్లకు రూ.75వేలు జరిమానా విధించి పోలీసులకు అప్పగించారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు.

గంగాభవాని ఆలయానికి
ఇన్వర్టర్ వితరణ



ఇన్వర్టర్‌ను అర్చకులకు అందజేస్తున్న దాతలు

వాల్మీకిపురం: పట్టణంలోని శ్రీనలవీర గంగాభవానీ అమ్మవారికి చిత్తూరు నగరానికి చెందిన గంగాసింధూజ రూ.22వేలు విలువ చేసే ఇన్వర్టర్‌ను వితరణ గావించారు. శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు చేసి అనంతరం ఇన్వర్టర్‌ను ఆలయ ధర్మకర్త రమణారెడ్డి, అర్చకులు ఉత్తేజ్‌స్వామిలకు అందజేశారు.

హుండీ చోరీ కేసులో
ముగ్గురి అరెస్టు



వాల్మీకిపురం: హుండీలో చాకచక్యంగా చోరీకి పాల్పడుతున్న ముగ్గురిని వాల్మీకిపురం పోలీసులు శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ వెంకటేష్ కథనం మేరకు మండలంలోని పాతకోటపల్లెకు చెందిన శ్రీనివాసులు(26), వెంకటేష(22)లు తాగుడుకు బానిసలయ్యారు. ఈక్రమంలో వీరికి పుంగనూరుకు చెందిన బావాజాన్ తో పరిచయం ఏర్పడింది. బావాజాన్ ఆలయాల్లోని హుండీల్లో సులభంగా డబ్బు కొట్టేయొచ్చనని శ్రీనివాసులు వెంకటేష్‌లకు చెప్పడంతో చింతపర్తి బాహుదా నది ఒడ్డున ఉన్న గుంటిగంగమ్మ ఆలయ హుండీలో భారీగా నగదు ఉంటుందని చెప్పారు. దీంతో బుధవారం రాత్రి ఒకరు ఆలయం బయట ఉండి ఇద్దరు సన్నని కట్టెకు జిగురు అంటించి చాకచక్యంగా హుండీలోని నోట్లను తీస్తుండగా స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ముగ్గురినీ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ.2500 నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

నీరు-ప్రగతి సమాచారం ఇవ్వండి

శ్రీకాళహస్తి: కేవీబీ పురం మండలంలోని ఆదరం, సూరమాల, అంజూరు, కండ్లూరు గ్రామాల్లో జరుగుతున్న నీరు-ప్రగతి పనుల వివరాలను అందజేయాలని శ్రీకాళహస్తి నీటి పారుదలశాఖ ఈఈ నజీర్ హుసేన్ ను ఆదరం జన్మభూమి కమిటీ సభ్యుడు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్ కోరారు. ఈ మేరకు ఈఈకి వినతి పత్రం అందజే శారు. తాను గత నెల 27న సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేశామన్నా రు. ఇంతవరకూ నీటి పారుదల శాఖ అధి కారులు సమాచారం ఇవ్వలేదన్నారు. కార్యా లయం చుట్టూ నిత్యం తిరుగుతున్నా, ఏదో ఒక సాకు చూపుతూ వాయిదా వేస్తున్నార ని ఆరోపించారు. తనకు సమాచారం ఇవ్వక పోతే కోర్టుకు వెళతానని చెప్పారు. ఉన్నతా ధికారులు స్పందించాలని కోరారు.

గాజులపెళ్ళూరు చెరువు ఆక్రమణ

గాజులపెళ్ళూరు రైతుల ఆందోళన ● చర్యలు చేపట్టాలని వేడుకోలు

చెరువులో అడ్డంగా పోసిన కట్ట



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని గాజులపెళ్ళూరు గ్రామంలోని పెద్ద చెరువుని కొందరు ఆక్రమించారని రైతులు ఆరోపిస్తున్నారు. చెరువు ఎగువన పట్టా భూమి ఉండటంతో ఆ భూ యజమాని చెరువు భూమిని రెండు ఎకరాలు వరకు ఆక్రమించి ఎక్సకవేటర్‌తో కట్టకూడా పోశారని తెలిపారు. భూమిలో ఉన్న తాటి ఇతర చెట్లు నరికి చెరువులో పడవేశారన్నారు. ఆక్రమణపై అడిగితే తనకు పట్టా ఉందని దబాయిస్తున్నారని చెప్పారు. దీంతో పాటు గ్రామంలోని చంద్రన్నగుంట చెరువు, కొత్తచెరువు, పెద్ద చెరువులో కలసి సుమారు 50 ఎకరాల భూమి ఆక్రమణలకు గురైందని రైతులు చెప్పారు. దీనిపై అధికారులకు, కలెక్టర్ ఫిర్యాదులు చేశామని రైతులు తెలిపారు. తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



చెరువులో పడవేసిన తాటి చెట్లు

అమరావతి జేఏసీ కార్యవర్గం ఏర్పాటు



శ్రీకాళహస్తి మండల అమరావతి జేఏసీ కార్యవర్గం ఏర్పాటు

శ్రీకాళహస్తి: అమరావతి జేఏసీ శ్రీకాళహస్తి శ్రీకాళహస్తి మండల నూతన కమిటీ శుక్రవారం ఏర్పాటైంది. అధ్యక్షుడిగా సురేష్, ఉపాధ్యక్షులుగా గుణశేఖర్, సురేష్‌కుమార్, సంతోష్ సాయి, నాగప్రమీల, ప్రధాన కార్యదర్శిగా నారాయణరెడ్డి, కార్యదర్శులుగా రమేష్‌కుమార్, హరినాథ్, కోశాధి కారిగా మోహన్ , సభ్యులుగా నాగరాజు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ అధ్యక్షుడు విజయసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళి కృష్ణమనాయుడు, శ్రీకాళహస్తి తహసీల్దారు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

భూముల సర్వేకు రైతులు సహకరించాలి

తహసీల్దార్ జయచంద్ర



రైతులతో సమస్యలపై చర్చి స్తున్న తహసీల్దార్

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రస్తుతం జరుగుతున్న భూముల సర్వేకు రైతులు సహకరించాలని తహసీల్దార్ జయచంద్ర కోరారు. మండలంలో తలారివెట్టు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రైతుల సేవలో రెవెన్యూ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సర్వేతో గ్రామంలోని ప్రతి భూమి వివరాలు తెలుస్తాయని చెప్పారు. భూ వివాదాలుంటే సభల ద్వారా పరిష్కారిస్తామన్నారు. కార్యక్రమంలో సర్వేయరు సుబ్రహ్మణ్యంరెడ్డి, ఆర్ఐ అశోక్, వీర్వోలు వెంకటేశ్వర్లు, రంగయ్య పాల్గొన్నారు.

శ్మశాన వాటికలో 'స్వచ్ఛ భారత్ '



ఎక్స్‌కవేటర్‌తో శ్మశాన భూమి పనులు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని వెస్ట్‌వరత్తూరు గ్రామంలో శ్మశాన భూమిని అమ్మా భగవాన్ సేవా ట్రస్టు శుక్రవారం శుభ్రం చేసి దారి ఏర్పాటు చేసింది. పిచ్చి మొక్కలు పెరగడంతో దహన కార్యక్రమాలకు ఇబ్బంది గా ఉందని గ్రామస్థులు తెలపడంతో ట్రస్టు వన్ హ్యూమనిటి మేనేజింగ్ ట్రస్టీ లోకేష్ దాసాజీ ఆ దేశాలతో ఈ కార్యక్రమం చేపట్టామని ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు వెంకటశ్రీనివాస్ దాసాజీ తెలిపారు. కార్యక్రమంలో హ్యూమనిటి కేర్ యువత పార్థీప్, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్



బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ఆలత్తూరులో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లును ఎస్ఐ రామ్‌మోహన్ గురువారం రాత్రి పట్టుకున్నారు. సమచారం అందడంతో సిబ్బందితో వెళ్లి ఇసుక ట్రాక్టర్లును స్వాధీనం చేసుకుని పోలీసుస్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. పట్టుకున్న ట్రాక్టర్లను తహసీల్దార్‌కు అప్పగిస్తామని ఎస్ఐ తెలిపారు.

ఉపాధ్యాయుడు రవికుమార్‌కు సన్మానం



రవికుమార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శ్రీకాళహస్తి: మండలంలోని తొండమనాడు దళితవాడ ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయుడు రవికుమార్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఆయన వి.కోట మండలం కొంగాటం ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయ్యారు.

ఈ సందర్భంగా రవికుమార్‌కు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లోకేశ్వరి మాట్లాడుతూ రవికుమార్ సేవలను కొనియాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంలో, బోధనలో ఆయన్ని అందరూ ఆదర్శంగా తీసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో తొండమనాడు ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు చెంగల్రాజు, సర్పంచ్ శివారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణయ్య, గ్రామస్థులు రఘురామయ్య, పోలయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కారు-లారీ ఢీకొని వృద్ధుడికి గాయాలు

ఏర్పేడు: పూతలపట్టు- నాయుడుపేట జాతీయ రహదారిపై మేర్లపాక వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు..శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన భార్గవమూర్తి(53) తిరుపతి నుంచి కారులో శ్రీకాళహస్తికి వస్తుండగా తిరుపతి వైపు వెళుతున్న లారీ ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో భార్గవమూర్తి గాయపడ్డారు. ఆయన్ని తిరుపతి స్విమ్స్‌కు తరలించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భోజన సామగ్రి వితరణ

వరదయ్యపాళెం: మండలంలోని పులివెల్లం ప్రాథమిక పాఠశాల, కారిపాకం జడ్పీహై స్కూళ్లలో 250 మంది విద్యార్థులకు భోజన సామగ్రిని అమ్మాభగవాన్ సేవాట్రస్టు నిర్వాహకులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఉమాపతి దాసాజీ మాట్లాడుతూ గ్రామీణ సమస్యలను పరిష్కరించేందుకు టస్టు నిరంతరం శ్రమిస్తోందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వన్ హ్యూమనిటీ కేర్ సంస్థ యువత పాల్గొన్నారు.



పులివెల్లం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కంచాలు అందజేస్తున్న ఉమాపతి దాసాజీ

రైతులకు ఉచితంగా జిప్సం పంపిణీ



రైతులకు జిప్సంను అందజేస్తున్న సిబ్బంది

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని రైతులకు సూక్ష్మపోషకాలైన జిప్సం, జింక్ సల్ఫేట్, బొరాన్‌లను ఉచితంగా మండల వ్యవసాయ అధికారి సుబ్బారావు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ పొలాల్లో సూక్ష్మపోషకాలు వేయడం వల్ల నేల సారవంతమై, దిగుబడి బాగా పెరుగుతుందన్నారు. కావలసిన రైతులు పట్టాదార్ పాసుపుస్తకాలు తీసుకుని రావాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.



టమోటా ట్రాక్టర్ బోల్తా

మదనపల్లె అర్బన్: అధికలోడు కారణంగా ఓ టమోటా ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. చౌడేపల్లెకు చెందిన రైతు ఓబుల్‌రెడ్డి శుక్రవారం 200టమోటా క్రేట్లను ట్రాక్టర్‌లో వేసి మదనపల్లె మార్కెట్‌కు పంపాడు. అధిక బరువు ఉండటంతో మార్కెట్‌యార్డు మెయిన్ గేటు ఎదుట అదుపుతప్పి బోల్తాపడింది. ఈప్రమాదంలో డ్రైవర్ భాను(30)కు స్వల్పగాయాలు కాగా ట్రాక్టర్‌లోని కాయలన్నీ కిందపడి ధ్వంసమయ్యాయి.

చోరీకేసులో నిందితుడికి
ఆరునెలల జైలు

మదనపల్లె అర్బన్: చోరీకేసులో ఓ నిందితుడికి ఆరునెలల జైలుశిక్షను విధిస్తూ స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి జియావుద్దీన్ శుక్రవారం తీర్పునిచ్చారు. ఏపీపీ రామకృష్ణ కథనం మేరకు..మదనపల్లె పట్టణం రామారావుకాలనీకి చెందిన షేక్.జావీద్(25)కూలి పనులు చేస్తుండేవాడు. ఈనేపథ్యంలో ఇతడు ఈ ఏడాది ఏప్రిల్ 8వతేదీన పట్టణంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదుట నిలిపివుంచిన ఆటోను చోరీ చేశాడు. ఆటో యజమాని బయారెడ్డి ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసునమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు నిందితుని అరెస్ట్ చేసి రిమాండుకు పంపారు. కాగా పై పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువుకావడంతో ఆరునెలల జైలుశిక్షను విధిస్తూ తీర్పునిచ్చారు.

మోడల్ స్కూల్‌లో తరగతులు ప్రారంభం

నిమ్మనపల్లె: మండలంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం నుంచి తరగతులు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ అనంతచౌడప్ప పేర్కొన్నారు. ఈనెల మొదటి వారంలో జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి సీట్లు కేటాయించామన్నారు. ఇప్పుడు 20సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. 6వతరగతిలో 6, 7లో 6, 8లో 8 సీట్లు ఖాళీగా ఉన్నాయని వీటికి ఈనెల 23న పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి తరగతులు ప్రారంభించారు.

ప్రతి స్కూల్‌కు గ్యాస్ కనెక్షన్

నిమ్మనపల్లె: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం చేసేందుకు తప్పనిసరిగా గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలని ఎంఈవో రాజగోపాల్ తెలిపారు. పాఠశాల నిధులతో గ్యాస్ కొనుగోలు చేయాలని లేని పక్షంలో సొంత డబ్బు అయినా పెట్టి ఈనెల 21లోగా గ్యాస్ కనెక్షన్లు పొందాలన్నారు.

14మంది పేకాటరాయుళ్ల అరెస్టు

నిమ్మనపల్లె: మండలంలో పేకాట ఆడుతున్న 14మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.9500 స్వాధీనం చేసినట్లు ఎస్ఐ హరిహరప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రెడ్డివారిపల్లె పంచాయతీ పట్టావాండ్లపల్లె సమీపంలో పేకాట ఆడుతున్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలసి దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో 14మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

సినిమా గైడ్
మదనపల్లె

ఏఎస్ఆర్	: ఆనందో బ్రహ్మ
ఎంఎస్ఆర్	: జయ జానకి నాయక
సిద్ధార్థ	: ప్రతిక్షణం
మినీసిద్ధార్థ	: నేనే రాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ	: నిన్ను కోరి
సాయిచిత్ర	: నేనే రాజు నేనే మంత్రి
రవి	: జయ జానకి నాయక
సునిల్	: ఫిదా

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చేయూత నివ్వండి

డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి

మదనపల్లె రూరల్: ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు రావాలని ఇన్ చార్జి డీఎస్పీ నారాయణస్వామిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక జడ్పీహైస్కూల్లో శుక్రవారం 'మన మదనపల్లె-మన బాధ్యత 'సంస్థ నిర్వాహకులు జంగాల రాజేష్ ఆధ్వర్యంలో 250 మొక్కలకు డ్రిప్ పద్ధతిలో నీరందించే కార్యక్రమాన్ని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పచ్చదనం పెంచేందుకు నాటిన మొక్కలకు సాగునీరు అందించే ప్రక్రియలో భాగంగా రాజేష్, అతడి స్నేహితులు రూ.51వేలు వెచ్చించి డ్రిప్ పరికరాలు అందించడం అభినందనీయమన్నారు. ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ వీరిని ఆదర్శంగా తీసుకుని దాతలు ముందుకొచ్చి మిగిలిన పాఠశాలను దత్తత తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జడ్పీ హెచ్ఎం తిరుమలమ్మ, దాతలు సతీష్, లియాకత్ అలీఖాన్, దిలీప్, జ్యోతి, రామాంజులు, వాసు తదితరులు పాల్గొన్నారు.



నీటిసరఫరాను ప్రారంభిస్తున్న డీఎస్పీ నారాయణస్వామి రెడ్డి

వ్యాపారులు జీఎస్టీకి కట్టుబడి ఉండాలి

వాణిజ్య పన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులునాయుడు

బి.కొత్తకోట: వ్యాపారాలు నిర్వహించే ప్రతి దుకాణ దారుడు జీఎస్టీ నిబంధనలకు కట్టుబడి ఉండాలని వాణిజ్యపన్నులశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులునాయుడు పేర్కొన్నారు. పీటీఎం, ములకలచెరువు, బి.కొత్తకోట మండలాలకు సంబంధించి బి.కొత్తకోట మండల కేంద్రంలో వ్యాపారస్తులకు అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీనివాసులు మాట్లాడుతూ చట్టబద్దంగా వ్యాపారాలు చేసుకునే అలవాటును ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే భారీగా జరిమానా తప్పదని హెచ్చరించారు. జీఎస్టీ విధానంలో ప్రతి వ్యాపారస్తునికి భవిష్యత్తులో మంచి ఉపయోగాలు కలగనున్నాయన్నారు. చట్టబద్ధంగా చేసే వ్యాపారాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తవని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు దుకాణదారులు తమకు అనుమానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీవో నాగేంద్రబాబు, డీఏసీ రవిశంకర్, వ్యాపార సంఘాల నాయకులు ఓలేటి ప్రసాద్, మోహన్, రామాంజి, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనివాసులు నాయుడు

నవగ్రహ మండపానికి భూమిపూజ

మదనపల్లెటౌన్: మదనపల్లె పట్టణంలోని యోగభోగేశ్వరస్వామి ఆలయంలో నవగ్రహ మండపానికి భక్తిశ్రద్ధలతో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విశ్వేశ్వరప్రసాద్ మాట్లాడుతూ ఆలయంలో వాస్తు ప్రకారం ఈశాన్యంలో నవగ్రహ మండపం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ మండప నిర్మాణం దాతల సహకారంతో ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.



మండపానికి భూమిపూజ చేస్తున్న అర్చకులు విశ్వేశ్వరప్రసాద్

టీడీపీ పాలనలోనే మైనార్టీలకు గుర్తింపు



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

మదనపల్లె రూరల్: ముస్లీం మైనారిటీలకు గుర్తించి వారికి అత్యున్నత పదవి ఇస్తోంది టీడీపీ ప్రభుత్వమే అని మున్సిపల్ వైస్ చైర్మన్ భవానిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక జ్ఞానోదయహైస్కూల్ వద్ద శుక్రవారం రాష్ట్ర ముస్లీం మేధావుల ఫోరం సభ్యులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భవానిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే శాసనమండలి చైర్మన్ గా మైనారిటీ వ్యక్తిని ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుదే అన్నారు. మైనారిటీ నాయకులు పఠాన్ ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ దుల్హన్ పథకంతో పాటు, రంజాన్ తోఫా, హజ్‌యాత్రికులకు సౌకర్యాలు, కర్నూల్‌లో ఉర్దూ యూనివర్శిటీ తదితర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమావేశంలో టీడీపీ నేత కామకోటి ప్రసాదరావు, మైనారిటీ నాయకులు అయూబ్‌ఖాన్, దాదూఖాన్, సయ్యద్ కలీముల్లాబాషలు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ
వ్యతిరేక వైఖరికి నిరసనగా సదస్సు



సదస్సు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీడీఆర్వో సభ్యులు

మదనపల్లె టౌన్: ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ వ్యతిరేక వైఖరికి నిరసనగా సెప్టెంబర్ 2, 3వ తేదీలలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిలభారత సద స్సు నిర్వహిస్తున్నట్లు సీడీఆర్వో జాతీయ కన్వీనర్ క్రాంతి చైతన్య పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం అఖిల భారత సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదిన ఆదివాసీ మహిళలపై రాజ్యహింస, ప్రజా ఉద్యమాల అణచివేత న్యాయవ్యవస్థ, జాతీయ ఉద్యమాలు, రాజ్యం అణచివేత, హక్కుల ఉద్యమకారులపై ప్రభుత్వ అణచివేత, 3వ తేదిన ప త్రికా స్వేచ్ఛ, రాజ్యనిర్భందం, పౌర ప్రజాస్వామిక హక్కులు, ఉద్యమాలు, కార్యచరణ, హిందూఫాసిజం, దళితులు, మైనార్టీలు అనే అంశాలపై వక్తల ప్రసంగాలు, సాయంత్రం 6 గంటలకు బహిరంగ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పెద్దసంఖ్యలో మేధావులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్

మదనపల్లెటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో చేపడుతున్న అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్ భూమి పూజ చేశారు. మూడో వార్డు పరిధిలో సాధారణ నిధుల నుంచి రూ.5లక్షలతో చేపడుతున్న సీసీ రోడు పనులకు శుక్రవారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నట్లు చెప్పారు. ముందుగా రోడ్ల నిర్మాణంపై దృష్టిసారించి ప్రజా అవసరాల మేరకు పనులు ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండి నాగరాజు, నీలకంఠ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు

మదనపల్లె రూరల్: ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన భూమిని ఆక్రమించుకుంటే కఠిన చర్యలు తప్పవని ఆర్ఐ విజయ్‌కుమార్‌రెడ్డి హెచ్చరించారు. పెంచుపాడు గ్రామం పనసమానికుంట గ్రామం వద్ద శుక్రవారం రెండు గ్రామాలకు చెందిన ప్రజలు ప్రభుత్వ భూమి విషయమై ఘర్షణ వాతావరణం నెలకొంది. ఈ విషయమై పనసమానికుంట గ్రామస్థులు తహసీల్దార్ నాగార్జునరెడ్డికి ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశాలతో ఆర్ఐ విజయ్‌కుమార్‌రెడ్డి, వీఆర్‌వోలతో కలసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పనసమానికుంట గ్రామస్థులు మాట్లాడుతూ 15 ఏళ్ల క్రితం పశువుల మేత పెంపకం కోసం అప్పటి కలెక్టర్ 25 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించారని, అప్పటి నుండి తమ గ్రామస్థులు ఈ భూమిలో గడ్డిని పశువులు మేపుకుంటున్నామన్నారు. కానీ మరో గ్రామానికి చెందిన దళితులు ఈ భూమిని ఆక్రమించుకుని అందులోని మొక్కలను కొట్టేశారన్నారు. కట్టుబావి గ్రామానికి చెందిన దళితులు మాట్లాడుతూ తమకు వ్యవసాయభూమి లేదని, నిరుపేద కూలీలుగానే జీవనం సాగిస్తున్నామని, ఇక్కడి ప్రభుత్వ భూమిని తమకు మంజూరు చేయాలని ఆర్ఐని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌వో శ్రీనివాసులురెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మట్టి గణపతిని పూజిద్దాం...పర్యావరణాన్ని రక్షిద్దాం

శ్రీకాళహస్తి అర్బన్: వినాయక చవితికి మట్టి గణపతి ప్రతిమలనే పూజించి పర్యావరణాన్ని రక్షించుకుందామని శ్రీకాళహస్తి ఫైన్X ఆర్ట్స్ అకాడమి ప్రతినిధి లోకేష్ పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణపై ఆ సంస్థ కార్యాలయంలో అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విషపూరిత రసాయనాలతో కూడిన రంగుల విగ్రహాలతో ప్రకృతి దెబ్బతిని జీవరాశి మనుగడకే ముప్పువాటిల్లుతుందన్నారు. త్వరలో శ్రీకాళహస్తి పర్యావరణ పరిరక్షణా సమితి అనే సంస్థను నెలకొల్పుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో వంశీ, సాయి, ధనంజయులు, చందూ, మాధవ్, శరత్X , తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకర విద్యుత్X తీగలు కింద..



మృత్యుపాశాల కింద..భయంతో..!

ఇళ్లపై నుంచి ప్రమాదకర విద్యుత్X తీగలు ● వేలాడుతున్న యమపాశాలు
స్పందించని అధికారులు ● కాలనీ వాసుల భయాందోళన

శ్రీకాళహస్తి అర్బన్: పురపాలకసంఘం 1వ వార్డు పరిధిలోని నిరుపేదల దళితకాలనీ నిర్లక్ష్యపు నీడలో కొట్టుమిట్టాడుతోందని స్థానికులు వాపోతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్X తీగలున్నా అధికారులకు ఏమాత్రం చీమకుట్టినట్టుకూడా లేదు. యమపాశాల కిందే బిక్కుబిక్కుమంటూ ప్రజలు నివసిస్తున్నారు. 1వ వార్డు పరిధిలో వీఎంపల్లె, జైహింద్‌పురం, కాగితాల అరుంధతివాడలున్నాయి. ఈ మూడింటి మధ్యలో మూడు కాలనీలకు చెందిన కొంత భూమి ఉంది. కాలనీలో కుటుంబాలు పెరుగుతున్న క్రమంలో ఇక్కడ ఇళ్ల స్థలాలు ఏర్పరచుకున్నారు. సుమారు 10 ఏళ్ల క్రితం నుంచి ఇక్కడ ఇళ్లు నిర్మించుకోవాలని ప్రజలు అనేక అవస్థలు పడ్డారు. మూడు కాలనీలకు కేంద్రంగా ఉన్న భూమిలో విద్యుత్X స్తంభాలు, తీగలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. సుమారు వంద కుటుంబాలకు సరిపడ ఇళ్ల స్థలాలపై విద్యుత్X తీగల ప్రభావం పడింది. వాటిని క్రమబద్ధీకరణ చేయాల్సిందిగా స్థానికులు కాళ్లు అరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగినట్లు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించకపోవడంతో ఇక చేసేది లేక తీగల కిందే ఇళ్లు నిర్మించుకోవాల్సి వచ్చింది. నివాస కొరత కారణంగా స్థానికులు తప్పని పరిస్థితుల్లో ఇళ్లు కట్టుకున్నారు. తీగలు మిద్దెపై పిల్లలకు సైతం అందే ఎత్తులో ఉండటంతో నిత్యం నిద్ర లేకుండా గడుపుతున్నారు. కర్రల సాయంతో కాస్త ఎత్తు లేపుకున్నారు. విద్యుత్X షాక్ నుంచి రక్షించుకునేందుకు తీగలకు ప్లాస్టిక్(ఇన్సులేషన్X) పైపులు ఏర్పాటు చేసుకుని కాలం వెలదీస్తున్నారు. తుఫాన్X , గాలులు వీచే సమయంలో విద్యుత్X తీగలు తెగి ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని భయం గుప్పెట్లో బతకాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల మధ్యనే విద్యుత్X తీగలున్నా ఎవరూ పట్టించుకోకపోవడం బాధకరమని నిస్సహాయతను వ్యక్తం చేస్తున్నారు. యమ పాశాల కింద మృత్యుఒడిలోనే పిల్లలు పెట్టుకుని జీవిస్తున్నామని రోధిస్తున్నారు. ఎలాంటి ముప్పు వాటిల్లకముందే తీగలు క్రమబద్ధీకరణ చేస్తే మూడు దళితకాలనీల ప్రజలకు మేలు జరుగుతుందని వారు కోరుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



ఇంటి పై నుంచి వెళుతున్న విద్యుత్X తీగలు

కనకాచలం

కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకారంలో కనకదుర్గమ్మ

శ్రీకాళహస్తి: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి అనుబంధంగా కనకాచలంపై వున్న కనకదుర్గ అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

అర్ధనగ్నంగా తపాలా ఉద్యోగుల నిరసన



శ్రీకాళహస్తి: కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ తపాలా ఉద్యోగులు అర్ధనగ్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరింది. ఇందులో భాగంగా వారు పట్టణంలోని వీఎంసీ కూడలిలో గల తపాలా శాఖ కార్యాలయం ఎదుట అర్ధన గ్నంగా నిరసన తెలిపారు. వారికి సీపీఐ నేతలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ తపాలా ఉద్యోగులు మూడు రోజులుగా సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమని సీపీఐ నేతలు గురవయ్య, శివకుమార్ అన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉన్నతాధికారులు వేధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించక పోతే సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తపాలా శాఖ ఉద్యోగులు సత్తయనారాయణ, మణి, వాసుదేవ, లక్ష్మీపతిరాజు, ధర్మయ్య, ప్రభాకరరెడ్డి, చిరంజీవులు, మణి, సుబ్బరామయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేలకొరిగిన భారీ వేప చెట్టు

శెనగలమిట్టలో రెండు ఇళ్లు ధ్వంసం





ధ్వంసమైన ఇల్లు - విరిగిపడిన విద్యుత్X స్తంభం

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని శెనగలమిట్ట గ్రామంలో శుక్రవారం వేకువ జామున వీచిన గాలికి భారీ వేప చెట్టు నేలకూలింది. దీంతో నాగరాజు, నడిపయ్యల ఇళ్లు ధ్వంస మయ్యాయి. విద్యుత్X స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో భయభ్రాంతులకు గురైన జనం పరుగులు తీశారు. అయితే ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

‘హెల్పింగ్ హ్యాండ్స్’ సాయం



మునిరత్నంకు నగదు అందిస్తున్న సభ్యులు

శ్రీకాళహస్తి: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పట్టణానికి చెందిన మునిరత్నంకి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ప్రతినిధులు శుక్రవారం రూ.ఐదు వేలు సాయం అందజేశారు. ఆయనకు ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందిస్తున్నామని సభ్యులు తెలిపారు. వైద్యం కోసం ఈ నగదు అందించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు మునీర్ బాషా, సిబ్బంది మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్X రుణాల ఇంటర్వ్యూలకు 233 మంది హాజరు



అభ్యర్థుల పత్రాలను పరిశీలిస్తున్న ఎస్‌బీఐ అధికారులు

శ్రీకాళహస్తి రూరల్: కార్పొరేషన్X ద్వారా రుణాల మంజూరు కోసం మండల కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు 233 మంది హాజరయ్యారని సూపరింటెండెంట్ మహమ్మద్ రఫీ తెలిపారు. ఎస్‌బీఐ ఏడీబీలో జరిగిన ఈ ఇంటర్వ్యూలకు 509 మందికి గాను 233 మంది హాజరఅయ్యారని ఎస్‌బీఐ అదికారులు చేతన్X కుమార్, మహేంద్ర చౌదరి తెలిపారు. అభ్యర్థుల పత్రాలను వారు పరిశీలించారు. రుణాలకు అర్హత సాధించిన అభ్యర్థుల జాబితాను త్వరలోనే ప్రకటిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, జట్పీటీసీ సభ్యెలు ఎర్రి చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	: లై
బలరాం	: గౌతమ్‌నందా
శ్రీనివాస	: ఫిదా
విజయలక్ష్మి	: నేనే రాజు నేనే మంత్రి
ఆర్.ఆర్	: దర్బీగేమ్
రామచంద్ర	: జయ జానకీ నాయక

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

కేవీపల్లె: ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి దోమలు వృద్ధి చెందకుండా చూడాలని వైద్యాధికారి హరినాథ్ అన్నారు. శుక్రవారం కేవీపల్లె మండలంలోని ఎంపీపల్లె గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల పరిసరాల్లో మురుగునీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరాలు ప్రబలినట్లు తెలిస్తే వెంటనే స్థానిక పీహెచ్‌సీలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. మురుగునీటి కాలువలను శుభ్రం చేయించి అబెట్ స్ప్రే చేయించారు. వైద్యాధికారి వెంట కార్యదర్శి రెడ్డెప్ప ఉన్నారు.

అతివేగం ప్రాణాంతకం



పీలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, విద్యార్థులు

పీలేరు/భాకరాపేట: వాహన చోదకులు అతివేగంగా ప్రయాణించి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దని పీలేరు అర్బన్ సీఐ నాగరాజు అన్నారు. పీలేరులో శుక్రవారం రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వేగ నియంత్రణ పాటించాలని, ప్రయాణ సమయంలో కుటుంబసభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుంటే ప్రయాణం సాఫీగా సాగుతుందని అన్నారు. భద్రతా నిబంధనలను వివరించారు. అనంతరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎస్‌లు సుధాకర్‌రెడ్డి, రామస్వామి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ● చిన్నగొట్టిగల్లు మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు పలు చర్యలు చేపట్టినట్లు పీలేరు రూరల్ సీఐ మహేశ్వర్ అన్నారు. శుక్రవారం మదనపల్లె -తిరుపతి జాతీయ రహదారిలో ప్రమాదాల ప్రదేశాలను గుర్తించి వేగ నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల పంపిణీ

పీలేరు: వినాయక చవితి పండుగను పురస్కరించుకుని పీలేరు సాయిబాబా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా 1001 విగ్రహాలను పంపిణీ చేస్తామని ఆ సంస్థ అధ్యక్షుడు వీరయ్య తెలిపారు. శుక్రవారం పీలేరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో గత మూడు సంవత్సరాలుగా వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని, అదే తరహాలో ఈ ఏడాది కూడా మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘ నాయకులు రాజు, ప్రభాకర్‌రాజు, చెంగల్రాయులు, భాస్కర, మహబూబ్‌బాషా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో ముందుండాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో సిద్దరామయ్య

కల్లూరు: సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుండాలని ఎంపీపీ మురళీధర్, ఎంఈవో సిద్దరామయ్య అన్నారు. శుక్రవారం సామాజిక కార్యకర్త దేవళంపేట పబ్లిక్ ట్రస్ట్ ఛైర్మన్ వెంకటాచలం ఆధ్వర్యంలో దేవళంపేట అంగన్‌వాడీ కేంద్రానికి దాతలు విశ్రాంత హెచ్ఎం గిరిజ, కెనరా బ్యాంకు ఉన్నతాధికారి విజయ్ కుమార్ అందజేసిన సీలింగ్‌ఫ్యాను, బ్యాగులు, ఆట, వంట సామగ్రిని ఎంపీపీ మురళీధర్ తహసీల్దార్ రహంతుల్లా, ఎంఈవో సిద్దరామయ్య అందజేశారు. ఈ సందర్భంగా వెంకటాచలం మాట్లాడుతూ దేవళంపేట అంగన్‌వాడీ కేంద్రంలో మౌలిక వసతులను కల్పించి చిన్నారుల సంక్షేమం కోసం కృషి చేస్తూ ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచు జయచంద్రారెడ్డి, సీడీపీవో నాగశైలజ, సూపర్‌వైజర్ రాజేశ్వరి, సామాజిక కార్యకర్తలు వెంకటమునినాయుడు, నరసింహులు నాయుడు, అంగన్‌వాడీ కార్యకర్త కళావతి, సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

ఈ-మార్కెటింగ్‌తో రైతులకు ప్రయోజనం

కలికిరి: ఈ-మార్కెటింగ్‌తో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని కడప ప్రాంతీయ మార్కెటింగ్ ఉప సంచాలకురాలు లావణ్య అన్నారు. శుక్రవారం కలికిరి మార్కెట్ యార్డులో రైతులు కమిషన్ ఏజెంట్లు, వ్యాపారులకు ఈ-నామ్‌పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ-మార్కెటింగ్ ద్వారా రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభిస్తాయని, ఆన్‌లైన్ ద్వారా క్రయవిక్రయాలు జరుపుకునే అవకాశం ఉంటుందన్నారు. రైతులకు చెల్లింపులు కూడా ఆన్‌లైన్‌లోనే జరుగుతాయని, దళారీ వ్యవస్థను అరికట్టవచ్చునని, రైతులు నేరుగా వ్యాపారులకు ఉత్పత్తులను అమ్ముకోవచ్చునన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి రమణయాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దళారీ వ్యవస్థను అరికట్టేందుకు కమిషన్ 4శాతం తీసుకోవాలని, బోర్డులు ఏర్పాటు చేసినా పదిశాతం వసూలు చేయడం దారుణమని, టమోటా మండీ యజమానులు రైతులకు గిట్టుబాటు



సదస్సులో మాట్లాడుతున్న ఉప సంచాలకురాలు లావణ్య

ధరలు లేకుండా చేస్తున్నారని, ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలన్నారు. అనంతరం రైతుల సందేహాలను నివృత్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు చక్రవర్తి, ఆనంద్, నాగార్జున ఫర్టిలైజర్ ప్రతినిధి మొయినుద్దీన్, కార్యదర్శి చంద్రమౌళి, సూపర్‌వైజర్ మస్తాన్, రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

డాక్ సేవక్‌ల డిమాండ్లు తీర్చకపోతే ఉద్యమం ఉధృతం


ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామీణ డాక్ సేవక్‌లు

పీలేరు: అపరిష్కృత సమస్యల సాధన కోసం నిరవధిక సమ్మె చేపట్టిన గ్రామీణ డాక్ సేవక్‌లు శుక్రవారం పీలేరులో భారీ ర్యాలీ నిర్వహించారు. సమ్మెలో భాగంగా మూడో రోజు పట్టణంలోని పురవీధుల్లో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీలేరు సబ్ డివిజన్ గ్రామీణ డాక్ సేవక్‌ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రామిరెడ్డి, ఖాదర్‌బాషా మాట్లాడుతూ కమలేష్‌చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, జీడీఎస్ ఉద్యోగులకు ఎనిమిది గంటలు పనికల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ డాక్ సేవక్‌ల సర్వీసును క్రమబద్ధీకరించాలని, అశాస్త్రీయమైన టార్గెట్ల విధానాన్ని మానుకోవాలన్నారు. జీడీఎస్‌లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం డాక్ సేవక్‌ల పట్ల సమ్మె పట్ల నిర్లక్ష్యం చేపట్టడం సరికాదని, తక్షణం కోర్కెలను తీర్చకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలోని సబ్‌పోస్టాఫీసుల గ్రామీణ డాక్ సేవకులు, యూనియన్ కోశాధికారి, ఉప కార్యదర్శులు పాల్గొన్నారు.

హంద్రీ-నీవాతో ప్రతి ఎకరాకు సాగునీరు: ఎమ్మెల్సీ గౌనివారి

పీలేరు: హంద్రీ-నీవా ప్రాజెక్టుతో జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం పీలేరులో జరిగిన శుభకార్యంలో పాల్గొని అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వేరుశనగ పంటకు వర్షాలు సంవృద్ధిగా కురవడం రైతులకు శుభపరిణామమని, ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలని అన్నారు. రాజకీయాలను రాజకీయ కోణంలోనే చూడాలని, వ్యక్తిగత దూషణలకు దిగరాదని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, ఇదే తరహాలో మంత్రి అఖిలప్రియ వస్త్రధారణపై ఎమ్మెల్యే రోజా వ్యాఖ్యలు దారుణమని అన్నారు. నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ విజయం ఖాయమన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త కోటపల్లె బాబురెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు కేశవర్ధన్, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి రెడ్డిరమేష్‌బాబు, సోనాబాయి తదితరులు పాల్గొన్నారు.

శాకంబరి రూపంలో పద్మావతి అమ్మవారు

పీలేరు: పట్టణంలోని కోటపల్లె జీవీ చంద్రశేఖర్‌రెడ్డి నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం పద్మావతి అమ్మవారు శాకంబరి రూపంలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. శ్రావణమాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారికి కూరగాయలతో శాకంబరి అలంకరణ చేశారు. ఈ సందర్భంగా సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో ముత్తైదువులు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే ఆలయ అర్చకుడు సత్యకుమార్ ఆచార్యులు ఆధ్వర్యంలో కుంకుమార్చన, శ్రావణమాస పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.



ఉదయం స్వామివారికి శుక్రవార అభిషేకాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి, ఆయన సతీమణి రుక్మిణమ్మ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ.16లక్షలతో సిమెంటు రోడ్లు


అద్దావారిపల్లె కాలనీలో సిమెంటు రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచు వెంకటరమణ

కలికిరి: మండలంలోని అద్దావారిపల్లె పంచాయతీ పరిధిలో రూ.16లక్షలతో సిమెంటు రోడ్ల నిర్మాణాలను చేపట్టినట్లు సర్పంచు వెంకటరమణ తెలిపారు. అద్దావారిపల్లె కాలనీలో రూ.4లక్షలు, దిగువవీధిలో రూ.9లక్షలు, చీలావాండ్లపల్లెలో రూ.9లక్షలతో రోడ్లు నిర్మిస్తున్నామని సర్పంచు తెలిపారు.

సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

పీలేరు/రొంపిచెర్ల: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీలేరు ఎంపీడీవో వసుంధర, రొంపిచెర్ల ఎంపీడీవో ఉమాలక్ష్మి కోరారు. శుక్రవారం పీలేరు, రొంపిచెర్ల ఎంపీడీవో కార్యాలయాల్లో సంకల్పసిద్ధి కార్యక్రమ అమలుపై సమీక్షించారు.

23న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కలికిరి: వివిధ కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 23న కలికిరి ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఇందిర తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

పాడి రైతుల సంక్షేమమే హెరిటేజ్ ధ్యేయం


పాడి రైతులకు కుక్కర్లు పంపిణీ చేస్తున్న హెరిటేజ్ జోనల్ అధికారి ప్రసన్నకుమార్

పీలేరు: పాడి రైతుల సంక్షేమమే హెరిటేజ్ ధ్యేయమని ఆ సంస్థ జోనల్ అధికారి ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం పీలేరు హెరిటేజ్ ఫార్మర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమ్మరపల్లె, కురవపల్లె, శ్రీరాములవడ్డిపల్లెలో పాడి రైతులకు పాల క్యాన్లు, సోలార్ ల్యాంపులు, రైస్ కుక్కర్లు, గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జోనల్ అధికారి మాట్లాడుతూ హెరిటేజ్ ఫార్మర్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌లో సభ్యత్వం కలిగిన రైతులకు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.2లక్షలు పరిహారం అందజేయడం జరుగుతుందని, పాడి రైతులకు అన్ని వసతులు కల్పించే విధంగా సంస్థ కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తిరుపతి రీజనల్ అధికారి తులసినాయుడు, పీలేరు ప్లాంటు మేనేజర్ ఆదినారాయణ, రూట్ పర్యవేక్షకులు తిరుపతయ్య, రవీంద్రనాయుడు, రమేష్‌నాయుడు, వీటీ అసిస్టెంట్ అల్తాఫ్‌బాషా పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో ప్రాణాంతక వ్యాధులు దూరం

కేవీపల్లె: మీజిల్స్, రుబెల్లా(ఎమ్మార్ వ్యాక్సిన్)తో పిల్లల్లో ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుందని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి లక్ష్మీనరసమ్మ అన్నారు. గురువారం పీహెచ్‌సీ పరిధిలోని పలు గ్రామాల్లో వైద్యసిబ్బంది ఎమ్మార్ వ్యాక్సిన్ వేయడాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మార్ వ్యాక్సిన్‌పై అపోహలు అవసరం లేదని, ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరమవుతాయని అన్నారు. దూరప్రాంతాలనుంచి వచ్చి ఇటుక బట్టీలు, తోటల్లోనూ నివాసాలుండే వారి పిల్లలను గుర్తించి ఎమ్మార్ వ్యాక్సిన్ వేయాలని వైద్యసిబ్బందికి సూచించారు.

సినిమా గైడ్

షకూర్	లై
ఎస్వీ మహల్	నక్షత్రం
ఎస్వీ డీలక్స్	నేనే రాజు నేనే మంత్రి
అజంతా	జయ జానకి నాయక

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

నిండ్ర: యాదవుల సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం నిండ్రలో ఘనంగా జరిగాయి. అంతకుముందు కృష్ణమందిరంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉట్లోత్సవం నిర్వహించారు. రాత్రి శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాన్ని విశేషంగా అలంకరించి పట్టణంలో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు.



రోడ్లపైకి వచ్చిన కంపచెట్లు



పిచ్చాటూరు: మండలంలోని నీరువాయి- వెంగళత్తూరు మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ముళ్ళచెట్లు ఏపుగా పెరిగి రోడ్డుపైకి వస్తున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించలేక పలువురు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎదురుగా వాహనాలు వచ్చినా తప్పుకునేందుకు అవకాశం లేకుండాపోతుందని చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టాల్సిన ఉంది.

మనకు మనమే పోటీ కావాలి



సూచనలిస్తున్న ఎంఈవో

పిచ్చాటూరు: గురుతర బాధ్యత కలిగిన ప్రభుత్వ ఉపాధ్యాయులుగా మనకు మనమే పోటీ కావాలని ఎంఈవో హేమమాలిని పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని కారూరు పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రైవేటు పాఠశాలు వద్దు అనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. విద్యార్థుల ప్రతిభను తనిఖీ చేశారు. అనంతరం కారూరు క్లస్టర్ పరిధిలో పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి బోధన పద్ధతులపై సూచనలు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రసేనుడు, ఓంకార్, తంగరాజ్ పాల్గొన్నారు.

కార్పొరేషన్ రుణాలకు 22న ఇంటర్వ్యూలు

పిచ్చాటూరు: ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 22న మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఉషాసుందరి శుక్రవారం తెలిపారు. అభ్యర్థులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

యూనిఫాం పంపిణీ

నగరి: నగరి పీసీఎన్ హైస్కూలు విద్యార్థులకు శుక్రవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యూనిఫాం పంపిణీ జరిగింది. లయన్స్ క్లబ్ అందించిన దుస్తులను హెచ్ఎం సునీత పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో సంతోషదాయకమని దాతలను ఆమె అభినందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేష్, పొన్నురంగం, రవిబాబు, శివ రాజు, షఫీ పాల్గొన్నారు.

నత్తనడకన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు

బిల్లుల చెల్లింపులో జాప్యం

నిండ్ర: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. బిల్లుల చెల్లింపులో జాప్యం, తదితర కారణాల వల్ల లబ్ధిదారుల్లో ఆసక్తి కొరవడుతోంది. ఫలితంగా చాలా వరకు నివాసాలు ప్రారంభానికి నోచుకోలేదు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద చేపట్టే నివాసాలను త్వరితగతిన పూర్తి చేయాలి... ఎక్కడా పెండింగ్‌లో ఉంచొద్దు... తరచూ లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దు... నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో ఆదేశిస్తున్నా క్షేత్రస్థాయిలో దాని ప్రయోజనం కనబడడం లేదు. నగరి నియోజకవర్గంలో అన్ని మండలాల్లోను వందల సంఖ్యలో నిర్మాణాలు వివిధ దశల్లో మందకొడిగా సాగుతున్నాయి. దీనికితోడు ఆకాశాన్నంటుతున్న సిమెంటు, స్టీలు ధరలు, కూలీల ఖర్చులతో లబ్ధిదారులు నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదు. ఒకవేళ చూపినా బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. అప్పు చేసి ఇంటి పనిని పూర్తి చేశామని, ఉపాధిహామీ పథకంలో కేటాయించిన నిధులు ఇంతవరకు అందకపోవడంతో పనిని ఆపివేసినట్లు లబ్ధిదారులు వాపోతున్నారు. దీనికి తోడు మండలంలో పూర్తి స్థాయి అధికారి లేకపోవడం గృహ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పూర్తిస్థాయి హౌసింగ్ అధికారిని నియమించి బిల్లులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



నిండ్రలో బిల్లులు అందక అర్ధాంతరంగా ఆగిన ఎన్టీఆర్ గృహం

బిల్లులు త్వరలో జమ అవుతాయి

ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకానికి ఉపాధిహామీ పథకంలో నగదు చెల్లింపు జరగాల్సి ఉంది. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తాం. ఇంటి పని చేసిన లబ్ధిదారులకు దశలవారీగా పది రోజుల్లోపు చెల్లింపులు జరిగేలా చొరవ తీసుకుంటున్నాం.

\- సాంబశివరావు, గృహ నిర్మాణశాఖ, డీఈఈ

భూ మార్పిడిపై పోలీసులకు ఫిర్యాదు



పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన శ్రీనివాసులు, నారాయణన్ కుటుంబీకులు

నాగలాపురం: తమ భూములను ఓ రాజకీయ నాయకుడి పేరిట ఆన్ లైన్ లో నమోదు చేశారంటూ విశ్రాంత సీఐ జయచంద్రరాజు ఆధ్వర్యంలో రైతులు శ్రీనివాసులు, ఏకె.నారాయణన్ కుటుంబ సభ్యులతో పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు... సర్వే నెం. 1256లో తమ పేరిట ఉన్న 6.37 ఎకరాలకు తహసీల్దార్ ఎంటువంటి చట్టపరమైన పత్రాలు లేకుండా మరొకరి పేరిట పాసు పుస్తకం చేశారని పేర్కొన్నారు. తహసీల్దార్‌ను అడిగితే రాత పూర్వకమైన ఫిర్యాదు ఇస్తే సరిచేస్తామని సమాధానం ఇచ్చారన్నారు. అధికారి తప్పుచేస్తే తామెందుకు విజ్ఞాపన పత్రం ఇవ్వాలని ప్రశ్నించామన్నారు. కేసు నమోదు చేసి తమకు న్యాయం చేసేంత వరకు ఇక్కడ నుంచి కదలమని పోలీస్ స్టేషన్ వద్దే బైఠాయించారు. దీనిపై తహసీల్దార్‌తో చర్చించి, వాస్తవాలను పరిశీలించి న్యాయం చేస్తామని ఎస్ఐ మునిస్వామి రైతులకు హామీ ఇవ్వడంతో వారు వెనుదిరిగారు. దీనిపై తహసీల్దార్ రేణుకమ్మను వివరణగా కోరగా... భూపత్రాల ఆధారంగానే పాసుపుస్తకాలు మంజూరు చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ పత్రాలతోనే ఆన్ లైన్ లో నమోదు చేశామన్నారు. సంబంధిత రైతుల వద్ద ఎటువంటి పత్రాలు లేవని ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే న్యాయం చేస్తామని తెలిపారు.

రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన

నాగలాపురం: రోడ్డు భద్రతపై నాగలాపురం ఆటో యూనియన్ నాయకులకు ఎస్ఐ మునిస్వామి స్థానిక పాత కళాశాల ఆవరణలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ లైసెన్సులు లేకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదన్నారు. అలాగే పరిమితికి మించి అధిక బరువుతో ప్రయాణికులను తరలించరాదని, మైనర్లు వాహనాలు నడపరాదన్నారు. అనంతరం నాగలాపురంలోని అన్ని ఆటోలకు వెనుక వైపు తలుపులను ఎస్ఐ దగ్గరుండి వెల్డింగ్ చేయించారు.

సత్యవేడు: రోడ్డుప్రమాదాల నివారణకు పోలీసులు గట్టిచర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికి రోడ్డుప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు చిత్తూరు జిల్లా ఎస్పీ యాప్‌ను రూపొందించారు. దీనిని శుక్రవారం ఎస్ఐ మల్లేష్‌యాదవ్ తహసీల్దార్ శ్రీనివాసులును కలిసి ఆయన స్మార్ట్‌ఫోన్‌లో రోడ్‌సేఫ్టీ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. పనితీరును వివరించారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది చేత యాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో రెవెన్యూ సిబ్బంది, ఫిర్యాదుదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కోర్టు ఆవరణలోను అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రమాణపత్రాలు పంపిణీ చేశారు.

పీహెచ్ సీ తనిఖీ

కార్వేటినగరం: కార్వేటినగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా లెప్రసీ అధికారి, జిల్లా అదనపు డీఎంహెచ్ వో అరుణాసులోచన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో కుష్టు వ్యాధి కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. మండలంలో రెండు కేసులు మాత్రం ఉన్నట్లు సిబ్బంది ఆమె దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పీహెచ్ సీలోని పరిసరాలను పరిశీలించి, కొన్ని సూచనలు ఇచ్చారు. ఇక నెలలో ఎన్ని కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేస్తున్నారని డాక్టర్ చక్రపాణిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట పారా మెడికల్ అధికారి రవికుమార్, హెచ్ ఈవో బాబు, ఏపీవో చలంబాబు, బాబు పాల్గొన్నారు.

సంకల్పసిద్ధికి సహకరించండి

నగరి: ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేటి నుంచి ప్రారంభంకానున్న ఆరు సూత్రాలతో సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని నగరి తహసిల్దార్ వెంకటరమణ కోరారు. శుక్రవారం నగరి ఐకేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటి ద్వారా చెత్త, పేదరికం, అవినీతి, ఉగ్రవాదం, కులతత్వం, మతతత్వం అనే ఆరు అంశాలకు సంబంధించి అందించే ధృవపత్రం ద్వారా ప్రజలు వారి వారి అభిప్రాయాలను ఇందులో తెలపాల్సి ఉంటుందన్నారు. కావున నేటి నుంచి గ్రామ సభలు జరుగుతాయని, వాటి ద్వారా తెలియజేయాలని తహసిల్దార్ తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో సుశీలాదేవి, ఎంఈవో శ్రీదేవి, వీఆర్‌వోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ కు అంబేడ్కర్ చిత్రపటం బహూకరణ

నారాయణవనం: నారాయణవనం పోలీస్‌స్టేషన్ కి రాజ్యాంగ రచయిత డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటాన్ని భీముని చెరువు నీటి సంఘ అధ్యక్షుడు సి.షణ్ముగం తరఫున స్థానికులు బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల కోసం అంబేడ్కర్ చేసిన సేవలు ఎంతో గొప్పవని ఆయన అడుగు జాడల్లో నడుస్తూ దళితుల అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. అనంతరం ఎస్ఐ బాబుకి చిత్రపటాన్ని అందించారు.

నేడు శని త్రయోదశి పూజలు

నాగలాపురం: మండల పరిధిలోని సురుటుపల్లె పళ్లికొండేశ్వరాలయంలో ఈనెల 19న శని త్రయోదశి పూజలను నిర్వహించనున్నారు. ఈ పూజలకు దూర ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివస్తారన్న అంచనాతో ఆలయ అధికారి మునిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అలాగే వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నారు. నిత్యాన్నదానం, వివిధ రకాల ప్రసాదాల వితరణకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు నాగలాపురం నుంచి 10 మంది పోలీసులు ఆలయానికి చేరుకున్నారు. ఇక ఊత్తుకోట, చెన్నై నుంచి సురుటుపల్లికి ప్రత్యేక బస్సులను నడుపనున్నారు.

మూడో రోజుకు చేరిన జీడీఎస్ సమ్మె

నగరి: నగరి తపాలా కార్యాలయం వద్ద మూడో రోజు శుక్రవారం తపాలా ఉద్యోగులు సమ్మె చేశారు. బేరివీధిలోని తపాలా కార్యాలయం ఎదుట బైఠాయించి తమ నిరసనను తెలిపారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని యూనియన్ ప్రతినిధి నాగయ్య తెలిపారు. ఈ సమ్మెలో నగరి నిండ్ర, విజయపురం మండలాల గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: అఖిలభారత గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ పిలుపు మేరకు పిచ్చాటూరు మండల తపాలా సిబ్బంది ఉద్యోగ భద్రత కల్పించాలంటూ శుక్రవారం సమ్మె చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తపాలా ఉద్యోగుల కష్టాలపై కమలేష్ చంద్ర కమిటీ నివేదిక ఇచ్చి ఏడాది గడుస్తున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగ భద్రత, పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు తీరేంత వరకు తమ పోరాటం ఆగదన్నారు.

పచ్చదనం కోసం మొక్కలను నాటాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతి



నగరి: పచ్చదనం పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ శాంతి కోరారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలోని రోడ్లు, వీధులు, నివాస గృహాల వద్ద తప్పని సరిగా మొక్కలు సంరక్షించడానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు ఆటో డ్రైవర్ల ప్రతిజ్ఞ

సదుం: ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని సదుం ఆటో డ్రైవర్లతో ఎస్‌ఐ నాగరాజు శుక్రవారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన రికార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండటంతోబాటు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. మద్యం తాగి, సెల్ ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే స్థానిక వినాయక కళాశాల విద్యార్థులకు హెల్మెట్ ప్రాధాన్యం, ఆవశ్యకతలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది శంకర్, కొండప్ప, రామచంద్ర, ఉమర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

సులభ పద్ధతిలో బోధించండి



శిక్షణా తరగతుల్లో మాట్లాడుతున్న ఎంఈవో లీలారాణి

పుంగనూరు రూరల్: పిల్లలు సులభ పద్ధతిలో విద్యను బోధించేందుకు రెండు రోజులు పాటు ఉపాధ్యాయులకు ఈషా రెమిడియల్ వర్కు ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు ఎంఈవో లీలారాణి తెలిపారు. శుక్రవారం స్థానిక బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6,7 తరగతులకు బోధించే తెలుగు పండితులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వెనకబడిన విద్యార్థులకు చదవడం, రాయడం నేర్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈషా రెమిడియల్ వర్కుబుక్ ద్వారా 5 స్థాయిల్లో బోధించాలన్నారు. కార్యక్రమంలో శిక్షణ తరగతులకు పుంగనూరు, చౌడేపల్లె ఉపాధ్యాయులు హాజరయ్యారు. కోఆర్డినేటర్లు రమణప్ప, మధుసూదనరావు, శ్రీధర్, మునిరాజనాయుడు, సుబ్రహ్మణ్యం శిక్షణ ఇచ్చారు.

బిందుసేద్యంతో అధిక దిగుబడి



బిందుసేద్యం పరికరాలను పరిశీలిస్తున్న ఏవో స్వర్ణకుమారి

సోమల: నీటి ఎద్దడి దృష్ట్యా బిందు సేద్యంతో పంటలు సాగుచేసి అధిక దిగుబడులు సాధించవచ్చని ఏపీఎంఐ ఏవో స్వర్ణకుమారి తెలిపారు. శుక్రవారం సోమల మండలంలోని నెల్లిమంద, చిన్నసోమల తదితర ప్రాంతాల్లోని వ్యవసాయ క్షేత్రాల్లో అమర్చిన బిందు సేద్యపరికరాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులందరికీ రాయితీతో బిందు సేద్యపు పరికరాలు అందజేస్తున్నామన్నారు. బిందు సేద్యం వల్ల కూలీల వ్యయం, మందుల పిచికారి తగ్గించుకోవచ్చని ఆమె సూచించారు.

అర్ధనగ్నంగా తపాలా ఉద్యోగుల నిరసన



చౌడేపల్లె: తపాలా ఉద్యోగులు శుక్రవారం అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. స్థానిక తపాలా కార్యాలయం ముందు ఆలిండియా గ్రామీణ తపాలా ఉద్యోగుల నిరవధిక సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి, శివ, ముద్దప్ప, రాజారెడ్డి, అయ్యూఖాన్, వేలూరు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	ఆనందో బ్రహ్మ
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	నేనే రాజు నేనే మంత్రి
ఎంఎస్ఆర్	లై

సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



చౌడేపల్లెలో మాట్లాడుతున్న ఎంపీడీవో శంకరయ్య

పుంగనూరు రూరల్/రామసముద్రం/చౌడేపల్లె: గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం నిర్వహిస్తున్న సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పుంగనూరు ఎంపీడీవో లక్ష్మీపతినాయుడు కోరారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సంఘమిత్రలు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017నుంచి 2022 వరకు సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గ్రామాల్లో అపరిశుభ్రత, అవినీతి, పేదరికం, ఉగ్రవాదం, కులతత్వం, మతతత్వాన్ని విముక్తి చేయడానికి మహిళా సంఘాలు కృషి చేయాలన్నారు. ఈ నెల 19 తేదీన గ్రామాల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో సభలు నిర్వహించి సంకల్పసిద్ధికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో సీఎస్ డీటీ హరిప్రసాద్, ఏపీఎం హరికృష్ణారెడ్డి, సీసీలు గంగోజీ, మునిరత్నం, సుగుణ, సంఘమిత్రలు, కార్యదర్శులు పాల్గొన్నారు. ● రామసముద్రం స్త్రీశక్తి భవన్‌లో జరిగిన మహిళా సంఘ సభ్యుల సమావేశంలో ఎంపీడీవో వెంకటసిద్దయ్య మాట్లాడుతూ దేశంలో 6 రుగ్మతలను నిర్మూలించాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు. చెత్త, పేదరికం, అవినీతి, ఉగ్రవాదం, కుల, మత నిర్మూలనలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సమావేశంలో ఏపీఎం నీరజ, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రెడ్డెమ్మ, సంఘమిత్రలు పాల్గొన్నారు. ● చౌడేపల్లె ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన అధికారుల సమావేశంలో ఎంపీడీవో శంకరయ్య మాట్లాడుతూ దేశంలో ఆరు రుగ్మతలను నిర్మూలించడానికి ప్రభుత్వం సంకల్పసిద్ధి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. తహసీల్దారు భాగ్యలత, ఈవోఆర్డీ విద్యాసాగర్, ఏపీఎం నరోత్తమరెడ్డి, ఏపీవో శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు



విద్యా సామాగ్రి పంపిణీ చేస్తున్న పవన్‌కుమార్‌రెడ్డి

రామసముద్రం: నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులని మల్లెల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, పారిశ్రామిక వేత్త మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె, ఆర్.నడింపల్లె పంచాయతీల్లోని కమతంపల్లె, జంగాలపల్లె, నడింపల్లె, బొంపల్లె, నారేవారిపల్లె, మనేవారిపల్లె, పెద్దకురప్పల్లె, తిరుమలరెడ్డిపల్లె, మట్లవారిపల్లె ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లోని 600మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి విద్యార్థి మంచి నడవడిక విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఎస్‌ఐ సోమశేఖర్ మాట్లాడుతూ పవన్‌కుమార్‌రెడ్డి మల్లెల పౌండేషన్ స్థాపించి ఏడేళ్లుగా ఆలయాలు, విద్యాలయాలకు చేయూతనిస్తుండటం హర్షనీయమన్నారు. హెచ్‌ఎం నందకుమార్ మాట్లాడుతూ మట్లవారిపల్లె ఉన్నత పాఠశాలలో పదో తరగతికి గది లేనందున ఇబ్బందిగా ఉందని రేకులతో తరగతి నిర్మించి ఇవ్వాలని కోరగా పవన్‌కుమార్‌రెడ్డి సానుకూలంగా స్పందించారు. అనంతరం పాఠశాలలోని 282 మందికి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు రెడ్డిశేఖర్, వెంకటప్ప, ఎంపీటీసీలు రెడ్డెప్పనాయుడు, శంకర, హెచ్‌ఎంలు బాలాజీ, రామకృష్ణ, బీజేపీ మండలాధ్యక్షుడు బాలాజీ, మాజీ జడ్పీటీసీ శివశంకర్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యుడు, నాగరాజ, ఉపాధ్యాయులు నారాయణ, రవి, ఆనంద పాల్గొన్నారు.

వ్యవసాయ భూముల్లో లేఅవుట్ వేస్తే చర్యలు



లేఅవుట్లు వేసిన భూములను పరిశీలిస్తున్న కమిషనర్ వర్మ

పుంగనూరు: వ్యవసాయ భూములను కమర్షియల్‌గా మార్పు చేసుకున్న తర్వాతే లేఅవుట్లు వేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ సూచించారు. శుక్రవారం పుంగనూరు పట్టణంలోని తిరుపతి రోడ్డు మార్గంలోని భగత్‌సింగ్ కాలనీ సమీపంలోని వ్యవసాయ భూముల్లో కొంతమంది లేఅవుట్లు వేస్తున్నట్లు సమాచారం అందడంతో ఆ స్థలాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పొలాలను కమర్షియల్‌గా మార్పు చేసుకోవాలన్నారు. ఇష్టారాజ్యంగా లేఅవుట్లు వేసి విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట టీపీవో కృష్ణారావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

భూ వివాదాలపై ఘర్షణ

ఒకరికి గాయాలు

రొంపిచెర్ల: భూ వివాదాల కారణంగా జరిగిన ఘర్షణ పడడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం రొంపిచెర్లలో చోటు చేసుకుంది. రొంపిచెర్లకు చెందిన జన్మభూమి కమిటీ సభ్యుడు రామ్మూర్తి తన పొలంలో ఉపాధి హామీ పథకంలో మంజూరైన మామిడి మొక్కల ను నాటుతుండగా అదే గ్రామానికి చెందిన జిక్రియా, అతని కుమారుడు జహీర్ దాడి చేసి మొక్కలు తొలగించారు. బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గాయపడిన రామ్మూర్తిని చికిత్స కోసం పీలేరు ఆస్పత్రికి తరలించారు.

మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయండి

రామసముద్రం: కాంట్రిబ్యూటరీ పించన్ విధానం రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించనున్న మిలీనియం మార్చ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీసీపీఎస్‌ఈఏ మండలాధ్యక్షుడు శ్రీహరి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మిలీనియం మార్చ్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఎంఈవో హేమలత, ఉపాధ్యాయులు, కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానంపై అవగాహన

సోమల: ఎరువులను బయోమెట్రిక్ విధానంతో పురుగు మందులు, ఎరువులు అమ్మకాలు చేపట్టాలని పుంగనూరు ఏడీఏ శివకుమార్ అన్నారు. సోమల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎరువుల అమ్మకాలు, రికార్డుల నిర్వహణలో అనుసరించాల్సిన విధానాలను వివరించారు. జీఎస్టీపై డీలర్లు అవగాహన కలిగిఉండాలన్నారు. ఏవో షణ్ముగం, ఏఈవో హర్షవర్ధన్, ఎంపీఈవోలు కుమార్, జ్యోతి, లావణ్య, డీలర్లు పాల్గొన్నారు.

23న కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

సదుం: ఈ నెల 23న సదుం మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రోషన్ జమీర్ శుక్రవారం తెలిపారు. దరఖాస్తుదారులు విద్యార్హతల ధ్రువ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఆయన కోరారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

సదుం: మణికంఠ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ బోర్డు మాజీ ఛైర్మన్ వివి.కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సదుం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 2017-18 సంవత్సరం లయన్స్‌క్లబ్ ఛైర్మన్‌గా ఆర్ఎంపీ వైద్యుడు వెంకటరమణారెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. అనంతరం 2015 - 16లో క్లబ్ ఛైర్మన్‌గా వెంకటరమణారెడ్డి అందించిన సేవలను గుర్తిస్తూ అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో జడ్‌సీ లయన్ జయకుమార్‌రెడ్డి, క్లబ్ సభ్యులు రమాదేవి, సహదేవయ్య, సుబ్రహ్మణ్యం, నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి రాజనాలబండ తిరునాల

చౌడేపల్లె: సత్య ప్రమాణాలకు నిలయమైన రాజనాల బండ తిరునాల శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ శనివారం అభయాంజనేయ, లక్ష్మీనరసింహ స్వాములకు భక్తులు ఉపవాసదీక్షలు, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి సాయంత్రం కొండపైన అఖండ దీపారాధన కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఆదివారం ఉట్లోత్సవం, తిరునాళ, అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఆర్టీసీ ప్రయాణం సురక్షితం

మదనపల్లె ఆర్టీసీ డిపో మేనేజరు పెద్దన్నశెట్టి



వనితాకార్డులను ప్రయాణికులకు అందజేస్తున్న డీఎం పెద్దన్నశెట్టి

రామసముద్రం: ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చే ఆర్టీసీ ప్రయాణం క్షేమమని మదనపల్లె ఆర్టీసీ టూ డిపో మేనేజరు పెద్దన్నశెట్టి అన్నారు. శుక్రవారం రామసముద్రం మండలం చెంబకూరు బస్టాండ్‌లో వనితా కార్డులను ప్రయాణికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటించి తెల్ల రేషన్‌కార్డున్న ప్రతి కుటుంబానికి వనిత, క్యాట్‌కార్డులు అందజేయడం జరుగుతుందన్నారు. అందుకు గానూ మండలానికి ఇద్దరు కో - ఆర్డినేటర్లను నియమించడం జరిగిందన్నారు. వివరాలకు 73828 77265, 7382876163 నెంబర్లను సంప్రదించాలని కోరారు. వనిత, క్యాట్‌కార్డుల ద్వారా టికెట్‌లో 20శాతం రాయితోబాటు ప్రమాద బీమా రూ.లక్ష ఉంటుందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు వీఎస్.ప్రసాద్, సీఆర్సీ పీవీ.చలపతి, ఎస్‌డీఐ చలపతి, సూపర్‌వైజర్ నాయక్, వీఆర్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పూలకుంట్లపల్లె శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.